సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

గురువారం | 19 డిసెంబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 58
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...





☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం చవితి మ.12.00 వరకు, ఆశ్లేష తె.4.17, వర్జ్యం సా.4.37 నుంచి 6.17 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.07 నుంచి 10.51 వరకు తిరిగి మ.2.30 నుంచి 3.14 వరకు

## అంబేడ్కర్‌ను అధికంగా
# గౌరవించేది మేమే



6 లో

- ప్రతిపక్షాల విమర్శలపై మోడీ కౌంటర్
- అమిత్ షాపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితం
- ఎస్సీ, ఎస్టీలను అణగదొక్కి కించపరిచింది కాంగ్రెస్సే
- ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ విసుర్లు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించారంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై ప్రధాని మోడీ స్పందించారు. అంబేడ్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టేందుకు షెడ్యూల్ కులాలు, తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసిందో ప్రజలంతా చూశారని పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.'కొన్నేళ్ల పాటు కాంగ్రెస్ సాగించిన అరాచకాలు, ముఖ్యంగా అంబేడ్కర్‌ను అవమానించిన తీరును ఇప్పుడు చెప్పే అబద్ధాలతో వారు దాచలేరు.

# నేడు ఏపీ కేబినెట్ భేటీ

- అధ్యక్షత వహించనున్న సీఎం చంద్రబాబు నాయుడు
- ఉదయం 11 గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం
- పలు కీలక అంశాలపై చర్చ
- కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపే అవకాశం



3 లో

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం మరోసారి సమావేశం కానుంది.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రోజు ఉదయం 11 గంటలకు ఏపీ కేబినెట్ సమావేశం కానుంది.. సచివాలయంలో జరగనున్న ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు.. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనుంది మంత్రివర్గం.. ముఖ్యంగా 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపిన 24,276 కోట్ల రూపాయల విడుదలకు ఆమోదం తెలపనుంది కేబినెట్.. ఇక, పీడీఎస్ రైస్ విదేశాలకు తరలిపోకుండా తీసుకోవాల్సిన చర్యలపై కూడా కేబినెట్ లో చర్చ సాగనుంది.. మరోవైపు.. సోషల్ మీడియా దాడులపై పెట్టిన కేసులు, వాటి పురోగతిపై కూడా చర్చించనున్నారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 500 పాయింట్లకుపైగా నష్టపోయిన సెన్సెక్స్
- 502 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 137 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 3 శాతానికిపైగా నష్టపోయిన టాటా మోటార్స్

## రాజ్యాంగంపై బీజేపీ దాడి




2 లో

- అసెంబ్లీల గడువును లోక్ సభతో ముడిపెట్టడం సరికాదు
- జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదన్న షర్మిల
- లోక్ సభలో ఓటింగ్ వ్యవహారం బీజేపీకి బెడిసికొట్టిందని వ్యాఖ్య

# నా వ్యాఖ్యల్ని వక్రీకరించారు

- కాంగ్రెస్ పార్టీయే అంబేడ్కర్ వ్యతిరేకి
- కేంద్ర హోమ్‌మంత్రి అమిత్ షా మండిపాటు



6 లో

కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌కు వ్యతిరేకమని, రాజ్యసభలో నిన్న తాను చేసిన వ్యాఖ్యల్ని వక్రీకరించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. కాంగ్రెస్ దేశంలో అవాస్తవాలను వ్యాప్తిచేస్తోందని ధ్వజమెత్తారు.

## మణిపూర్ టెర్రరిజానికి ఎలాన్ మస్క్ సాయం?

వివరాలు-6లో

మణిపూర్‌లో అరాచకం సృష్టిస్తున్న కొంత మంది వ్యక్తుల్ని ఇటీవల ఆర్మీ అధికారులు పట్టుకున్నారు.

## ఏపీ ప్రజల దాహం తీర్చే
# అమృతధార



2 లో

- గత ప్రభుత్వంలో చేసిన జల్ జీవన్ మిషన్ పనులన్నీ నిరుపయోగం
- కేరళ రూ.45 వేల కోట్లు ప్రతిపాదనలు ఇస్తే ఆంధ్రప్రదేశ్ రూ.26 వేల కోట్లకే ప్రతిపాదనలు పంపింది
- జల వనరుల నుంచి సరఫరాకు ప్రణాళికలు లేకుండా పైపులు, బోర్లు వేసేశారు... నీళ్ళు మాత్రం ఇవ్వలేదు
- విజయవాడలో నేడు నిర్వహించిన జల్ జీవన్ మిషన్ అమృతధార వర్క్‌షాప్‌లో ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

జల్ జీవన్ మిషన్ పనుల్లో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలి. ఇప్పుడున్న నీటి వనరులకు కొత్తరూపు తీసుకురావడంతో పాటు కొత్త నీటి వనరులను సృష్టించుకోవడం అవసరం. నీటి నిర్వహణ, సరఫరా విషయంలోనూ పటిష్టమైన ప్రణాళిక ఉండాలని ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## రూ. 30 కోట్లతో నూజివీడు మార్కెట్ యార్డ్ అభివృద్ధి



2 లో

- నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెరిగేలా నాణ్యమైన దిగుబడికి రైతులు కృషి చేయాలి
- రైతులు మామిడి నాణ్యత పెంచితే ఎయిర్ కార్గో సేవలు కూడా అందుబాటులోకి తెస్తాం
- రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

## కార్పొరేట్‌కు ధీటుగా
# బీసీ సివిల్ సర్వీసెస్ కోచింగ్

- బీసీ స్టడీ సర్కిల్‌తో పాటు ఉచిత సివిల్ సర్వీసెస్ శిక్షణా కేంద్రం ప్రారంభించిన మంత్రి
- తొలి విడతగా 110 మందికి శిక్షణ
- ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పన
- రాష్ట్ర బీసీ వెల్ఫేర్, ఈడబ్ల్యూఎస్, చేనేత జౌళి శాఖామాత్యులు ఎస్. సవిత

కార్పొరేట్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా బీసీ యువతకు సివిల్ సర్వీసెస్ శిక్షణ ఇవ్వనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.




2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ముంబైలో భారీ
# ప్రమాదం



6 లో

- సముద్రంలో ఫెర్రీని ఢీకొట్టిన స్పీడ్ బోటు..
- పలువురు పర్యాటకుల గల్లంతు!

దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా సమీపంలోని సముద్రంలో ప్రయాణికులతో నిండిన పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో బోటులో ఉన్న ప్రయాణికులంతా నీటిలో మునిగిపోయారు.

## ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్‌తో
# పరిశ్రమల ఏర్పాటు

- నోడల్ అధికారిగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్
- డీపీఆర్ నుంచి పరిశ్రమల ఏర్పాటుకు నిరంతర పర్యవేక్షణ
- వారానికోసారి నివేదికలు



2 లో

రాష్ట్రంలో ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిరంతర పర్యవేక్షణతో సకాలంలో పరిశ్రమలు ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు.బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఎస్ఐపిసి ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్ పై అనగా ఎస్ఐపిసి,ఎస్ఐపిబి సమావేశాల తర్వాత ఆయా పెట్టుబడుల ప్రతిపాదనల పర్యవేక్షణ అంశాలపై సకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై సిఎస్ సమీక్షించారు.

## టెర్రరిస్టులకు రాచ
# మర్యాదలా?



6 లో

- ఉగ్రవాది ఎస్ఏ బాషా అంత్యక్రియలపై రచ్చ
- కోయంబత్తూర్ పేలుళ్లలో ప్రధాన సూత్రధారి ఎస్ఏ బాషా
- అంత్యక్రియల ఊరేగింపుకు అనుమతి..
- డీఎంకే ప్రభుత్వంపై బీజేపీ ఫైర్

## సమగ్ర అభివృద్ధికి డిపిఆర్
# సిద్ధం చేయాలి




2 లో

- వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది
- ఏడీబీ నిధులు, అమృత్ 2.0 నిధుల కేటాయింపు విషయంలో సానుకూలత వ్యక్తం చేశారు
- ఫిబ్రవరి 2025 నాటికి పనులను ప్రారంభించి, రానున్న రెండేళ్లలో పూర్తి చేస్తాం
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ

## రూ. 30 కోట్లతో నూజివీడు మార్కెట్ యార్డ్ అభివృద్ధి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నూజివీడు మామిడి కి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక మార్కెట్ యార్డులో బుధవారం మార్కెట్ యార్డులో మామిడి మార్కెట్ సౌకర్యాల ఏర్పాటుపై రైతులు, వ్యాపారస్తులు , అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నారన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పథకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విస్మరించిన మామిడి పంటకు భీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెంచేందుకు నాణ్యమైన మామిడి పంట కు రైతులు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి లోకేష్ యువగళం పాద యాత్రలో నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఈ మేరకు మామిడి రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో వివిధ మౌలిక సదుపాయాలను 30 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తున్నామని, వీటిని వినియోగించుకుని నాణ్యమైన మామిడి దిగుబడి అందించి నూజివీడు మామిడి ఇమేజ్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులు, వ్యాపారులు, శాస్త్రవేత్తలపై ఉందన్నారు. నాణ్యమైన మామిడి దిగుబడికి తీసుకోవలసిన అవసరమైన చర్యలు, రైతులకు అవగాహన కలిగించేందుకు ఉద్యానవన, మార్కెటింగ్, మామిడి పరిశోధన శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి కమిటీ నియమించి, మామిడి పంటకు అనుకూలమైన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన మామిడి దిగుబడికి భూసారం పెంచేలా తీసుకోవలసిన చర్యలు, నాణ్యమైన మామిడి ఉత్పత్తి విధానాలపై రైతులకు అవగాహన కలిగించి, నూజివీడు మామిడికి పూర్వవైభవం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఏపీ ప్రజల దాహం తీర్చే అమృతధార

**● గత ప్రభుత్వంలో చేసిన జల్ జీవన్ మిషన్ పనులన్నీ నిరుపయోగం ● కేరళ రూ.45 వేల కోట్లు ప్రతిపాదనలు ఇస్తే... ఆంధ్రప్రదేశ్ రూ.26 వేల కోట్లకే ప్రతిపాదనలు పంపింది ● గత పాలకుల తప్పిదాలతో పథకం అస్తవ్యస్తం ● జల వనరుల నుంచి సరఫరాకు ప్రణాళికలు లేకుండా పైపులు, బోర్లు వేసేశారు... నీళ్ళు మాత్రం ఇవ్వలేదు ● ఇటీవల కేంద్ర మంత్రివర్యులను రూ.70 వేల కోట్లు కావాలని కోరాం ● ప్రతి జిల్లా ఓ యూనిట్‌గా మంచి నీటి వెతలు శాశ్వతంగా తీర్చేలా ప్రణాళిక తయారు చేయండి ● విజయవాడలో బుధవారం నిర్వహించిన జల్ జీవన్ మిషన్ అమృతధార వర్క్‌షాప్‌లో ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జల్ జీవన్ మిషన్ పనుల్లో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలి. ఇప్పుడున్న నీటి వనరులకు కొత్తరూపు తీసుకురావడంతో పాటు కొత్త నీటి వనరులను సృష్టించుకోవడం అవసరం. నీటి నిర్వహణ, సరఫరా విషయంలోనూ పటిష్టమైన ప్రణాళిక ఉండాలని ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందించాలనే బృహత్తర ప్రణాళికకు అంతా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. జల్ జీవన్ మిషన్ పనులకు ఎలా మొదలుపెట్టాలి...ఎలా ముందుకు తీసుకెళ్లాలి... పటిష్టంగా ఎలా పూర్తి చేయాలనే విషయాలను అధికార యంత్రాంగం సమన్వయం చేసుకొని పనిచేయాలని, కేవలం పనులు చేసి వదిలేయడం కాకుండా, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు (గ్రీవెన్స్) కోసం కూడా ప్రత్యేక సమయాన్ని కేటాయించాలన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం సమర్థంగా అమలు చేసేందుకు, జిల్లావారీగా ప్రత్యేక డీపీఆర్ తయారు చేసేందుకు, పథకం ఫలాలను వినియోగించుకునేందుకు అన్ని జిల్లాల పంచాయతీరాజ్, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం అధికారులతో అమృతధార కార్యక్రమం వర్క్ షాపును విజయవాడలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ హాజరై కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల తాగు నీటి అవసరాలను గుర్తించి ముందుకు వెళ్లాలి. జల్ జీవన్ పనులన్నీ ప్రజలకు ఫలాలు అందించాల్సిన తరుణంలో వారి సూచనలకు పెద్దపీట వేయాలి. జన వనరుల లభ్యత, వాటి నుంచి పొందాల్సిన ప్రయోజనం, ఇతర అంశాలను నిశితంగా పరిశీలించి శాశ్వతంగా ఫలితాలు అందేలా జల్ జీవన్ మిషన్ పనులను మొదలుపెట్టాలి.

**ఇప్పటికీ తాగు నీటి కోసం ఇబ్బందులు తప్పడం లేదు**

స్వాతంత్ర్యానంతరం భారతదేశం ప్రజలకు తాగు నీటిని అందించేందుకు లక్షల కోట్లను ఖర్చు చేసింది. ప్రతి మనిషికి స్వచ్ఛమైన తాగు నీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. ప్రతి మనిషికీ సగటున రోజుకి 55 లీటర్ల మంచి నీరు అందించాలనే ఉన్నత లక్ష్యంతో 2019లో జల్ జీవన్ మిషన్ పథకం ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి ఆకాంక్షల మేరకు మొదలైంది. భీష్మ ఏకాదశి రోజు ఉపవాసం సందర్భంగా కాని, రంజాన్ రోజుల్లో ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్షల్లో గాని ఒక పూట నీరు అందకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో చాలా మందికి తెలుసు. 2008లో ఆదిలాబాద్ తండాల్లో తిరుగుతున్నపుడు చూపులేని ఓ వృద్ధురాలు కాస్త నీళ్లిప్పించయ్యా.. అన్న మాట నాకెప్పుడూ తల్చుకున్నా కళ్లలో గిర్రున నీళ్లు తిరిగేలా చేస్తాయి.



నా శాఖల్లో అత్యంత కీలకమైంది.. నాకు ఇష్టమైంది గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి అందించే కీలక బాధ్యత. స్వచ్ఛమైన తాగునీరు అందితే ప్రజల సంతోషం అంతాఇంతా కాదు. వారికి స్వచ్ఛమైన నీరు అందితే చాలావరకు ఇతర సమస్యలు తొలగిపోతాయి. ప్రజలంతా ఆనందంగా ఉండటానికి మంచినీరు అందడం అనేది ప్రధానం.

**కేరళ కంటే తక్కువగా ప్రతిపాదనలు**

ఈ మంత్రిత్వ శాఖ బాధ్యతలు చేపట్టాక జల్ జీవన్ మిషన్ పనుల గురించి పలుమార్లు సమీక్ష చేశాను. ఇంతటి కీలకమైన పథకం, ప్రజలందరికీ మేలు చేసే ఈ పథకం తీరుతెన్నులను, జరిగిన పనులను తెలుసుకున్నాను. అనుకున్నంత విజయవంతంగా పనులు జరగలేదని అర్థమైంది. 2019లో జల్ జీవన్ మిషన్ పథకం ప్రారంభించే ముందు ప్రతి రాష్ట్రం తాగునీటి అవసరాలకు సంబంధించి, ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించేందుకు ఎంత మేర నిధులు అవసరం అవుతాయని కేంద్ర ప్రభుత్వం – రాష్ట్రాలను ప్రతిపాదనలు అడిగినపుడు ఉత్తర ప్రదేశ్ రూ.1.50 లక్షల కోట్లు, మధ్యప్రదేశ్ రూ.83 వేల కోట్లు, గుజరాత్ రూ.32 వేల కోట్లు, కేరళ రూ.45 వేల కోట్లు అడిగింది. కేరళను తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ కంటే చాలా చిన్న రాష్ట్రం. అయినప్పటికీ వారు భవిష్యత్తు అవసరాలు, ప్రజలకు అందించాల్సిన పూర్తి తాగునీటి పనులు కావాలంటే నిధులు ఎక్కువ అవసరమవుతాయనే ప్రణాళికతో అంత మొత్తం అడిగారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం గత ప్రభుత్వ పాలకులు మాత్రం కేవలం రూ.26 వేల కోట్లు చాలు అన్నట్లుగా ప్రతిపాదనలు పంపారు.

**గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేదు**

దీంతో కేంద్రం మొదటి దశలో రూ.4,787 కోట్ల పనులు మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో కచ్చితంగా రాష్ట్ర వాటాగా మ్యాచింగ్ గ్రాంటు కేటాయించాలనే నిబంధన ఉంటుంది. జల్ జీవన్ మిషన్ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన మ్యాచింగ్ గ్రాంటు కూడా విడుదల చేయకపోవడంతో కేంద్రం ఇచ్చిన నిధులను కూడా సద్వినియోగం చేసుకోలేకపోయాం.

**పథకం ఆశయాలకు తూట్లు పొడిచి బోర్ వెల్స్ కు అనుసంధానం**

జల్ జీవన్ మిషన్ పనుల్లో శాశ్వత నీటి వనరుల మీద దృష్టి సారించడం అనేది కీలకం. నేను ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ సి.ఆర్.పాటిల్ గారితో సమావేశం అయినప్పుడు కూడా గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకంలో సమీపంలోని రిజర్వాయర్లు, ఇతర అతి పెద్ద నీటి వనరుల నుంచి నీటిని గ్రామాలకు ఇవ్వాల్సిందిపోయి భూగర్భ జలాలను బోర్ల ద్వారా అందించే ఏర్పాట్లు చేసిందని చెప్పారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు జల్ జీవన్ మిషన్ పథకం అధిక ప్రాధాన్యం ఇస్తే, గత రాష్ట్రం ప్రభుత్వం మాత్రం రిజర్వాయర్లు, నీటి వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా కేవలం బోర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది. రాష్ట్రంలో 38 మేజర్ రిజర్వాయర్ల ద్వారా 95.44 లక్షల తాగునీటి కుళాయిలకు అనుసంధానం చేయాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వ పాలకులు మాత్రం కేంద్ర జల్ జీవన్ మిషన్ నిబంధనలకు వ్యతిరేకంగా రూ.4 వేల కోట్లు ఖర్చు చేసి బోర్ల ద్వారా నీటిని అందించేందుకు ఇష్టానుసారం పనులు చేశారు. నీటిని ఎక్కడ నుంచి.. ఎలా తీసుకురావాలి..? ఏ పద్ధతిలో నీటిని అందించాలనే కనీస అవగాహన లేకుండా, ముందుగా గ్రామాల్లో పైపులైన్లు వేసేశారు. దగ్గర్లోనే బోరు పాయింటుకు దీని ద్వారా కనెక్షన్ ఇచ్చేందుకు ప్రయత్నించారు. బోరు పాయింట్ల ద్వారా గ్రామాలకు తాగు నీటి నిరంతర సరఫరా అనేది సాధ్యం కాదు. బోర్ల ద్వారా తాగేందుకు అనువైన తాగు నీరు అందుతుందన్న గ్యారెంటీ లేదు. దీంతో గత ప్రభుత్వం ఈ పథకంలో ఖర్చు చేసిన రూ.4 వేల కోట్లు, దుర్వినియోగం అయిపోయాయని భావించాలి.

**కేంద్ర ప్రభుత్వానికి రూ.70 వేల కోట్ల అవసరం అని చెప్పాం**

కొత్త ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి సూచనల ప్రకారం జల్ జీవన్ మిషన్ పథకంలో రిజర్వాయర్లు, నీటి వనరుల నుంచి నీటిని ఎంత సమర్థంగా గ్రామాలకు అందించాలనే విషయంలో కసరత్తు చేశాం. ఇటీవల కేంద్ర మంత్రి శ్రీ సి.ఆర్.పాటిల్ గారిని కలిసినప్పుడు కూడా రాష్ట్ర తాగు నీటి అవసరాలకు మేరకు, జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యాల మేరకు కనీసం రూ.70 వేల కోట్లు అవసరం అవుతాయని, రాష్ట్రానికి కేటాయించిన నిధులను పెంచాలని కోరాను. దీనికి కేంద్ర మంత్రివర్యులు మీకు రూ.70 వేల కోట్ల అవసరాలకు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) సమర్పించాలని కోరారు. దీనిపై ఇప్పుడు దృష్టి సారించాం. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు సురక్షిత మంచి నీరు అందించేందుకు అవసరమైన పనులకు సంబంధించిన పూర్తిస్థాయి ప్రాజెక్టు రిపోర్టును జనవరిలోగా రూపొందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. దీన్ని కేంద్ర మంత్రివర్యులకు పంపుతాం.

**సర్వే ద్వారా అసలు లెక్కలు బయటకు**

నేను ఏ జిల్లాకు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లినా ప్రజలంతా మాకు తాగునీరు లేదని చెబుతున్నారు. దీంతో అధికార యంత్రాంగాన్ని నేను గత ప్రభుత్వం అసలు జల్ జీవన్ మిషన్ పనుల్లో ఏం పనులు చేసింది..? ఎంత మందికి తాగునీటి అందించింది..? ఎన్ని కుళాయి కనెక్షన్లు ఇచ్చారు..? వాటి పరిస్థితి ఏంటీ అనే దానిపై పల్స్ సర్వేను యుద్ధ ప్రాతిపదికన చేయాలని చెప్పాం. గత ప్రభుత్వ పాలకులు చెప్పిన లెక్కల్లో 70.04 లక్షల కుటుంబాలకు నీటి కుళాయిలు ఇచ్చేశాం. ఇంకా 25.40 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. 4 వారాలపాటు నిర్వహించిన పల్స్ సర్వే నిర్వహించిన తర్వాత 85.22 లక్షల కుటుంబాలకు గాను, 55.37 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్ ఇచ్చినట్లు, 29.85 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉందని తేలింది. అయితే దీనిలో కూడా ఎక్కువశాతం జల్ జీవన్ మిషన్ పనులన్నీ బోర్ వెల్స్ ఆధారంగానే చేశారు. ఇది జల్ జీవన్ మిషన్ ఆశయానికి పూర్తిగా విరుద్ధం.

**అమృతధారలో పక్కా ప్రణాళికతో డీపీఆర్ తయారు చేద్దాం**

ఇప్పుడు ఈ అమృతధార వర్క్ షాపు లో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల అధికారులకు చెప్పేదేమంటే జల్ జీవన్ మిషన్ పనుల పూర్తి కోసం కేంద్రం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోంది. దీన్ని ఉపయోగించుకొని మనమంతా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చే బాధ్యతను తీసుకోవాలి. శాశ్వతంగా వారి సమస్యను తీర్చేలా, గ్రామీణులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా మానవతా దృక్పథంతో, బాధ్యతతో కలిసి పని చేద్దాం. జల్ జీవన్ మిషన్ లో కేవలం పైపు లైన్లు వేసి హడావుడి చేయకుండా, ప్రతి గ్రామీణుడికి రోజుకు సగటున 55 లీటర్ల తాగు నీరు అందించే బృహత్తర బాధ్యతను తీసుకుందాం. కేంద్రం ఇచ్చే నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా పథక లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలి. దీనికి అందరి సహకారం కావాలి. కేవలం పైపులైన్లు వేసి చేతులు దులుపుకోకుండా, అన్ని సాంకేతిక అంశాలు పరిశీలించి చివరి ప్రాంతాలకు సైతం తాగునీరు అందేలా చూడాలి. జల్ జీవన్ నిధుల్లో ఒక్క రూపాయి కూడా పక్కదారి పట్టకుండా పక్కా ప్రణాళికతో డీపీఆర్ తయారు చేయండి. సమగ్రంగా, సంపూర్ణగా గ్రామీణ ప్రజలకు తాగునీరు అందించే బాధ్యతను తీసుకుందాం. జల్ జీవన్ మిషన్ పథకం గడువు కాలం దగ్గరపడింది.

# నగరపాలక సంస్థ పరిధిలో సమగ్ర అభివృద్ధికి డిపిఆర్ సిద్ధం చేయాలి

**● వొచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది ● గాడి తప్పిన ఆర్థిక, పరిపాలన వ్యవస్థను గాడిలోకి తీసుకుని వస్తాం ● ఏడీబీ నిధులు, అమృత్ 2.0 నిధుల కేటాయింపు విషయంలో సానుకూలత వ్యక్తం చేశారు ● ఫిబ్రవరి 2025 నాటికి పనులను ప్రారంభించి, రానున్న రెండేళ్ళలో పూర్తి చేస్తాం ● రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆదాయం లేకుండా నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు స్వీయ ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాదన్నది వాస్తవం అని ఆమేరకు వాస్తవికత ను అనుసరించి చర్యలు తీసుకోవాలని ఎవ్వరినీ ఇబ్బందులకు గురి చేయవద్దని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆర్ ఎమ్ సి కి చెందిన కార్యాచరణ ప్రణాళిక, 2027 గోదావరీ పుష్కరాలు నేపథ్యంలో రూపొందించిన ముందస్తు ప్రతిపాదనలు పై కలెక్టరు పి. ప్రశాంతి, రుడా ఛైర్మన్, స్థానిక శాసనసభ్యులు, మునిసిపల్ కమిషనర్ లతో సమక్షంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిపాదించిన పనులు, ఇంకా చేపట్టవలసిన పనులు, త్రాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ, పన్నుల వసూళ్ల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. వాటినీ ఆర్థికంగా బలోపేతం చేయడానికి గతంలో పన్నులు వెయ్యని ఆస్తులకు పన్నులు వెయ్యడం, అదనపు నిర్మాణాలు చేపట్టిన వాటికీ పన్నులు విధించడం ద్వారా అన్నారు. గతంలో పన్నులు వెయ్యనవి, పన్నులు వసూలు కానీ వాటిపై దృష్టి పెట్టాలని, గతంలో టిడిపి హయంలో వాటిపై దృష్టి పెట్టడం వల్ల పన్నులు పెంచడం జరగలేదని మంత్రి పేర్కొన్నారు. నగరపాలక సంస్థకు ఆదాయం సమకూర్చే వాటిపై నివేదిక అంద చెయ్యడం జరిగింది. మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ వివరిస్తూ, మునిసిపల్ షాప్స్ లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు కొందరు సబ్ లేజ్ కి ఇవ్వడం జరిగిందని, వాటికీ సంబంధించి ఆక్షన్ వేయనున్నట్లు తెలిపారు. మురుగు డిసిల్టేషన్ పనులు యాంత్రీకరణ, మన్యువల్ గా సమాంతరంగా నిర్వహిస్తూ తెలిపారు. సఫాయి కర్మచారి పథకం కింద వాహనాలు సమకూర్చాలని, అందుకు సంబంధించిన లబ్దిదారులను గుర్తిస్తామన్నారు. అదే సమయంలో రానున్న 2027 గోదావరీ పుష్కరాలు నేపథ్యంలో రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ పరిధిలో ప్రతిపాదించిన పనులు పై సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా గతంలో ప్రతిపాదించిన పనులను ఫిబ్రవరి నెలలో పునర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. 70 శాతం ఏడీబి ఋణం, మిగిలిన 30 శాతం ప్రభుత్వ గ్రాంటు విడుదల చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా 70 శాతం నిధుల కేటాయింపు కోసం ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ఏ డీ బి బ్యాంకు ముందుగా నిధుల విడుదల చెయ్యాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రానున్న 18 నెలల్లో ఆయా పనులు పూర్తి చెయ్యడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి కొరకు అమృత్ 2.0 పథకం కింద రూ.8400 కోట్ల కేంద్రం గ్రాంటూ ఉండగా, ఇందులో కేంద్రం 36.70 శాతం గ్రాంటు ఇస్తున్నట్లు, మిగిలిన మొత్తాన్ని స్థానిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం, 15 వ ఫైనాన్స్ నిధులను అనుసందానం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారి పనులను చేపట్టడం ద్వారా 80 శాతం పైగా పనులను రానున్న రెండో ఏళ్ళల్లో పూర్తి చేసి, గోదావరీ పుష్కరాలు నాటికి నగరాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఇష్టానుసారం పన్నులు వెయ్యడం జరిగిందని, నిధులను ఆర్థిక క్రమ శిక్షణ లేకుండా ఖర్చు చేశారన్నారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను, పరిపాలన ను గాడిలోకి తీసుకుని రావడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి 130 లీటర్లు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆర్థికంగా బలోపేతం చేయడానికిఅదనవు పన్నులు వెయ్యడం జరగదని, అసెస్మెంట్ చెయడం, నగరపాలక సంస్థ పరిధిలో రు.79 కోట్ల బకాయిలు వసూళ్ళకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ విధానంతో పరిశ్రమలు ఏర్పాటుకు కృషి

**● నోడల్ అధికారిగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ● డీపీఆర్ నుంచి పరిశ్రమల ఏర్పాటుకు నిరంతర పర్యవేక్షణ ● వారానికోసారి నివేదికలు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఇన్వెస్ట్మెంట్ ట్రాకర్ అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిరంతర పర్యవేక్షణతో సకాలంలో పరిశ్రమలు ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఎస్ఐపిసి ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్ పై అనగా ఎస్ఐపిసి,ఎస్ఐపిబి సమావేశాల తర్వాత ఆయా పెట్టుబడుల ప్రతిపాదనల పర్యవేక్షణ అంశాలపై సకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై సిఎస్ సమీక్షించారు.క్షేత్ర స్థాయిలో కొన్ని శాఖలకు జిల్లా స్థాయి అధికారి లేనందున జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నోడలు అధికారిగా సంబంధిత శాఖల అధికారులు ప్రాజెక్టులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.వివిధ యూనిట్లు ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహం మరియు ఎగుమతుల కమిటీ (గ్రా) ముందు ఉంచి సకాలంలో ఆయా పరిశ్రమలు,యూనిట్ల ఏర్పాటుకు అనుమతులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు. పరిశ్రమ ఏర్పాటులో డిపిఆర్ స్థాయి నుండి యూనిట్ గ్రౌండింగ్ అయ్యే వరకూ నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా ఎస్ఐపిసి ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్ కింద ఇకపై ప్రత్యేక ఇన్వెస్ట్మెంట్ ట్రాకర్ ద్వారా పర్యవేక్షించాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు. ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనేది ఒక సమర్థవంతమైన డిజిటల్ ప్లాట్‌ఫామ్ అని దీనిద్వారా రాష్ట్రంలో వివిధ విభాగాల ద్వారా ఏర్పాటవుతున్న ప్రాజెక్టులను ట్రాక్ చేయడం ఎక్కడైనా వాటి ఏర్పాటులో అడ్డంకులుంటే వాటిని సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు ఈ విధానం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. వివిధ ప్రభుత్వ విభాగాలు ప్రాజెక్ట్ స్థితిని నిరంతరం పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించేందుకే గాక జిల్లా పరిశ్రమ కేంద్రాలు ప్రాజెక్ట్ సమాచారం మరియు నవీకరింప చేసేందుకు ఈట్రాకర్ విధానంలో అన్ని విధాలా ఉపయోగపడుతుందని సిఎస్ పేర్కొన్నారు.అంతేగాక ఇన్వెస్టర్లు ప్రాజెక్టుల పురోగతి చెక్ చేయడానికి ఇన్వెస్టర్లు లాగిన్ అయి పరిశీలించు కోవచ్చని తెలిపారు.ప్రాజెక్ట్ ఏర్పాటులో బాటిల్ నెక్స్ గుర్తించి సకాంలో పరిష్కరించేందుకు,ప్రభుత్వాలకు డేటా ఆధారిత సమాచారాలను అందించి ప్రక్రియలను వేగవంతం చేయడంలో ఈవిధానం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.ప్రతిపాదిత ప్రాజెక్టును ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ విధానం ద్వారా ఎప్పటికప్పుడు మానిటర్ చేసి ఎస్ఐపిసి, ఎస్ఐపిబిల ఆమోదం పొందాకు సకాలంలో ఆయా యూనిట్లు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పరిశ్రమలు,ఇతర శాఖల అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐఅండ్ఐ,ఐటి అండ్ సి,ఫుడ్ ప్రాసెసింగ్,నెడ్ క్యాప్ తదితర 14 విభాగాలకు చెందిన లైన్ డిపార్టుమెంట్లు ఈ ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ విధానాన్ని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ఎస్ఐపిబి ఆమోదం పొందాక సకాలంలో ఆయా యూనిట్లు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. అంతేగాక వారానికి ఒకసారి దీనిపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.అదే విధంగా జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్లు కూడా ఎప్పటికప్పుడు ఈట్రాకర్ డాష్ బోర్డును మానిటర్ చేయాలని సిఎస్ ఆదేశించారు. ఈసమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,ఎండి నెడ్ క్యాప్ కెవిఎన్.చక్రధరబాబు,పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్త కిషోర్,ఆశాఖ జెడి రామలింగేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు ధీటుగా బీసీ సివిల్ సర్వీసెస్ కోచింగ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కార్పొరేట్ ఐఎఎస్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా బీసీ యువతకు సివిల్ సర్వీసెస్ శిక్షణ ఇవ్వనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బుధవారం విజయవాడ, గొల్లపూడిలో తాత్కాలిక బీసీ స్టడీ సర్కిల్ భవనంతో పాటు సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్ ను ఎమ్మెల్యేలు వసంత వెంకట కృష్ణ ప్రసాద్, కొలికిపూడి శ్రీనివాస్‌తో కలిసి మంత్రి సవిత ప్రారంభించారు. ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి, జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం మంత్రి ప్రసంగించారు. దివంగత ఎన్టీఆర్ బీసీల అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగించారని, అందుకే బీసీలు రాజ్యాధికారంలో భాగస్వాములయ్యారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు బీసీలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారన్నారు. పాలనలో తమలాంటి వారికి ప్రాధాన్యమిస్తూ, పదవులు కట్టబెట్టారన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగం, ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు.

ఇందులో భాగంగా ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీల కోసం రూ.39 వేల కోట్లకుపైగా బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నామన్నారు. దీనిలో భాగంగా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అత్యధిక టీచర్ పోస్టులను బీసీ యువత సాధించాలనే లక్ష్యంతో ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

**అమరావతిలో శాశ్వత బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు**

యూపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షల్లోనూ బీసీ యువత ఉత్తీర్ణత సాధించి, అత్యధిక మంది వెనుకబడిన తరగతి వారు ఐఏఎస్ లు కావాలన్నది సీఎం చంద్రబాబు ఆకాంక్షని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభించినట్లు మంత్రి వెల్లడించారు. 600 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి, అర్హత పరీక్ష నిర్వహించగా 110 మంది సివిల్ సర్వీసెస్ కోచింగ్ కు ఎంపికైనట్లు మంత్రి తెలిపారు. బీసీ-ఏ -17, బీసీ-బీ-24, బీసీ-సీ -2, బీసీ-డీ-18, బీసీ-ఈ-05, ఎస్సీ-20, ఎస్టీ-14, ఈడబ్ల్యూఎస్ కింద 10 మందిని ఎంపిక చేశారన్నారు. వారందరికీ రెసిడెన్షియల్ పద్ధతిలో భోజన, ఇతర వసతి సదుపాయాలు అందించనున్నామన్నారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో శిక్షణా తరగతులు ప్రారంభించామన్నారు. వచ్చే శిక్షణ నాటికి రాజధాని అమరావతి ప్రాంతంలో 5 ఎకరాల విస్తీర్ణంలో బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నట్లు తెలిపారు. 500ల మంది అభ్యర్థులకు శిక్షణిచ్చేలా ఈ భవన నిర్మాణం చేపట్టనున్నామని, రెండేళ్లలో ఈ భవనం అందుబాటులోకి తేనున్నామన్నారు. ఇప్పటికే డీపీఆర్ సిద్ధంచేశామని, సీఎం చంద్రబాబునాయుడు నుంచి అనుమతులు రాగానే నిర్మాణ పనులు చేపడతామని మంత్రి సవిత వెల్లడించారు.

## రాజ్యాంగంపై బీజేపీ దాడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి బీజేపీ రాజ్యాంగం అమల్లోకి తెచ్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ఆరోపించారు. ఈ క్రమంలోనే జమిలి ఎన్నికల బిల్లులను బీజేపీ లోక్ సభలో ప్రవేశ పెట్టిందన్నారు. ఈ మేరకు ఇవాళ ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యాంగ సవరణలకు కావాల్సిన మూడింట రెండొంతుల మెజారిటీ బీజేపీకి లేదని లోక్ సభలో ఓటింగ్ తో తేలిందన్నారు. కేంద్రంలో ప్రభుత్వం పడిపోతే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎందుకు కుప్పకూలాలి...? అని ప్రశ్నించారు. సభలో రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు మోడీ సర్కారు ప్రయ త్నించగా, చివరకు ఓటింగ్ వ్యవహారంతో బెడిసి కొట్టిందని తెలిపారు. జమిలి ఎన్నికలు జరపాలంటే కేంద్ర, రాష్ట్రాల చట్టసభలకు నిర్ణీత కాల వ్యవధి కల్పించే ఆర్టికల్ 83. 172లను కూడా సవరించాల్సి ఉంటుందని షర్మిల పేర్కొన్నారు.. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించే జమిలి ఎన్నికల బిల్లుల ఆమోదానికి కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో సహకరించదని ఆమె స్పష్టం చేశారు.

## ఆళ్ల నానికి గ్రీన్ సిగ్నల్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆళ్ల నాని టీడీపీ సభ్యత్వానికి బుధవారం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నారు. టీడీపీలో చేరడానికి సరైన ముహూర్తం లేకపోవడంతో ప్రస్తుతానికి సీఎం సమక్షంలో పార్టీలో చేరే కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు. పైగా ముఖ్యమంత్రి కూడా అందుబాటులో లేదు. గురు, శుక్రవారాలోల టీడీపీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆళ్ల నాని మొదటి నుంచి వైఎస్ కుటుంబానికి సన్నిహితుడు. ఏలూరు అసెంబ్లీ స్థానం నుంచి 2004, 2009లో కాంగ్రెస్ తరపున, 2019లో వైసీపీ తరపున గెలుపొందారు. గత జగన్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. మొన్నటి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బడేటి వంటి చేతిలో ఓడిపోయారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాకు వైసీపీ అధ్యక్షుడిగా చాలాకాలం పని చేశారు. రెండు నెలల కిందట ఆ పార్టీకి రాజీనామా చేశారు. క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. తర్వాత మనసు మార్చుకుని టీడీపీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీనిపై టీడీపీ శ్రేణులన్నీ తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. టీడీపీ అధిష్టానం ఆదేశాలతో ఎమ్మెల్యే బడేటి చంటి వారిని కొంత వరకు ఒప్పిం చగలిగారు. దీంతో వాని చేరికకు తెలుగు దేశం నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## పరిటాల రవి హత్య కేసులో నిందితులకు బెయిల్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పరిటాల రవి హత్య కేసులో నిందితులకు బెయిల్ మంజూరు చేసింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఐదుగురు ముద్దాయిలకు బుధవారం నాడు హైకోర్టు బెయిల్ మంజూరు చేసి ఊరటనిచ్చింది. 18 ఏళ్ల తరువాత ముద్దాయిలకు బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు ధర్మాసనం. రవి హత్య కేసులో బెయిల్ పొందిన నిందితుల్లో 3 పండుగ నారాయణరెడ్డి, 4 రేఖమయ్య, 5 బజన రంగనాయకులు, 6 వడ్డే కొండ, 8 ఓబిరెడ్డి ఉన్నారు. వీరంత గురువారం నాడు జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది.

## 297 పోస్టులకు త్వరలో నోటిఫికేషన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లోని పశుసంవర్ధక శాఖలో 297 పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం ఏపీ సచివాలయంలో పశుసంవర్ధక, మత్స్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డులపై మూడు శాతం వడ్డీ రాయితీతో రూ.2 లక్షల వరకు రుణాలను ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఏపీలో తీర ప్రాంత అభివృద్ధికి నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. మత్స్యకారుల బోట్లకు ఇంధన రాయితీలతో ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆగిపోయిన మత్స్యకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ అనుసంధానంతో పశువుల షెడ్ల నిర్మాణం, గడ్డి పెంపకం మరింత ఎక్కువ మంది లబ్దిదారులకు అందించేందుకు నివేదిక పంపాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.

సూర్య
విజయవాడ
గురువారం
19 డిసెంబర్ 2024



# ఏపీకి వర్షాలు

● తీవ్ర రూపం దాల్చనున్న అల్పపీడనం

ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రరూపం దాల్చింది. ప్రస్తుతం వాయువ్య దిశగా అల్పపీడనం కదులుతున్నధి. మరింత బలపడే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రరూపం దాల్చింది. ప్రస్తుతం వాయువ్య దిశగా కదులుతున్న అల్పపీడనం.. మరింత బలపడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా సమీపం నుంచి ఉత్తర దిశగా పయనిస్తూ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకబోతోంది. దీని ప్రభావంతో రానున్న 48 గంటల పాటు కోస్తా, రాయలసీమలో అనేక చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుసే సూచలున్నాయని విశాఖపట్నంలోని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆకాశం మేఘావృతం కాకముందే ప్రజలు అలర్ట్ అయ్యి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించింది. రైతులు కూడా పంటలను కాపాడుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. అల్పపీడనం ప్రభావంతో ఉప్పాడ సముద్ర తీరప్రాంతం ఇప్పటికే అల్లకల్లోలంగా మారింది. కెరటాల ఉధృతికి కోనపాపేటలో 15 ఇళ్ళు నేలమట్టం అయ్యాయి. కొత్తపల్లి మండలంలో తీర ప్రాంతాలైన ఉప్పాడ, అమీనాబాద్ కోనపాపపేట గ్రామాల్లో కోతకు ఇల్లు కోతకు గురవుతున్నాయి.తుఫాన్ ప్రభావంతో సముద్ర అలల తాకిడికి ఏటా తీరప్రాంతానికి ఆనుకుని ఉన్న గృహాలు నేలమట్టం అవుతూనే ఉంటాయి. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తుండటంతో మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు వాతావరణశాఖ అధికారులు. ఈ అల్పపీడనం తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని.. కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో అనేక చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించారు.



## భారత రాజ్యాంగాన్ని బలహీనపరచే జమిలి బిల్లు

● ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వై.ఎస్. షర్మిల




అమరావతిః జమిలి ఎన్నికల బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టడాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వై.ఎస్. షర్మిల విమర్శించారు. బిజెపి భారత రాజ్యాంగాన్ని బలహీనపరుస్తోందని ఆరోపించారు. బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని తన సొంత వెర్షన్‌తో భర్తీ చేయాలని పాలక పార్టీ ప్రయత్నిస్తోందని ఆమె ఆరోపించారు. పార్లమెంటరీ మెజారిటీ లేకపోయినా రాజ్యాంగపరంగా ప్రశ్నార్థకమైన బిల్లులను ప్రవేశపెట్టడం బిజెపి నిరంకుశ విధానాన్ని హైలైట్ చేస్తుందని షర్మిల చెప్పారు. అసెంబ్లీ పదవీకాలాలను లోక్‌సభ పదవీకాలానికి ముడిపెట్టడం తగనిది, రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. జమిలి బిల్లు సమాఖ్య సూత్రాలకు విరుద్ధమని ప్రకటిస్తూ, దానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకతను వైఎస్. షర్మిల పునరుద్ఘాటించారు. రాజ్యాంగ సవరణలకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ బీజేపీకి లేదని లోక్‌సభ ఓటు ద్వారా రుజువు అవుతుందని ఆమె ఎత్తి చూపారు. రాష్ట్ర- కేంద్ర ప్రభుత్వ నిబంధనలను అనుసంధానించడం వెనుక ఉన్న హేతుబద్ధతను ప్రశ్నిస్తూ, "కేంద్ర ప్రభుత్వం పడిపోతే, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎందుకు కూలిపోవాలి..? దీని అర్థం ఏమిటి..?"జమిలి బిల్లు ద్వారా రాజ్యాంగ చట్రాన్ని ఉల్లంఘించే ఏ ప్రయత్నానికీ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వదని షర్మిల పేర్కొన్నారు.

# నేడు ఏపీ కేబినెట్ భేటీ

● అధ్యక్షత వహించనున్న సీఎం చంద్రబాబు నాయుడు ● ఉదయం 11 గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం..
● పలు కీలక అంశాలపై చర్చ.. కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపే అవకాశం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం మరోసారి సమావేశం కానుంది.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రోజు ఉదయం 11 గంటలకు ఏపీ కేబినెట్ సమావేశం కానుంది.. సచివాలయంలో జరగనున్న ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు.. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనుంది మంత్రివర్గం.. ముఖ్యంగా 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపిన 24,276 కోట్ల రూపాయల విడుదలకు ఆమోదం తెలపనుంది కేబినెట్.. ఇక, పీడీఎస్ రైస్ విదేశాలకు తరలిపోకుండా తీసుకోవాల్సిన చర్యలపై కూడా కేబినెట్ లో చర్చ సాగనుంది.. మరోవైపు.. సోషల్ మీడియా దాడులపై పెట్టిన కేసులు, వాటి పురోగతిపై కూడా చర్చించనున్నారు.

ఇక, రాష్ట్రంలో వివిధ సంస్థల పెట్టుబడుల అంశంపై చర్చించనున్నట్టుగా తెలుస్తోంది. కాగా, ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణంపై ఫోకస్ పెట్టింది.. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను పునఃప్రారంభించేందుకు సిద్ధమైంది.. ఇప్పటికే సీఆర్డీఏ పలు పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ప్రాధాన్యత క్రమంలో అన్ని పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.. మూడేళ్లలోనే రాజధాని అమరావతిలో నిర్మాణాలను పూర్తి చేస్తామని ఇప్పటికే ప్రకటించారు మంత్రి నారాయణ.. ఈ నేపథ్యంలో జరగనున్న కేబినెట్ సమావేశంలో సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం తెలిపిన పనులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుందట.. మరోవైపు.. కాకినాడ పోర్ట్‌లో పీడీఎస్ రైస్ పట్టుబడిన వ్యవహారం సంచలనం సృష్టించింది.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రంగంలోకి దిగడం కూడా చర్చగా మారింది.. ఈ తరుణంలో పీడీఎస్ రైస్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనేది కూడా ఆసక్తికరంగా మారింది..

## ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షల విరమణకు ఏర్పాట్లు



● ఆన్లైన్లో దర్శనం, ప్రసాదం బుకింగ్
● ఏర్పాట్లపై కలెక్టర్, పోలీస్ కమిషనర్ సమీక్ష

విజయవాడ : విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఈ నెల 21 నుంచి 25 తేదీ వరకు భవానీ దీక్షల విరమణ కార్యక్రమం జరుగనుంది. రాష్ట్రం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా అమ్మవారికి ఇరుముళ్లు సమర్పించడానికి భక్తులు పెద్దఎత్తున తరలిరానున్నారు. భవాని విరమణ దీక్ష ఏర్పాట్లపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. రద్దీని తగ్గించి భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల ప్రయాణం సులభతరం కోసం భవానీ దీక్షా యాప్ ను రూపొందించారు. భక్తులు దర్శనం, ప్రసాదాల కోసం ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకోవాలన్నారు. పటిష్టమైన ఏర్పా ట్లు: ఈనెల 21 నుంచి 25 వరకు రోజుకు సుమారు లక్ష మంది చొప్పున దాదాపు 6 లక్షల మంది భవానీలు భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. లక్షలాదిగా భవానీ భక్తులు రానున్న దృష్ట్యా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. దసరా ఉత్సవాలు విజయవంతం చేసిన తరహాలో భవానీ దీక్షా విరమణల కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ భవానీ దీక్షా విరమణ భక్తుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. క్యూ లైన్ల ఏర్పాట్లు వెయింటిగ్ హాళ్ళ, పార్కింగ్ స్థలాలు, లడ్డూప్రసాదం, అన్నప్రసాదాల పంపిణీ వంటి వివరాలు యాప్ ద్వారా భక్తులకు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక టీమ్‌లను సిద్ధం చేసి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేలా ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు నగర పాలక సంస్థ కమీషనర్ హెచ్. యం.ధ్యాన చంద్ర తెలిపారు.

## ధృవపత్రాలపై జగన్ ఫొటో

● నవరత్నాల లోగోపై హైకోర్టులో విచారణ




అమరావతి: కుల, స్థానికత, జనన ధ్రువపత్రాలపై జగన్, నవరత్నాల లోగోపై ఏపీ హైకోర్టులో విచారణజరిగింది. ఎస్సీ, ఎస్టీలకు జారీచేసే కుల, స్థానికత, జనన ధ్రువపత్రాలపై గత ముఖ్యమంత్రి జగన్ ఫొటోతో పాటు నవరత్నాల పథకం లోగోను ముద్రించడాన్ని సవాలు చేస్తూ అమరావతి బహుజన సొసైటీ అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ఏపీలో తప్ప దేశంలోని ఏరాష్ట్రంలో ధ్రువపత్రాలపై సీఎం బొమ్మ ముద్రించ లేదన్నారు. ప్రభుత్వం జారీచేసే ధ్రువపత్రాలపై కేవలం జాతీయ చిహ్నం మాత్రమే ముదించాల్సి ఉందన్నారు. వాటిపై ఓ రాజకీయ పార్టీకి చెందిన పథకం వివరాలు, సీఎం ఫొటో ముద్రించడం సరికాదన్నారు. ధ్రువపత్రాలపై మాజీ సీఎం జగన్ ఫొటోతో పాటు నవరత్నాల పథకం లోగోను తొలగించామని.. జాతీయ చిహ్నం ముద్రిస్తున్నామని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో పిటిషన్‌పై విచారణ ముగించినట్టు ధర్మాసనం తెలిపింది.

## శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం



విజయవాడ: శ్రీ అమ్మవారి దర్శనార్థం కేంద్ర ఆయుష్(ఆరోగ్య) శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు గణపత్ రావు గారు ఆలయమునకు విచ్చేయగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించిన ఆలయ ఈవో కె ఎస్.రామరావు గారు .. అనంతరం ఆలయ వేదపండితులుచే వీరికి వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేసి ఆలయ వివరములు తెలిపిన ఆలయ ఈవో.

## ఆయుష్‌లో ఎంపికైన మెడికల్ ఆఫీసర్ల ధృవపత్రాల పరిశీలన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆయుష్ డిపార్ట్ మెంట్ లో ఏ.పి.పిఎస్.సీ ద్వారా మెడికల్ ఆఫీసర్ (ఆయుర్వేద, హెూమయోపతి) పోస్టులకు సెలక్ట్ అయిన అభ్య ర్థులకు ఈ నెల 30, 31 తేదీల్లో దృవపత్రాల పరిశీలన జరుగుతుందని ఉపసంచాలకులు జె. ధనుంజయరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్లుగా ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 30 ఉదయం 10 గంటలకు, హెూమియోపతి మెడికల్ ఆఫీసర్లుగా ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 31న ఉదయం 10 గంటలకు విజయవాడలోని గొల్లపూడి లోని ఆయుష్ డిపార్ట్ మెంట్ హెడ్ ఆఫీస్ నందు హాజరుకావాల్సిందిగా కోరారు.

అర్హత పొందిన అభ్యర్థులు దృవపత్రాల పరిశీలనకు తప్పనిసరిగా హాజరై తగిన పత్రాలను సమర్పించవలసిందిగా కోరారు. అలాగే ప్రిఫరెన్షియల్ కేటగిరికి వచ్చిన వారు 04/07/2009 అనుసరించి తగిన పత్రాలను కూడా అదే రోజు సమర్పించాల్సి ఉంటుందని ఉప సంచాలకులు జె. ధనుంజయరావు తెలిపారు.

## జికా వైరస్ ప్రమాదం కాదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ లోని నెల్లూరు జిల్లాలో జికా వైరస్ ప్రచారం కలకలం రేపుతోంది. దీంతో వాసుల్లో ఆందోళనలు నెలకొన్నాయి. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడికి జికా వైరస్ సోకినట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే దీనిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. అనారోగ్యానికి గురైన బాలుడికి మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు మంత్రి ఆనం తెలిపారు. మెరుగైన వైద్యం కోసం అనారోగ్యానికి గురైన బాలుడుని చెన్నై తరలించామన్నారు. వ్యాధి నిర్ధారణ కోసం వైద్యాధికారులు బాలుడి రక్తం నమూనాలను తీసుకున్నారని, వాటిని పూణే ల్యాబ్కు పంపినట్లు చెప్పారు. నెల్లూరు జీజీహెచ్ వైద్య బృందాలతో పాటు మర్రిపాడు వైద్య బృందాలు వెంకటాపురం గ్రామానికి వెళ్లాయని, బాలుడి కుటుంబంతో పాటు గ్రామస్థులకు వైద్య పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు.

## ప్రత్యేక దర్శనాలకు బ్రేక్..

● వైకుంఠ ఏకాదశి సందర్భంగా టీటీడీ కీలక నిర్ణయం ● జనవరి 10న తిరుమలలో స్వర్ణ రథోత్సవం, మరుసటి రోజు చక్రస్నానం




తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం జనవరి 10, 2025 నుండి జనవరి 19, 2025 వరకు తిరుమలలో జరిగే పవిత్రమైన వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు సన్నాహాలు ప్రారంభించింది. 10 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలపై టీటీడీ ఈవో జె.శ్యామలారావు, అదనపు ఈవో సిహెచ్.వెంకయ్య చౌదరి అధికారులతో కలిసి అన్నమయ్య భవన్‌లో ఏర్పాట్లు నిర్వహించి, సమీక్ష చేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఈ నెల 23న ఉదయం 11 గంటలకు 10 రోజుల శ్రీవాణి టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారని ఈవో తెలిపారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు 10 రోజుల ఎస్ఈడీ టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారన్నారు. శ్రీవాణి ట్రస్ట్-లింక్డ్ వీఐపీ బ్రేక్ దర్శనం టిక్కెట్ల కోటాను డిసెంబరు 23న ఆలయ నిర్వాహకులు విడుదల చేస్తారని శ్యామలరావు చెప్పారు. ఉత్సవ కాలానికి సంబంధించిన రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటాను కూడా టీటీడీ విడుదల చేస్తుంది. టీటీడీ ఉత్సవాల్లో భాగంగా 10 రోజుల పాటు తిరుపతిలో ఎనిమిది టికెట్ కౌంటర్లు, తిరుమలలో ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తుంది.

**ప్రొటోకాల్ దర్శనాలు :** టోకెన్లు లేదా టికెట్లు ఉన్న భక్తులు మాత్రమే శ్రీవారి దర్శనానికి అనుమతి ఉంటుంది. టోకెన్ లేని భక్తులు తిరుమలకు రావచ్చు గానీ వారికి దర్శనం లభించదు. టోకెన్లు లేదా టికెట్లు లేని భక్తులను క్యూ లైన్లలోకి అనుమతించరు. వైకుంఠ ఏకాదశి నాడు తెల్లవారుజామున 4:45 నిమిషాలకు ప్రొటోకాల్ దర్శనాలు ప్రారంభమౌతాయి. ఈ క్రమంలో వైకుంఠ ఏకాదశి రోజున వేదాశీర్వచనాలు కూడా రద్దవుతాయి. ఆ రోజున ఉదయం 9 నుండి 11 గంటలు వరకు స్వామివారు స్వర్ణ రథంపై ఊరేగుతారు. వైకుంఠ ద్వాదశి రోజున తెల్లవారు జామున 5:30 నుండి 6:30 వరకు శ్రీవారి పుష్కరిణిలో టీటీడీ అధికారులు చక్రస్నానం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. వైకుంఠ ఏకాదశి రోజు (జనవరి 10) దర్శనానికి ప్రోటోకాల్ వీఐపీలను మాత్రమే అనుమతిస్తామని టీటీడీ ప్రకటించింది. ఉత్సవాల కోసం భారీ యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, 10 రోజుల పండుగ కాలంలో తిరుమలలో వేదాశీర్వచనం, అన్ని రకాల విశేష దర్శనాలను ఆలయ సంస్థ రద్దు చేసింది. కాగా, సంప్రదాయం ప్రకారం, జనవరి 10న తిరుమలలో జరిగే స్వర్ణ రథోత్సవం, మరుసటి రోజు వైకుంఠ ద్వాదశి సందర్భంగా చక్రస్నానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రోజుకు 3.5 లక్షల లడ్డూలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేయడంతో పాటు 3.5 లక్షల లడ్డూలను టీటీడీ బఫర్ స్టాక్‌లో ఉంచనుంది. **టీటీడీనిర్ణయాలివే :** వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఈ నెల 23న ఉదయం 11 గంటలకు 10 రోజుల శ్రీవాణి టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు 10 రోజుల ఎస్ఈడీ టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. జనవరి 10 నుంచి 19 వరకూ 10 రోజులకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి తిరుపతిలో 8 కేంద్రాలు, తిరుమలలోని ఒక కేంద్రంలో సర్వదర్శనం టోకెన్లు కేటాయిస్తారు. తిరుపతిలోని ఎం.ఆర్.పల్లి, జీవకోన, రామానాయుడు స్కూల్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్, తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనంలో టోకెన్లు కేటాయిస్తారు. టోకెన్ జారీ కేంద్రాల వద్ద భక్తులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సీఈకి ఆదేశం. టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి ఇస్తారు. టోకెన్లు లేని భక్తులను దర్శన క్యూలైన్లలోకి అనుమతించరు. వైకుంఠ ఏకాదశి రోజున ఉదయం 04:45 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభం కాగా.. అధిక రద్దీ కారణంగా ఆ రోజున ఆలయంలో వేదాశీర్వచనం రద్దు చేశారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకూ స్వర్ణరథం, ఉదయం 5:30 నుంచి 6:30 వరకూ శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం జరుగుతాయి. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన సదుపాయం ఉండదు.

## ఇంటర్ విద్యార్థులకు న్యూ ఇయర్ గిఫ్ట్

● మధ్యాహ్న భోజనం అమలుపై కసరత్తు
● 1.20 లక్షల మంది విద్యార్థులకు ఉచిత భోజనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు న్యూ ఇయర్ గిఫ్ట్ సిద్ధం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు మధ్యాహ్న భోజనం అమలుపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జనవరి 1వ తేదీ నుంచి మధ్యాహ్న భోజనం కార్యక్ర మాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది. ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చెసినట్లు తెలుస్తోంది. దీని ద్వారా దాదాపు 1.20 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందనుంది. రేపు జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదం లభించే అవకాశం ఉంది. కాగా ప్రస్తుతం 45 వేల ప్రభుత్వ స్కూళ్లల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉన్న విషయం తెలిసిందే. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు ఇప్పటికే విడుదల చేసింది. మార్చి 1 నుంచి 19 వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు.. మార్చి 3 నుంచి 20 వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు.

## పరిటాల రవి హత్య కేసులో 18ఏళ్ల తర్వాత నిందితులకు బెయిల్

అమరావతి: మాజీ మంత్రి, తెదేపా నేత పరిటాల రవి హత్య కేసులో ఐదుగురు నిందితులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 18 ఏళ్ల తర్వాత నిందితు లకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న నారాయణరెడ్డి (ఏ-3), రేఖమయ్య (ఏ-4), రంగనాయకులు(ఏ-5), వడ్డే కొం డ (ఏ-6), ఓబిరెడ్డి (ఏ-8)కి బెయిల్ మంజూరైంది. అనంతపురం జిల్లా పెను కొండలో 2005 జనవరి 24న పరిటాల రవి హత్య జరిగిన విషయం తెలిసిందే.

## పెనుగొండకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రభుత్వ ప్రతినిధి: గుంటూరుకు చెందిన ప్రముఖ రచయిత, అభ్యుదయ కవి, అరసం జాతీయ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది పెనుగొండ లక్ష్మీనారాయణ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును దక్కించుకున్నారు. ఆయన రచించిన 'దీపిక అభ్యుదయ వాస్య సంపుటి'కి గాను పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. ఆయన అభ్యుదయ రచయితల సంఘానికి ప్రతినిధిగా ఉన్నారు. ఏళ్ల తరబడి అభ్యుదయ రచయితల సంఘా(అరసం)నికి సేవలు అందిస్తున్నారు. 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘానికి సేవలు అందించిన ఆయన కార్యకర్తగాను, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ హెూదాల్లో బాధ్యతలు నిర్వహించారు. ఎనిదేళ్ల పాటు అరసం జాతీయ కార్యదర్శిగా ఉన్న పెనుగొండ 2023లో అభ్యుదయ రచయితల సంఘానికి జాతీయ అధ్యక్షుడిగాను ఎన్నికయ్యారు. అలా జాతీయ స్థాయిలో ఎన్నికైన తొలి తెలుగు సాహితీ వేత్తగా పెనుగొండ లక్ష్మీనారాయణ గుర్తింపు పొందారు. 1972లో సమిధ అనే కవితతో పెనుగొండ తన సాహితీ ప్రస్థానం ప్రారంభించారు.

ప్రస్తుతం ఆయన గుంటూరులో న్యాయవాదిగా పని చేస్తున్నారు. 1954 అక్టోబరు 24న గుంటూరు జిల్లా నూజెండ్ల మండలం చెరువు కొమ్ముపాలెంలో ఆయన జన్మించారు. బీఏ, బీఎల్ చదివారు. తర్వాత న్యాయవాది వత్తిని చేపట్టారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన విధిత తోపాటు అనేక(సాహిత్య వ్యాసాల సంపుటి), రేపటిలోకి (కవిత్వం) వంటి రచనలు చేశారు. బల్గేరియా కవితా సంకలనం, అరాజకీయం కవితా సంకలనం, గుంటూరు కథలు, కథాస్రవంతి కథా సంపుటాలకు సంపాదకుడిగా వ్యవహరించారు. తెలుగు భాషా పురస్కారంతో పాటు సుంకర సత్యనారాయణ స్మారక పురస్కారం, మిలీనియం లాయర్ పురస్కారం తదితర అవార్డులను అందుకున్నారు.

## జోగి రమేశ్‌తో పరిచయం లేదు

● పేర్ని నానికి శిక్ష తప్పదు
● విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జోగి రమేశ్ వస్తున్నట్టు తనకు సమాచారం లేదన్న కొనకళ్ల ● పార్టీకి ద్రోహం చేసే పని చేయనని వ్యాఖ్య పేదల బియ్యాన్ని దోచుకున్న వ్యక్తి పేర్ని నాని అని కొనకళ్ల నారాయణ విమర్శ



ఏలూరు: ఏలూరు జిల్లా నూజివీడులో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ హాజరు కావడం టీడీపీ శ్రేణుల్లో కలకలం రేపింది. ఈ కార్యక్రమంలో మంత్రి పార్థసారథి, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే గౌతు శిరీషలతో పాటు వేదికను పంచుకున్నారు. అంతేకాదు టీడీ పీ నేతలతో కలిసి వాహనంపై ఊరేగారు. దీంతో, ఈ ముగ్గురు టీడీపీ నేతలపై పార్టీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన వ్యక్తితో కలిసి వేదికను పంచుకోవడం ఏమిటని ఏకిపారేస్తున్నారు. వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని హైకమాండ్ ను డిమాండ్ చేస్తున్నారు. కొనకళ్ల నారాయణ స్పందిస్తూ... జోగి రమేశ్ తో కలిసి కార్యక్రమంలో పాల్గొనడంపై చంద్రబాబును కలిసి వివరిస్తానని చెప్పారు. పార్టీ శ్రేణులు అపార్థం చేసుకోవద్దని కోరారు. పార్టీకి ద్రోహం చేసే పని తాను ఎప్పుడూ చేయనని... ఇది ఉద్దేశపూర్వకంగా జరగలేదని, అనుకోకుండా జరిగిందని చెప్పారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కమిటీ ఆహ్వానం మేరకే తాను వెళ్లానని... జోగి రమేశ్ తో తనకు ఎలాంటి పరిచయాలు లేవని తెలిపారు. జోగి రమేశ్ వస్తున్నట్టు తనకు సమాచారం లేదని చెప్పారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వివాదం చేయకూడదనే ఉద్దేశంతోనే జోగి రమేశ్ వచ్చినప్పటికీ కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చిందని తెలిపారు. రేషన్ బియ్యం మాయం అయిన కేసులో మాజీ మంత్రి పేర్ని నాని శిక్ష అనుభవించక తప్పదని నారాయణ చెప్పారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని దోచుకుతున్న వ్యక్తి పేర్ని నాని అని విమర్శించారు. పక్కదారి పట్టిన బియ్యానికి డబ్బులు కట్టినంత మాత్రాన కేసు నుంచి బయటపడలేరని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవదాయ - ధర్మదాయ శాఖ

**శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానము**

కొత్తకాలనీ, టి.కొండారెడ్డిపల్లి గ్రామం, వరికుంటపాడు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

లేఖ సంఖ్య : 1/2024 తేది : 17-12-2024

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు

శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం నిర్మించుటకు CGF నిధులతో పాత దేవస్థానమును తొలగించి, అదే స్థానంలో కొత్తగా శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం నిర్మించుటకు గానూ అంచనా విలువ రూ. 75 లక్షలతో చేపట్టుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ నందు తే. 18-12-2024 ది నుండి టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ల లభ్యత మరియు ఇతర వివరములు https://apeprocurement.gov.in వెబ్‌సైట్ నందు పొందగలరు. తదుపరి వివరములు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం. 7036016668.

సం/- గవిరెడ్డి రామసుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్‌ఛార్జ్

IIFL FINANCE

CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

**బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు**

మేము, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ఐఐఎఫ్ఎల్") డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించని లేదా బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించలేదని నిర్దిష్టంగా మరియు సాధారణంగా సంబంధిత రుణగ్రహీతలందరికీ తెలియజేయబడింది. రిజిస్టర్డ్ వేలం నోటీసులు మరియు పదేపదే రిమైండర్ల ద్వారా తెలియజేయబడింది. కింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం **22.12.2024**న ఉదయం **10:00** గంటల నుండి క్రింది జిల్లా కేంద్రంలో - విజయవాడ-ఏలూరు రోడ్ జిఎల్ - #44-1-41, 1వ అంతస్తు, ఎదురుగా: పోస్ట్ ఆఫీసు, ఏలూరు రోడ్, విజయవాడ - 520004, (ఆంధ్ర ప్రదేశ్). వేదిక లేదా తేదీలో ఏదైనా మార్పు (ఏదైనా ఉంటే) వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది. ఏ కారణం చేతనైనా ఇక్కడ పేర్కొన్న తేదీలో వేలం నిర్వహించలేకపోతే లేదా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, ఐఐఎఫ్ఎల్ అదే నియమ నిబంధనలతో ఏదైనా తదుపరి తేదీలో పేర్కొన్న వేలాన్ని నిర్వహించడానికి లేదా కొనసాగించడానికి హక్కును కలిగి ఉంది. కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు నామినీ/చట్టపరమైన వారసుడికి వర్తిస్తాయి.

గోల్ లోన్ అ/ఇ నం: GL30690699, GL30717467, GL30721760, GL32459985, GL32473657, GL33549846, GL32492634, GL32501254, GL28607994, GL28614867, GL32510499, GL30462400, GL30646542, GL30662022, GL31378586, GL31394653, GL32620789, GL32645398, GL32698146, GL32371284, GL31870457, GL31850183, GL32506107, GL32522774, GL32529893, GL31741895, GL31758283, GL30652542, GL32421382, GL32571367, GL32587066, GL27447756, GL31552565, GL32549258, GL32702987, GL28234233, GL30560893, GL30653848, GL31699846, GL32533024, GL32555380, GL23098511, GL28767185, GL26635937, GL26646785, GL32398250, GL32490212, GL32696901.

వేలం ఎక్కడ ఎలా ఉందో అలాగే, ఏది ఎలా ఉందో అలాగే మరియు ఏది ఉంటే అది ఆధారంగా నిర్వహించబడుతుంది మరియు ఐఐఎఫ్ఎల్ నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యాన్ని లేదా హామీలను ఇవ్వదు. ఐఐఎఫ్ఎల్, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్లు లేదా ఆఫర్లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) తాజా వడ్డీ మరియు వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి ఎంపికను కలిగి ఉంటారు, అయితే ఏ సందర్భంలోనైనా, వేలం తేదీ వరకు, విఫలమైతే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు మిగులు బకాయిలు (ఏదైనా ఉంటే) వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి వసూలు చేయబడుతాయి. అయితే, ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి /అప్డేట్ చేయడం ద్వారా వేలం ద్వారా వచ్చిన అదనపు సొమ్మును సకాలంలో వాపసు చేయడం సాధ్యమవుతుంది.

వివరణాత్మక సమాచారం, నిబంధనలు మరియు షరతుల కోసం, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత శాఖ కార్యాలయాన్ని సంప్రదించండి.

తేదీ: 19.12.2024
వేదిక: కృష్ణ

సదరు/-
అధీకృత సంతకం
ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులలో తన పాటలతో భారతజాతి గుండెల్లో విప్లవ స్ఫూర్తిని రేకెత్తించిన ఎందరో మహానుభావులలో గరిమెళ్ళ సత్యనారాయణ ఒకరు. ఈయన తెలుగువాడు. గాంధీబాటలో అహింసా పోరాట పద్ధతికి జైకొట్టిన గరిమెళ్ళ " బ్రిటీషువారు మన ప్రజల మధ్య రకరకాల భేదాలు సృష్టించి దేశ ప్రజల్ని చీల్చి పబ్బం గడుపుకుంటున్నారని, భారతీయుల అనైక్యతే వారి బలమని" అందువల్లే మనం విదేశీయులకు బానిసలయ్యామని వాపోయి వీరావేశంతో ఉద్యమంలోకి దూకారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఈయన రాసిన చాలా పాటలలో "మాకొద్దీ తెల్లదొరతనము..." అనే గీతం తెలుగువాడి నరాలలో ప్రవహిస్తున్న రక్తాన్ని మండించి విప్లవభావల వరదలను పొంగించింది. ఈ పాట ఆనాడు ప్రతి తెలుగు వాడి నోటా మార్మోగేది. ఆయనే స్వయంగా ఈ పాట పాడేవారు. ఈ ప్రత్యేక గీతం స్వాతంత్ర్యోద్యమ కాలంలో తెలుగువారి ఇళ్ళలో ప్రాచు ర్యం పొందింది. ఈ పాటను స్వాతంత్ర్య సమరయోధులే కాకుండా పిల్లలు, యాచకులు, వివాహ వేడుకల్లో కూడా ఆలపించేవారు. ఆనోటా ఈనోటా ఈ పాట గురించి ఆనాటి తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్ బ్రేకన్ చెవినపడి గరిమెళ్ళను పిలిపించి తన సమక్షంలో పాట పాడమ న్నారు. గరిమెళ్ళ తన గాఢమైన, ఉప్పొంగుతున్న స్వరంతో పాట పాడిన ప్పుడు, కలెక్టర్ దాని తీవ్రత శక్తికి పూర్తిగా ఆకర్షితులయ్యారు. అది వినగానే ఆయనకు తెలుగు రాకపోయినా ప్రజల్లో విప్లవ స్ఫూర్తిని మేల్కొలిపే పాట శక్తిని గ్రహించి ఇలా అన్నారు. "నాకు భాష రాకపోయినా అది స్థానికుల్లో నింపే భావోద్వేగాన్ని నేను ఇప్పుడు అర్థం చేసుకున్నాను." అని

## మాకొద్దీ తెల్లదొరతనము

తలచి గరిమెళ్లను వెంటనే అరెస్టు చేసి ఏడాది కఠిన కారాగార శిక్ష విధించారు. అయితే అప్పటికే ఈ పాట విస్తృతంగా వ్యాపించింది. కాంగ్రెస్ కార్యకర్తలు దీనిని పాడటం ప్రారంభించారు. వీధుల్లో కవాతు చేశారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. జైలు నుండి విడుదలైన తరువాత మరోసారి ప్రజల మధ్య నిరసన గీతాలను పాడటం ప్రారంభించారు. అతడిని వదిలేస్తే ప్రమాదమని గ్రహించిన కాకినాడ మేజిస్ట్రేట్ మళ్లీ రెండేళ్ళు జైలుశిక్ష విధించారు. ఆయన జైలులో ఉండగానే 1923లో ఆయన తండ్రి మరణించారు. క్షమాపణ చెబితే జైలునుండి ఒదులుతామని బ్రిటిష్ వారు చెప్పినా కూడా నిరాకరించి జైలులోనే ఉన్నాడు. అంతటి దేశభక్తుడు ఆయన. "దండాలు దండాలు భారత మాత " అనే గీతం కూడా ప్రజలను ఎంతగానో జాగృతం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలోకి ఉరికే తెగువను కలగజేసింది. గరిమెళ్ళ గేయాలు జాతీయ వీరరసంతో తొణికిసలాడుతూ పాఠక జనాన్ని ఉద్రూతలూగించాయి. ఆయనంత ప్రసిద్ధినొందిన జాతీయకవి ఆ రోజుల్లో మరొకరులేరు. తెలుగునాట జాతీయ కవిత్వానికి ఒరవడి పెట్టిన కవి ప్రముఖుడు గరిమెళ్ళ. దేశభక్తి కవితలు వ్రాసి జైలుశిక్ష అనుభవించిన వారిలో ప్రథముడు గరిమెళ్ళ. తన దేశభక్తి గీతాలు, రచనలతో బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా ప్రజలను ప్రభావితం చేసి, సమీకరించి అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారు. నిజాయితీకి, నిర్భీతికి గరిమెళ్ళ మారుపేరుగా నిలిచారు

గరిమెళ్ళ సత్యనారాయణ 1893 జూలై 14న ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా ప్రస్తుత పోలాకి మండలం ప్రియాగ్రహారం గ్రామంలో 1893 జూలై 14న వేంకట నరసింహం, సూరమ్మ దంపతుల కు జన్మించారు. ప్రాథమిక విద్య స్వగ్రామమైన ప్రియాగ్రహారంలో సాగింది. విజయనగరం, మచిలీపట్నం, రాజమహేంద్రవరం మొదలైనచోట్ల పైచదు వులు చదివారు. బిఏ చేశాక గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తాగా కొంతకాలం పనిచేశారు. ఆ తరువాత విజయనగరం ఉన్నత పాఠశాలలో ఉపా ధ్యాయుడిగా కొంతకాలం పనిచేశారు. అతని స్వేచ్ఛాప్రియత్వం వల్ల ఎక్కువకాలం ఏ ఉద్యోగమూ చెయ్యలేకపోయారు. గరిమెళ్ళ తెలుగు, తమిళం, కన్నడ భాషలలో అనర్గళంగా మాట్లాడగల పండితుడు. బహు భాషా కోవిదుడు. 1921లో స్వరాజ్య గీతాలు, 1923లో హరిజనులు పాట లు, దళితుల పాటలు రాశారు. తమిళం నుంచి తిరుక్కురళ్, నందియార్, కన్నడ నుంచి తాళ్లికోటను తెలుగులోకి అనువదించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య రచించిన ఎకనామిక్ కాంక్వెస్ట్ ఆఫ్ ఇండియా పుస్తకాన్ని, అలాగే హార్ట్ ఆఫ్ ది నేషన్ అనే మరో ఆంగ్ల కవితను తెలుగులోకి అనువదించారు. దుందుబి, వికారి అనే కలం పేరుతో వివిధ వారపత్రికలలో కూడా రాశారు. జీవనోపాధి కోసం 1933లో మద్రాసుకు మకాం మార్చి గృహలక్ష్మి పత్రికకు సంపాదకుడిగా పనిచేశాడు. తరువాత ఆచార్య ఎన్.జి.రంగా పత్రిక వాహినిలో సబ్ ఎడిటర్ గా చేరారు. ఆంధ్రప్రభ, ఆనందవాణి, ఆ తర్వాత ఫ్రీలాన్స్ జర్నలిస్టా పనిచేసారు.

జైలు నుంచి విడుదలైన ఆయనను ఎక్కడికక్కడ ప్రజలు ఘనంగా సన్మానించారు. అయితే ఆయనను వరుస సమస్యలు చుట్టుముట్టాయి. అతని భార్య మరణించింది. అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అప్పులు పెరగడంతో ఆస్తిని అమ్ముకోవాల్సి వచ్చింది. ఆయన అనేక పుస్తకాలు వ్రాశారు. కొంతకాలం లైబ్రరీ అధికారిగా పనిచేశారు. కాని పుస్తకాలు పెద్దగా అమ్ముడుపోలేదు. ఇది అతనిని ఆర్థికంగా దెబ్బతీసింది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో వావిలాల వేంకటేశ్వర శాస్త్రితో పాటు, కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు కూడా ఆయనకు సహాయం చేశారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం ఆయనను చుట్టుముట్టాయి.

చివరి సంవత్సరాల్లో ఒక కన్ను కోల్పోయారు. పక్షవాతం కూడా వచ్చింది. తన పాటలతో ప్రజలలో విప్లవ స్ఫూర్తిని రేకెత్తించిన వ్యక్తి పూర్తిగా దిక్కుతోచని స్థితిలో మంచానపడ్డారు. స్వాతంత్ర్యానంతరం మన పాలకుల వల్ల కూడా గరిమెళ్ళకు చెప్పుకోదగ్గ సహాయం లభించలేకపోవడం మనకు చాలా సిగ్గుచేటు. చరమ దశలో దుర్భరదారిద్ర్యాన్ని అనుభవించిన గరిమెళ్ళ 1952 డిసెంబర్ 18వ తేదీన ఒక నిరుపేదగా మరణించారు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బహుజన నాయకులకు అందలం

■ బహుజనుల జీవితాలు అధఃపాతాళం ■ వెనుకబడిన వర్గాల ప్రయోజనాలు తాకట్టు పెడుతున్న వైనం ■ ఇప్పుడు కండువా మార్చి మార్చి పొందుతున్న స్వప్రయోజనం ■ వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ కేవలం 27 శాతం ■ కులగణన చేయకుంటే తాడో పేడో తేల్చుకోవటమే నయం



డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912

దేశమంతా సమగ్ర కులగణన చేపట్టని పార్టీ నుంచి వెనుకబడిన కులాల ప్రతినిధి ఆర్ క్రిష్ణయ్య పెద్దల సభకు పంపారు. మొన్నటి వరకు వైసీపీలో ఎంపీలు గా వెలగబెట్టిన ఆర్ క్రిష్ణయ్య, బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ ఇప్పుడు కండువా మార్చి తెలుగు దేశం బీజేపీ పంచన చేరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏటా రెం డు కోట్ల మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పిన పార్టీ కనీసం లక్ష ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేని పరిస్థితి. ఎనిమిది శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు పది శాతం ఇబిసి రిజర్వేషన్ కల్పించారు. ఉన్న అరకొర నియామకాల్లో ఇబిసి వర్గాలకు ఓబిసిల కంటే తక్కువ కటాఫ్ మార్కులతో వెనుకబడిన వర్గాలకు శరాఘాతంగా మారింది. దేశంలోని అన్ని రాష్ట్రాలలో బీసీ కుల గణన జరగాల్సిందేనని బీసీ ఉద్యమకారులు, దళిత ప్రజాతంత్ర వాదులు, వామపక్షాలు, మేధావులు డిమాండ్ చేస్తున్న కేంద్రం పట్టించుకోక పోవడం దురదృష్టకరం. కుల గణన అనేది జరిగితే ఎవరు ఎంత శాతం ఉన్నారు తెలుస్తుం ది. జనాభాలో 54 శాతం ఉన్న వెనుకబడిన తరగతులకు కేవల ం 27 శాతం రిజర్వేషన్ కల్పించారు. జనాభా 54 శాతం ఉన్న అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు. చట్టసభల్లోనే కాదు గ్రామ మండల స్థాయి ప్రాతినిధ్యం లేని కులాలు అరవై శాతం వెనుకబడిన తరగతులు ఉన్నాయి. బీసీ కుల గణన చేపట్టకుంటే కేంద్రంలోని బీజేపీ సర్కారుతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మేధావులు హెచ్చరిస్తున్నారు. రిజర్వేషన్లను ఎత్తేసేలా కేంద్రం వైఖరి స్పష్టం గా ఉంది. బీసీ కుల గణన చట్టం అనుమతిస్తుందని, కోర్టులు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి, బీసీ జనాభా లెక్కలు లేకుండా దేశంలోని కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయింపులు ఎలా చేస్తారు. 'కులాల లెక్కలు తేల్చితే విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఎంతమంది ఉన్నారో తేలుతుంది. దేశ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం కూడా తెలుస్తుంది. కుల గణన జరిగితే రిజర్వేషన్లు పెంచాలని బీసీల నుంచి డిమాండ్ వస్తుందన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ సర్కారు ఆ పని చేయడం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల దురదృష్టం ఏమంటే ప్రతిపక్షం అధికార పార్టీలు బీజేపీతో అంటకాగి తిరుగుతున్నాయి. గతంలో ఇడి, బ్యాంకులను ముంచడం లో ప్రధాన పాత్ర పోషించిన తెలుగుదేశం నాయకులు బీజేపీలో చేరి పునీతులైనారు. పన్నెండు సంవత్సరాల క్రిందట జన్ లోక్ పాల్ బిల్లు పెట్టడానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రధాన భూమిక పోషించిన గాంధేయవాది అన్నా హజారే గారి ప్రియ శిష్యులు నేడు లిక్కర్ స్కాం లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. సామాన్య మదుపరుల ఆస్తులు లక్షల కోట్లు ఆవిరవుతున్న, ఎల్ఐసి, బ్యాంకింగ్ రంగం కుదేలవుతున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపక్షాలు పట్టుబట్టినా ప్రభుత్వం చలనం లేదు. దేశంలో కుల గణ న చేపట్టకుండా, సామాజిక సమగ్రత లేకుండా, మహిళలపై, ముస్లింలపై, రైతులపై, కార్మికులపై దాడులు జరుపుతున్న బీజేపీ పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రిష్ణయ్య ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తారు. ప్రభుత్వంపై నోరుమెదపని బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ లాంటి నాయకులను ఏమనాలి. జాతీయ ప్రయోజనాలను మరుగుపడినచోట ఉత్పాతాలే మిగులుతాయి. పాఠం నేర్పకపోతే ఏ దేశమైనా మునగక తప్పదు. మన దేశంలో ఆర్థిక వృద్ధి అంచనాలు గత నాలుగు సంవత్సరాలుగా పేలవంగా ఉన్నాయి ఉద్యోగాలు సృష్టించటమనేది ప్రభుత్వానికి ఎదురయ్యే అతి పెద్ద అవరోధంగా ఉంది. జనాభా రీత్యా ప్రపంచంలో అతిపెద్ద దేశంగా భారతదేశం తన యువ కార్మిక శక్తిని ఇముడ్చు కోవాలంటే ఏటా 1.30 కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుంది. అయితే 2016 నవంబర్లో చేసిన నోట్ల రద్దు దెబ్బకు కుదేలైన చిన్న వ్యాపారాలపై జీఎస్టీ అమలుతో మరోసారి గట్టి దెబ్బతిన్నాయి. వాటిలో చాలా వ్యాపారాలు మూతపడ్డాయి. ఫలితంగా లక్షలాది మంది, ప్రత్యేకించి అసంఘటిత రంగంలో వారు ఉద్యోగాలు కోల్పోయారు. దేశంలో వ్యవసాయం, నిర్మాణ రంగం, చిన్న పరిశ్రమలు అతిపెద్ద ఉద్యోగ రంగాలు. ఎందుకంటే కార్మిక శక్తి ఎక్కువ అవసరమైన రంగాలవి. కానీ ఈ మూడు రంగాలూ ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగాలు సృష్టించలేకపోతున్నాయి. మన దేశానికి స్వతంత్రం వచ్చాక వృత్తిదారుల బతుకులు ఉన్నత స్థితికి చేరాల్సింది పోయి, నీచ స్థితికి చేరడం మొదలయింది ప్రజలంతా వారి కుల లెక్కలు తీయాలని కోరుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది. రూపాయి ఖర్చు లేకుండా కుల గణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బీసీ జనాభా లెక్కలు బయటకు వస్తే దోపిడీ చేసేవారు అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. బీసీల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఓబీసీల్లో 983 కులాలకు ఐదేండ్లు ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు. ప్రధాని మోదీ నేతృత్వంలో చేతగాని పాలన సాగుతుంది, వ్యవస్థలన్నీ పతనమై పోయాయి, నిరుద్యోగం 8.4 శాతం పెరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలు దివాళా తీసే లా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే, కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్ఏఎల్ ప్రైవేటు పరం చేస్తున్నారు. ఆయన ఏదో చేస్తున్నా రన్న భ్రమ నుంచి ప్రజలు బయట పడాలి. బీసీల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా బలపడాలి. దేశ జనాభాలో 54% బీసీలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే బీజేపీ గద్దె దిగి పోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతో పాటు బీసీలకు వచ్చే వాటా కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ" అని,రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4) %ు% 16(4) లో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఈబీసీ వర్గాలకు ఎక్కడ నుండి వచ్చింది. రిజర్వేషన్ కు ప్రాతిపదిక సామాజిక వెనుకబాటు మాత్రమే, కేంద్రంలో బీజేపీ ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఓబీసీ ల జనాభా 54% , అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి 10 శాతం రిజర్వేషన్లా? అసలు ఏ లెక్కల ప్రకారం 10% కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసి ల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేవు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50% దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం బీసీలకు 54%రిజర్వేషన్ల కోసం పోరాడాలి . సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి, వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి.అన్ని సామాజిక మరియు రాజకీయ శక్తులు, ఎన్నికల్లో, బీజేపీ అధికారంలోకి రాకుండా నిరోధించడానికి తీవ్రంగా కృషి చేయాలి. భారతదేశాన్ని ఒక మతతత్వ రాజ్యంగా మార్చే ఆరెస్సెస్ ఎజెండాను తిప్పికొట్టేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఐక్య ఉద్యమాలు నిర్మించాలి.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల శ్రమదోపిడి, వెట్టిచాకిరి

■ ప్రాణాపాయం దుస్థితుల్లో వలసదారులు, శరణార్థులు ■ ప్రాణాలను కోల్పోయిన కనీసం 70,000 మంది వలసదారులు ■ జరుగుతున్న మరణాలు ఒక్కో కుటుంబానికి తీరని వ్యథ మిగులుస్తున్నాయి ■ రానున్న కాలంలో ఒక భయానక మానవీయ సంక్షోభంగా మారం ఖాయం ■ వారికి అవకాశాలు కల్పిస్తే సమాజాభివృద్ధి జరుగుతుంది ■ ఇంటర్నేషనల్ మైగ్రంట్స్ డే" నిర్వహించడంతో కొంత మార్పు



డాక్టర్. ఎస్. విజయ భాస్కర్
9290826988

తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో విద్యా శాఖ పరిధిలో గల సమగ్ర శిక్షా లో ఉద్యోగులు గత రెండు దశాబ్దాలుగా వెట్టిచాకిరి కి శ్రమదోపిడికి గురౌతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 19,300 మంది పాఠశాల స్థాయి, స్కూల్ కాంప్లెక్స్ స్థాయి,మండల స్థాయి, జిల్లా స్థాయిలో విద్యా శాఖ కు సంబంధించిన సమగ్ర శిక్షా లో వివిధ హోదాల్లో పనిచేస్తూ విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారు. తెలంగాణ సమగ్ర శిక్షా లో ఉద్యోగాల కోసం జిల్లా స్థాయిలో కలెక్టర్ ఛైర్మన్ గా నోటిఫికేషన్ విడుదల చేసి రాత పరీక్షలను నిర్వహిస్తారు.ఛప్రతిభ ఆధారంగా రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి సమగ్ర శిక్షా ఉద్యోగులను ఎంపిక చేస్తారు.

గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం రాత పరీక్ష లేకుండా ఇంటర్వ్యూలు లేకుండా, రోస్టర్ పాయింట్లు, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా ఎంపిక చేసిన కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పర్మినెంట్ చేసిన ప్రభుత్వం అన్ని అర్హతలు ఉండి అన్ని రకాల పరిక్షలను నిర్వహించిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు పర్మినెంట్ చేయకపోవడం లో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఉన్న కెసిఆర్ కు, ఆర్థిక శాఖ మంత్రి గా ఉన్న టి.హరీష్ రావుకు, విద్యా శాఖ మంత్రిగా శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారికి సంబంధిత విద్యా శాఖ అధికారులకు అనేక సార్లు విజ్ఞాపన పత్రాలను సమర్పిస్తే వీలైనంత త్వరగా పర్మినెంట్ చేస్తామని టైం స్కేల్ వర్తింపజేస్తామని హామీ ఇచ్చారే తప్ప అమలు చేసిన పాపన పోలేదని విమర్శించారు.

సెప్టెంబర్ 13,2023 లో వరంగల్ హన్మకొండ ఏకశిలా పార్క్ దగ్గర సమగ్ర శిక్షా ఉద్యోగులు ధర్నా చేసినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మద్దతు తెలిపి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని రేవంత్ సర్కార్ వచ్చి సంవత్సరం గడిచిన ఇప్పటికి అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల కేంద్ర స్థానాలలో నిర్వహిస్తున్న న్యాయమైన డిమాండ్ కోసం చేస్తున్న ధర్నలో అన్ని ఉద్యోగ, ఉపాధ్యా య సంఘాలు వచ్చి మద్దతు ప్రకటిస్తున్నాయని సమగ్ర శిక్షా ఉద్యోగులు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ లో అధిక నిధులను మంజూరు చేస్తూ విద్య, వైద్య శాఖలలో ఉద్యోగ, ఉపాధ్యాయులను పెద్ద ఎత్తున నియమించి అన్ని సౌకర్యాలు సదుపాయాలు కల్పిస్తూ విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలోని విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తున్న రేవంత్ సర్కార్ విద్యా శాఖ అనుబంధంగా పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు న్యాయం చేస్తారనే నమ్మకం తో సమగ్ర శిక్షా ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని శాఖలకు మంత్రులను కేటాయించిన విద్యా శాఖ స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం తెలంగాణ విద్యా శాఖ సమస్యలకు అన్నింటిని పరిష్కరిస్తున్నారని సమగ్ర శిక్షా ఉద్యోగుల వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలించి పర్మినెంట్ చేస్తారనే నమ్మకం తో ఉన్నారు.సమగ్రశిక్షా ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపజేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నియమిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నారు.

అటెండర్ నుండి కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టం,పి.ఈ.టి పనులు, జూనియర్ అసిస్టెంట్ పనులు మిగతా అన్ని బోధన, బోధనేతర పనులలో పూర్తిగా సహాయం చేస్తున్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహిస్తున్న విధులు జిల్లా స్థాయిలో , మండల స్థాయి లో , స్కూల్ కాంప్లెక్స్ స్థాయి లో , పాఠశాల స్థాయిలో లలో పనిచేస్తు విద్యా శాఖ లో పనిచేస్తున్నారు.సమగ్ర శిక్షా ఉద్యోగులు 33 జిల్లా కేంద్రాలలో ధర్నా లు చేస్తున్నారు. వారి ప్రధాన డిమాండ్ లు ఈ విధంగా ఉన్నాయి.

1. సమగ్ర శిక్షా ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలి.అప్పటి దాకా పే స్కేలు ఇవ్వాలి.
2.ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి.
3.ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పదవీ విరమణ చేస్తున్న మరియు చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి.
4.ప్రభుత్వ మరియు విద్యా శాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలి
5.పిటిఐ లకు 12 నెలల వేతనం ఇవ్వాలి.

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పరిపాలన చేస్తుండడంతో గత రెండు దశాబ్దాలుగా వెట్టిచాకిరి చేసి శ్రమదోపిడికి గురైన సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.సమగ్ర శిక్షా ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర మంత్రుల చుట్టూ తిరుగుతూ తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తారని పూర్తి నమ్మకం తో పూర్తి విశ్వాసం తో సమగ్ర శిక్షా ఉద్యోగులు ఉన్నారు.

# గాంధేయ మార్గంలో.. అంబేద్కర్ స్ఫూర్తి తో..

"పబ్లిక్ లో ఆయనకున్న ఫాలోయింగ్ చూస్తే మెంటలెక్కేస్తుంది..!' 'జయాపజయాలకు సంబంధం లేకుండా దాదాపు మూడు దశాబ్దాలుగా సామాన్య ప్రజానీకం మొదలు,సినీ రాజకీయ ప్రముఖులతో పాటు నేటి మనదేశ ప్రధాని దాకా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురించి విస్తృత ప్రచారంలో ఉన్న ఓ అభిప్రాయం ఇది. 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో శాసనసభ్యునిగా పోటీ చేసిన రెండూ స్థానాల్లో ఓటమి చెందినా, జనసేన పార్టీ ఘోర పరాజయం పాలైన ఆనాటి ప్రభుత్వ పాలనపై నిరసనగా ర్యాలీల్లో, సభల్లో,సమావేశాల్లోపవన్ పిలుపుకు లక్షల్లో జనం కదిలిరావటం ఆయనకున్న క్రేజ్ కు ఓ నిదర్శనం.సినిమాల్లో వేషాలేసుకునేవారికి రాజకీయాలు ఎందుకని కొందరు,రాజకీయాలు నడుపుతూ సినిమాలు ఎందుకని మరికొందరు మాటల తూటాలతో దాడిచేస్తున్నా పవన్ తన ప్రయాణాన్ని మాత్రం రెండు రంగాల్లో విజయవంతంగానే కొనసాగిస్తున్నారు. పేదప్రజలకు తన "పవర్"తో బాసటగా నిలుస్తూనే తన అభిమానులకు "స్టార్"గానే ప్రకాశిస్తున్నా రు. మొత్తానికి ప"వన్" పవర్ స్టార్ గానే కొనసాగుతున్నారు.

2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ నాయకత్వంలోని జనసేన పార్టీ సృష్టించిన ప్రభంజనం అందరికీ తెలిసిందే. 100% సక్సెస్ రేటు తో రాజకీయంగా ఆసక్తిని కల్గించింది. చంద్రబాబు నాయుడు రాజకీయ చతురతను, అనుభవాన్ని గౌరవిస్తూ పవన్ తనే స్వయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు పేరును సవినయంగా ప్రతిపాదించారు. తదనంతరం ప్రస్తుతం డిప్యూటీ సీఎం హోదాలో పవన్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి తాగునీటి సరఫరా శాఖ తో పాటు పర్యావరణ, అటవీశాఖ, సైన్స్ %ు%అండ్ టెక్నాలజీ వంటి ప్రముఖ శాఖలకు మంత్రిగా కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు తనదైన పంథాలో ముందుకు సాగుతుండగా పవన్ తన మార్క్ రాజకీయ సినిమాతో అడుగులు వేస్తున్నారు. ఆద్యంతం ప్రజాసేవలో ప్రజాసమస్యలపై తన సమయాన్ని సద్వినియోగం చేస్తున్నారు. గ్రామాలే ఈ దేశపు పట్టుకొమ్మలు అన్న మహాత్ముడి మాటలను నమ్మి తన ఆలోచనలను, ఆదర్శాలను గ్రామస్థాయి నుంచి తీసుకువెళ్ళాలనే దార్శనికతతో పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే సామాన్యునికి సైతం సైన్స్ అండ్ టెక్నాలజీ అందాలనే లక్ష్యంతోనే పవన్ కీలకమైన మంత్రిత్వ శాఖలను బాధ్యత గా తీసుకున్నారని చెప్పవచ్చు. అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక ప్రభుత్వ బడ్జెట్తో పాటు తన స్వంత డబ్బులను ఖర్చుచేస్తున్నారు. అన్నీ కోల్పోయి ఆవాసం లేక,ఆకలితో అలుమటిస్తున్న వరద బాధితులను ఆదుకునే సందర్భంగా కూడా ఎప్పటిలానే తనలోని మాన వత్వంను చూపి అందరికీ ఆదర్శమయ్యారు. అడవుల పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమాల కోసం వ్యూహాలు రచిస్తున్నారు. గత ప్రభుత్వంలో తప్పిపోయిన అమ్మాయిలను వారి కుటుంబాలకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. సోషల్ మీడియాలో ముఖ్యంగా ఆడవారిపై ఇష్టానుసారంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నవారిపై మరియు మాదకద్రవ్యాల సరఫరా వినియోగం పై రియల్ హీరోలా ఉక్కు పాదం మోపుతున్నారు. ఎంతటీ వారైనా సరే వదిలేదే లేదు అనేలా "లా అండ్ ఆర్డర్" విషయంలో పవన్ చాలా సీరియస్గా వున్న ట్లు స్వయంగా చంద్రబాబే అసెంబ్లీ సమావేశాల సాక్షిగా ప్రకటించారు. ఇక ఈ మధ్య కాకినాడ పోర్ట్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ఆయన నడత,నడక మరియు మాటతీరు దృశ్యాలు సోషల్ మీడియాలో ఓరెంజ్లో వైరల్ అయ్యాయి. అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి. ఓ ప్రక్క జనసేన పార్టీను ప్రజలకు దగ్గర చేస్తూనే, ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కూడా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగిస్తూ తనదైన పవ" నిజాన్ని"ప్రదర్శిస్తున్నారు. పేదప్రజల జీవితాల్లో మార్పు కోసం ఆయన పడే తాపత్రయం వంటి తదితర అంశాల వల్ల ఆయనంటే మోడీ కి ప్రత్యేక అభిమానం. అందుకే నేటి దేశ రాజకీయాల్లో సంచలనంగా మారిన "సనాతన ధర్మం"అంశంపై పవన్ స్పందన దేశ రాజకీయాలను సైతం ఆకర్షించింది. మా దేవాలయాలను కాపా డుకుంటూ,మా ధర్మాన్ని అనుసరిస్తూ జాతి సమగ్రతను కాపాడుతూ దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తామని పవన్ చేసిన ప్రసంగాలు నేటి ఆధునిక యువత ఆలోచనల్ని ప్రభావితం చేస్తున్నాయి. స్వేచ్ఛ,సమానత్వాలపై చేగువేరా, భగత్ సింగ్ ఆదర్శాలతో పోరాటం చేస్తూనే వివేకా నంద, గాంధీజీ, అంబేద్కర్ వంటి మహానుభావుల కలల సౌధం కోసం తనవంతు అలుపెరగని ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో కూడా భాజపా తో కలిసి పవన్ జనసేనను ప్రజల్లోకి తీసుకెళ్తారని, త్వరలోనే కేంద్ర కేబినేట్ లో కూడా చేరుతారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఏంజరుగుతుందో కాలమే నిర్ణయించాలి. పవన్ నటించిన ఓ సినిమాలో విలన్ పాత్ర పవన్ పాత్ర నుద్దేశించి "ఏ సామాన్య జనం కోసం నువ్వు పోరాడుతున్నావో ఆ జనమే నిన్ను ఒంటరిగా వదిలేసి వెళ్లిపోతారు అంటాడు..!

ఈ మధ్య డిప్యూటీ సీఎం హోదాలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ దేశ సైనికులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు వంటి వారు నిజమైన హీరోలని,తామంతా కేవలం సినీహీరోలం మాత్రమే అనీ,యువత నిజమైన హీరోలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చెప్పిన తీరు ఆయనలోని సంస్కారానికి,దేశ భవిష్యత్తు పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. కళ్యాణ్ కోట్లమంది ప్రజల గుండె ల్లో "చిరంజీవి"గా వుండాలని కోరుకునే ఆయన అసంఖ్యాక అభిమానుల తోడుగా ప్రస్తుతం బాధ్యత గల పదవిలో వున్న పవన్ ప్రజాసేవలో రాజధాని పనులు పూర్తిగాని రాష్ట్రం కోసం,2047 వికసిత భారత్ కోసం ఎంతవరకు శ్రమిస్తారో, పేదరికపు చావులు లేని ఈ దేశ నిర్మాణంలో ఎలాంటి పాత్ర పోషిస్తారో వేచిచూద్దాం. ఏదిఏమైనా అధికారంతో సంబంధం లేకుండా 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణపు ఆలోచనలతో స్థాపించిన జనసేన ప్రస్థానం,ఆయన స్ఫూర్తి ప్రయాణం ఎంతోమందికి ప్రేరణగా నిలువాలని ఆశిద్దాం.

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

సూర్య
విజయవాడ
గురువారం
19 డిసెంబర్ 2024



# మణిపూర్ టెర్రరిజానికి ఎలాన్ మస్క్ సాయం ?

- ఉగ్రవాదుల వద్ద స్టార్ లింక్ పరికరాలు
- ఇంటర్నెట్ వాడుతున్నారన్న అనుమానాలు
- ఆర్మీ ప్రకటించిన అంశం ఫేక్ అని మస్క్ ప్రకటన

మణిపూర్ : మణిపూర్‌లో అరాచకం సృష్టిస్తున్న కొంత మంది వ్యక్తుల్ని ఇటీవల ఆర్మీ అధికారులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి కొన్ని ఆయుధాలతో పాటు స్టార్ లింక్ ఇంటర్నెట్ ను కనెక్ట్ చేసుకునే పరికరాల్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. అందులో స్టార్ లింక్ డివైజ్ కూడా ఉంది.ఎలాన్ మస్క్ స్టార్ లింక్ ద్వారా శాటిలైట్ ఇంటర్నెట్ ను అందిస్తున్నారు. మన దేశంలో ఇంకా అనుమతి ఇవ్వలేదు. అయినా ఎలా స్టార్ లింక్ ఉపయోగిస్తున్నారన్నది సస్పెన్స్ గా మారింది. ఎలాన్ మస్క్ దొంగ చాటుగా మణిపూర్ లో ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు ఇంటర్నెట్ ను ఇస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపై ఎలాన్ మస్క్ నేరుగా స్పందించారు. ఆర్మీ ప్రకటించిన అంశం ఫేక్ అని.. స్టార్ లింక్ ఇంటర్నెట్ ...మణిపూర్ లో అందుబాటులో ఉండదని ప్రకటించారు. మణిపూర్ లో ఇంటర్నెట్ ను బ్యాన్ చేశారు.


అక్కడ రెండు వర్గాల మధ్య చాలా కాలంగా ఆందోళనలు జరుగుతున్నాయి. తరచూ తీవ్రమైన హింస జరుగుతోంది. ఈ కారణంగా ఇంటర్నెట్ ను అందుబాటులోకి ఉంచలేదు. అయితే స్టార్ లింక్ ద్వారా సేవలు పొందడం మాత్రం అనుమానాస్పదమవుతోంది. భారత్ కానీ.. భారత పొరుగుదేశాల్లో కాని స్టార్ లింక్ అందుబాటులో లేదు.

ఇవన్నీ అసలు ఎక్కడి నుంచి వస్తున్నాయని..ఆర్మీ ఎందుకు పట్టుకోలేకపోతోందని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఎలాన్ మస్క్ ఫేక్ అని చెప్పినంత మాత్రాన వదిలేయ కూడదని విచారణ చేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.



# అంబేద్కర్‌ను అధికంగా గౌరవిస్తోంది మేమే

- ప్రతిపక్షాల విమర్శలపై మోడీ కౌంటర్
- అమిత్ షా పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితం
- ఎస్సీ, ఎస్టీలను అణగదొక్కి, కించపరిచింది కాంగ్రెస్
- ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ విసుర్లు



ఢిల్లీ: కేంద్ర హెూం మంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానించారంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టేందుకు షెడ్యూల్ కులాలు, తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసిందో ప్రజలంతా చూశారని పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.'కొన్నేళ్ల పాటు కాంగ్రెస్ సాగించిన అరాచకాలు, ముఖ్యంగా అంబేద్కర్‌ను అవమానించిన తీరును ఇప్పుడు చెప్పే అబద్ధాలతో వారు దాచలేరు. అలా అనుకుంటే వారు పెద్ద పొరబాటు చేసినట్లే. ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరిచేందుకు రాజవంశం నేతృత్వంలోని ఒక పార్టీ చేసిన ప్రయత్నాలను దేశ ప్రజలంతా చూశారు. మనం ఇలా ఉండటానికి అంబేద్కరే కారణం. గత దశాబ్దకాలంగా ఆయన ఆశయాన్ని నెరవేర్చేందుకు మా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేయడం, స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన వంటి ప్రధాన కార్యక్రమాలు ప్రతిఒక్కరికీ ఉపయోగపడ్డాయి. అంబేద్కర్‌తో అనుబంధం ఉన్న ఐదు ప్రసిద్ధ ప్రదేశాలైన పంచతీర్థాన్ని అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వమే కృషి చేసింది. దశాబ్దాలుగా చైత్య భూమికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న భూ సమస్యను మా ప్రభుత్వమే పరిష్కరించింది. నేను అక్కడ ప్రార్థనకు వెళ్లాను. అంబేద్కర్ తన చివరి ఏడాదిలో గడిపిన ఢిల్లీలోని 26 అలీపూర్ రోడ్డును మేము అభివృద్ధి చేశాం. లండన్ లో ఆయన నివసించిన ఇంటిని మా ప్రభుత్వమే కొనుగోలు చేసింది. ఆయన్ను సంపూర్ణంగా గౌరవిస్తుంది మేమే. పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా మాట్లాడి కాంగ్రెస్ చీకటి చరిత్రను బయటపెట్టారు. ఆయన మాట్లాడిన వాస్తవాలను చూసి వారు సైతం ఉలిక్కిపడటంతో పాటు ఆశ్చర్యపోయారు. అందుకే ఇప్పుడు వారు నాటకాలాడుతున్నారు. కానీ, ప్రజలకు నిజం తెలుసు' అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటులో షా (%నూఎత్ రాష్ట్రుష్ట్ర%)మాట్లాడిన వీడియోను ఆయన పంచుకున్నారు. . కాంగ్రెస్ నేతలు వ్యాప్తి చేసే అబద్ధాలు వారి పరిపాలనలోని ఆకృత్యాలను దాచగలవని భావిస్తున్నారని, అందుకే ప్రజలు వారిని తీవ్రంగా తప్పుపడుతున్నారని ఎద్దేవా చేశారు. "గత దశాబ్ద కాలంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి విముక్తి చేశాం. అలాగే ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేశాం. స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఉజ్వల యోజన వంటి కార్యక్రమాలను గత పదేళ్లలో చేపట్టాం. పేద, అట్టడుగు వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాం. అంబేద్కర్తో అనుబంధం ఉన్న ఐదు ప్రసిద్ధ ప్రదేశాలైన పంచతీర్థాన్ని అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేసింది. దశాబ్దాలుగా చైత్ర భూమికి సంబంధించిన సమస్య పెండింగ్లో ఉంది. మా ప్రభుత్వం సమస్యను పరిష్కరించింది. అంతేకాదు నేను స్వయంగా అక్కడ ప్రార్థనకు వెళ్లాను. " అని ప్రధాని మోదీ ఎక్స్లో పోస్టు చేశారు.రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా మాట్లాడిన అమిత్ షా అంబేద్కర్ ను ఉద్దేశిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. దీనిపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. షా దళితులను అవమానించారంటూ కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు ఆరోపించారు. బుధవారం పార్లమెంటు ఆవరణలో అంబేద్కర్ ఫొటో పట్టుకొని నిరసన తెలిపారు. ఆయన హెూంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.

'అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరిస్తోంది'

బాబా సాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరిస్తోందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాజ్యసభలో అమిత్ షా ప్రసంగంలోని చిన్న క్లిప్ ను పట్టుకుని కాంగ్రెస్ దాన్ని వక్రీకరిస్తోందని, అది చాలా తప్పని విమర్శించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బతికున్నప్పుడు కాంగ్రెస్ ఆయనను అవమానించిందని షా స్పష్టంగా చెప్పారని గుర్తు చేసుకున్నారు. తమ పాపాలను కడుక్కోవడానికి, రాజకీయ ప్రయోజనాల కోసం అంబేద్కర్ పేరును కాంగ్రెస్ పార్టీ వాడుకుంటోందని కిరణ్ రిజిజు మండిపడ్డారు. తమ ప్రభుత్వం అంబేద్కర్ను గౌరవిస్తోందని తెలిపారు. నెహ్రూ కేబినెట్ నుంచి అంబేద్కర్ ఎందుకు వైదొలగాల్సి వచ్చిందో కాంగ్రెస్ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ను రాజీనామా చేయాల్సిందిగా నెహ్రూ పట్టుపట్టారని ఆరోపించారు. అలాగే లోక్ సభ ఎన్నికల్లో అంబేద్కర్ను కాంగ్రెస్ ఓడించిందని విమర్శించారు.

# ఉల్ఫాకు ఆయుధాల అక్రమ రవాణా

- దోషులకు బంగ్లాలో ఊరట
- భారత్ వ్యతిరేక నిర్ణయాలపై సర్వత్రా ఆందోళన



ఢాకా: షేక్ హసీనా ప్రధానమంత్రిగా దిగిపోయిన దగ్గరి నుంచి భారత్-బంగ్లాదేశ్ సంబంధాలు మునుపటిమాదిరిగా లేవు. ఈ క్రమంలో భారత్ వ్యతిరేక నిర్ణయం ఒకటి వెలువడింది. ఉగ్రవాద సంస్థ ఉల్ఫా కు ఆయుధాల అక్రమ రవాణా కేసులో దోషులకు బంగ్లాదేశ్‌లోని హైకోర్టు ఊరటనిచ్చింది. ఆయుధాల అక్రమరవాణాకు యత్నించిన కేసులో ఉల్ఫా నేత పరేశ్ బారువాకు గతంలో విధించిన మరణశిక్షను జీవితఖైదుగా మార్చింది. అలాగే ఈ కేసులో మాజీ సహాయ మంత్రి, మరో ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటించింది.అస్సాంలో సాయుధ వేర్పాటువాద సంస్థగా పేరొందిన ఉల్ఫాకు 2004లో మొత్తం 10 ట్రక్కుల నిండా ఆయుధాలను అక్రమంగా తరలిస్తుండగా బంగ్లా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బారువా గైర్హాజరీలో జరిగిన విచారణలో అతడికి ఉరిశిక్ష పడింది. పరారీలో ఉన్న అతడు.. చైనా-మయన్మార్ సరిహద్దు ప్రాంతం నుంచి తన కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

ఉత్తరకొరియా సైనికుల ముఖాలను కాల్చేస్తోన్న రష్యా: జెలెన్ స్కీ

కొన్నినెలల క్రితం బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో హసీనా తన పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. ఆందోళనలు తీవ్రంగా ఉండటంతో ఆమె దేశం విడిచి, భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. ఆమె రాజీనామాతో బంగ్లాలో అవామీలీగ్ ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది.

ప్రస్తుతం అక్కడ హిందువులు, మైనార్టీలపై దాడులు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఓ ర్యాలీలో ఇస్కాన్ ప్రచారకర్త చిన్మయ్ కృష్ణదాస్ బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలతో పోలీసులు అరెస్టు చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. బంగ్లా వ్యతిరేక ప్రచారం జరుగుతుందంటూ భారత్‌కు చెందిన టీవీ ఛానళ్లను నిషేధించాలంటూ అక్కడి హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. చిరకాల మిత్ర దేశాల మధ్య ఈ వరుస పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

# 'అంబేడ్కర్‌ను అవమానిస్తే దేశం సహించదు'

- అమిత్ షాపై మండిపడ్డ విపక్షాలు

న్యూఢిల్లీ: డా.బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పార్లమెంటు ఆవరణలో విపక్ష పార్టీలు నిరసన చేపట్టాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా ఇండియా కూటమి ఎంపీలు ఇందులో పాల్గొని భాజపాపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు."భారత రాజ్యాంగ నిర్మాత, దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్. ఆయనను, ఆయన రూపొందిం చిన రాజ్యాంగాన్ని అవమానించడాన్ని దేశం సహించదు" అని రాహుల్ గాంధీ ఫేస బుక్‌లో పోస్టు చేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ స్పందిస్తూ.."అంబేద్కర్ పేరు ప్రస్తావించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తారు. కోట్లాది మంది దళితులు, అణగారిన వర్గాల ప్రజల ఆత్మగౌరవాలకు ప్రతీక" అని అన్నారు.

ఆ వ్యాఖ్యలు దారుణం - దీదీ

అంబేద్కర్ మార్గదర్శకత్వం, స్ఫూర్తిబాటలో నడిచే లక్షలాది మందికి అమిత్ షా వ్యాఖ్యలు అవమానకరమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో భాజపా ముసుగు వీడిపోయిందన్న దీదీ.. ప్రజాస్వా మ్య దేవాలయంలోనే అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడం దారుణమ న్నారు. ద్వేషంతో నిండిపోయిన పార్టీ నుంచి ఇంకేమి ఆశించగలమంటూ భాజపాపై తీవ్రంగా మండిపడ్డారు. ఇదే అంశంపై శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే స్పందిస్తూ.. భాజపా మిత్రపక్షాలు అమిత్ షా వ్యాఖ్యలతో ఏకీభవిస్తాయా? అని ప్రశ్నించారు. అంబేద్కర్ పేరును భాజపా, కాంగ్రెస్‌లు రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నాయని, ఆయన సేవలను గౌరవించడంలో విఫలమవుతూనే ఉన్నాయని బీఎస్పీ అధినేత్రి మాయావతి విమర్శలు గుప్పించారు.

అట్టుడికిన సభ..

అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండు చేస్తూ విపక్షాల నిరసనలతో రాజ్యసభ అట్టుడికింది. ఈ క్రమంలో సభ గురువారానికి వాయిదా పడింది. మరోవైపు కేంద్ర మంత్రి అమిత్ షాపై టీఎంసీ రాజ్యసభ ఎంపీ డెరెక్ ఓబ్రియన్ సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు.

అమిత్ షా రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్

రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ బుధవారం ఉదయం డిమాండ్ చేసింది. రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్పై చేసిన వ్యాఖ్యలకుగానూ అమిత్ షా బహిరంగంగా, పార్లమెంటులో క్షమాపణ చెప్పాలని కోరింది. రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీకి, ఆర్ఎస్ఎస్ కు రాజ్యాంగంపై ఉన్న ద్వేషానికి అద్దం పడుతున్నాయని ఆరోపించింది.

'బాబా సాహెబ్ను విమర్శిస్తే ఊరుకోం'

అమిత్ షా అంబేద్కర్, భారత రాజ్యాంగాన్ని అవమానించారని కాంగ్రెస్ అధ్య క్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఆయనకు మనుస్మృతి, ఆర్ఎస్ఎస్ భావ జాలం-బాబా సాహెబ్ అంబేద్కర్, ఆయన రచించిన రాజ్యాంగాన్ని గౌరవించ కూడదని నేర్పుతోందని ఆరోపించారు. అంబేద్కర్పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. "అంబేద్కర్ గురించి హెూం మంత్రి మాట్లాడుతున్నప్పుడు మేమంతా ఆపేందుకు ప్రయత్నించాం. అంబేద్కర్ పేరును 100సార్లు జపించే బదులు భగవంతుని నామాన్ని ఇన్నిసార్లు స్మరించి ఉంటే ఏడుసార్లు స్వర్గానికి వెళ్లి ఉండేవారమని అమిత్ షా అన్నారు. ఆ సమ యంలో నేను మాట్లాడేందుకు చేయి ఎత్తాను. కానీ మాట్లాడే అవకాశం ఇవ్వల ేదు. రాజ్యాంగంపై చర్చ జరుగుతున్నందున అందరం సహకరించాలని నిర్ణయిం చుకుని మౌనంగా కూర్చున్నాం. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను దూషిస్తే దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగుతాయి. అంబేద్కర్ను అవమానిస్తే విపక్షాలు ఊరుకోవు." అని ఖర్గే పార్లమెంట్ ఆవరణలో మీడియాతో వ్యాఖ్యానించారు.



'వారు అంబేద్కర్ను వ్యతిరేకిస్తారు'

మనుస్మృతిని విశ్వసించే వారే అంబేద్కర్ను వ్యతిరేకిస్తారని లోక్సభలో పక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మరోవైపు, అంబేద్కర్పై అమిత్ షా వ్యాఖ్యలు, అదానీ వివాదంపై చర్చించాలని పుట్టపడుతూ బుధవారం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల్లోని రాజ్భవన్ల ముట్టడి కార్యక్రమం చేపట్టింది కాంగ్రెస్.

'వారికి 240 నుంచి 40కి తగ్గిస్తారు'

అంబేద్కర్పై బీజేపీ నేతలు ఎలాంటి ఆలోచనలో ఉన్నారో దేశానికి అమిత్ షా చూపించారని కాంగ్రెస్ ఎంపీ డాంగీ తెలిపారు. అమిత్ షా అవమానించిన అణగారిన వర్గాలే వారి సీట్లను 240 నుంచి 40కి తగ్గిస్తాయని ఎద్దేవా చేశారు. అంబేద్కర్పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను పరిశీలిస్తే, ఆయన రాజ్యాంగబద్ధమైన పదివిలో ఉండే హక్కును కోల్పోయారని విమర్శించారు.

# ఐఎన్ఎస్ నిర్దేశక్ జాతికి అంకితం

- వేగవంతమైన ప్రయాణం ఈ నౌక సొంతం
- అత్యాధునిక హైడ్రో, ఓషనోగ్రాఫిక్ సర్వే పరికరాలతో నిర్దేశక్ రూపకల్పన
- జాతికి అంకితం చేసిన కేంద్రమంత్రి సంజయ్‌సేథ్




విశాఖపట్నం: ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌకను కేంద్రమంత్రి సంజయ్‌సేథ్ జాతికి అంకితం చేశారు. విశాఖ నావల్ డాక్‌యార్డ్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి నౌకను జాతికి అంకితం చేశారు. అత్యాధునిక హైడ్రో, ఓషనోగ్రాఫిక్ సర్వే పరికరాలతో నిర్దేశక్‌ను రూపొందించారు. 18 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణించగల సామర్థ్యం ఐఎన్ఎస్ నిర్దేశక్ సొంతమని రక్షణశాఖ వర్గాలు తెలిపాయి.రెండు ఇంజన్లతో రూపకల్పన: కాగా సముద్ర జలాల్లో హైడ్రో గ్రాఫిక్ సర్వేలకు అనువుగా నిర్దేశక్ నౌకను రూపొందించారు. దీనిని నేడు జాతికి అంకితం చేశారు. రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ విశాఖ నావెల్ డాక్ యార్డ్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని దీనిని జాతికి అంకితమిచ్చారు. కోల్‌కతాలోని జీఆర్ఎస్ఈలో దేశీయంగా 80 శాతం పరికరాలతో ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక నిర్మాణం జరిగింది. 110 మీటర్ల పొడవు, 3,800 టన్నుల బరువైన ఈ నౌకను రెండు ఇంజన్లతో రూపకల్పన చేశారు. అత్యాధునిక హైడ్రో గ్రాఫిక్, సముద్ర అధ్యయనం కోసం నిర్దేశక్ను తీర్చి దిద్దారు.18 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణించగల సామర్థ్యం: హైడ్రోగ్రాఫిక్ సర్వేలకు సంబంధించిన రెండో నౌక ఐఎన్ఎస్ నిర్దేశక్. గతంలో 32 ఏళ్ల పాటు భారత నౌకాదళంలో సేవలందించి, 2014వ సంవత్సరంలో వీడ్కోలు తీసుకున్న నిర్దేశక్ స్థానంలో దీనిని రూపొందించారు. 25 రోజుల పాటు నిరంతరాయంగా 18 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణించడం ఈనౌక ప్రత్యేకతలతో ఒకటి. హిందూ మహా సముద్ర ప్రాంతంలో భారత్ అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించడం కోసం హైడ్రోగ్రాఫిక్ సర్వేలను చేపడుతుంది. ఇటీవల నిర్దేశక్ నౌకకు కోల్‌కతాలో సీట్రయల్స్ సైతం విజయవంతంగా ముగించి బుధవారం జాతికి అంకితం చేశారు. భారత్తో స్నేహపూర్వకంగా ఉన్న ఇతర దేశాల నౌకాదళాలతో సైతం అవసరమైన మేరకు సమాచారం పంచుకుంటుంది. భారత నౌకాదళంలో ఐఎన్ఎస్ సంధాయక్ తర్వాత ఈ నిర్దేశక్ నౌక హైడ్రో గ్రాఫిక్ సర్వే సమాచారం కోసం వినియోగంలోకి వచ్చిన రెండోది. ఫిబ్రవరి 3వ తేదీన ఐఎన్ఎస్ సంధాయక్ని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అంకితం ఇచ్చారు.

# నా వ్యాఖ్యల్ని వక్రీకరించారు

- కాంగ్రెస్ పార్టీయే అంబేడ్కర్ వ్యతిరేకి
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మండిపాటు



ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌కు వ్యతిరేకమని, రాజ్యసభలో నిన్న తాను చేసిన వ్యాఖ్యల్ని వక్రీకరించిందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. కాంగ్రెస్ దేశంలో అవాస్తవాలను వ్యాప్తిచేస్తోందని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించదంటూ కాంగ్రెస్ సహా పలు విపక్షాలు మండిపడుతున్న వేళ అమిత్ షా ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిన తీరును ఖండిస్తున్నట్లు చెప్పారు.

'అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించదు' - అమిత్ షాపై మండిపడ్డ విపక్షాలు

'కాంగ్రెస్ అంబేద్కర్ వ్యతిరేకి, రిజర్వేషన్ల వ్యతిరేకి, రాజ్యాంగ వ్యతిరేక పార్టీ. కాంగ్రెస్ ఏనాడూ అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించలేదు. భాజపా ప్రభుత్వం అంబేద్కర్‌ను ఎంతో గౌరవించింది. కాంగ్రెస్ పార్టీ నా వ్యాఖ్యల్నివక్రీకరించింది. నేను ఎన్నడూ అంబేద్కర్‌ని అవమానించని పార్టీ నుంచి వచ్చా. ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టంగా ఉన్న నా ప్రసంగం రాజ్యసభ రికార్డుల్లో ఉంది. కలలో కూడా అంబేద్కర్ ఆలోచలను అవమానించలేని పార్టీ, సిద్ధాంతం నుంచి వచ్చా. రాజ్యసభలో నా పూర్తి ప్రసంగాన్ని మీడియా ప్రజలకు చూపించాలి. నేను రాజీనామా చేస్తే ఖర్గే జీ సంతోషపడతారంటే.. అలాగే చేస్తాను. కానీ మరో 15 ఏళ్లు వారు ప్రతిపక్షంలోనే ఉండాలి. నా రాజీనామా దాన్ని మార్చలేదు" అన్నారు. తన వ్యాఖ్యల్ని వక్రీకరించిన కాంగ్రెస్‌పై చట్టపరంగా ముందుకెళ్తానని తెలిపారు.

# జేపీసీకి జమిలి కమిటీలో ప్రియాంక గాంధీ



ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు వీలుగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జమిలి ఎన్నికల రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రతిపక్షాల డిమాండ్‌తో ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) పంపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లును పరిశీలించే జేపీసీ నామినీ జాబితాలో కాంగ్రెస్ తరఫున ఆ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ పేరు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ఆమెతో పాటు కాంగ్రెస్ నుంచి మనీశ్ తివారీ, రణ్‌దీప్ సూర్జేవాలా, సుఖ్‌దేవ్ భగత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ కమిటీలో సభ్యులుగా కల్యాణ్ బెనర్జీ, సాకేత్ గోఖలేల పేర్లను తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ కూడా జేపీసీకి ఇద్దరి పేర్లను ప్రతిపాదించినట్లు సమాచారం. లోక్‌సభ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ సభ్యుడు సాకేత్ గోఖలే పేర్లను జేపీసీకి పంపనున్నట్లు టీఎంసీ వర్గాలు తెలిపాయి. శివసేనకు చెంది శ్రీకాంత్ శిందే, జేడీయూ నుంచి సంజయ్ ఝా, డీఎంకే తరఫున టీఎం సెల్వగణపతి, పీ విల్సన్ ఉన్నారు.బిల్లుపై అధ్యయనం చేయడానికి కమిటీలో 31మంది ఎంపీలు ఉంటారని, అందులో లోక్సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10మంది ఉండనున్నట్లు సమాచారం. విపక్షాల తీవ్ర వ్యతిరేకత మధ్య లోక్‌సభ, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే రెండు బిల్లులను కేంద్రం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వాటిని జేపీసీకి పంపాలంటే ముందు లోక్‌సభ తీర్మానం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత జేపీసీని స్పీకర్ ఏర్పాటు చేస్తారు. మంగళవారం జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది. ఈ బిల్లుపై ఎన్డీఏ మిత్ర పక్షాలు పూర్తి మద్దతును ప్రకటించాయి. కానీ కాంగ్రెస్ సహా విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయిలో చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు.

# టెర్రరిస్ట్ అంత్యక్రియలకు రాచ మర్యాదలా?

- ఉగ్రవాది ఎస్ఏ బాషా అంత్యక్రియలపై రచ్చ
- కోయంబత్తూర్ పేలుళ్లలో ప్రధాన సూత్రధారి ఎస్ఏ బాషా
- అంత్యక్రియల ఊరేగింపుకు అనుమతి
- డీఎంకే ప్రభుత్వంపై బీజేపీ ఫైర్..

చెన్నై: ఉగ్రవాది ఎస్ఏ బాషా అంత్యక్రియల ఉరేగింపుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిం చడంపై తమిళనాడు ప్రభుత్వం, ఇండియా కూటమిపై బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టిం ది. డీఎంకే పార్టీపై బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పునావాలా బుధవారం మండ పడ్డారు.అల్-ఉమ్మర్ సంస్థ వ్యవస్థాపకుడు బాషా పెరోల్‌పై బయటకు వచ్చిన సమ యంలో అనారోగ్యంతో మరణించారు. 1998 కోయంబత్తూర్ వరస పేలుళ్ల ఘటన లో బాషా మాస్టర్ మైండ్‌గా ఉన్నాడు. ఈ కేసులో శిక్ష అనుభవిస్తున్నాడు." తమిళ నాడు ఘటన షాకింగ్‌కి గురిచేస్తోంది. 1998 కోయంబత్తూర్ వరస పేలుళ్ల సూత్ర ధారి 58 మంది భారతీయులను హత్య చేసి, 231 మందిని గాయపరిచిన వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం "అమరవీరుడి" హెూదాను ఇచ్చింది. నమాజ్ ఇ జనాజా ఒక టెర్రరిస్టుకు అనుమతించబడింది. అతడిని ప్రశంసిస్తూ నినాదాలు చేస్తుంటే పోలీసులు భద్రత క ల్పించారు" అని పూనావాలా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇండియా కూటమి "జాతీ య భద్రత" కన్నా "ఓటు బ్యాంక్ భద్రత"కు ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. అఫ్జల్ గురుని ప్రశంసించడం నుంచి ఇప్పుడు బాషా వరకు, సిమీ రక్షించడం నుంచి పీఎఫ్ఐ వరకు ఇండియా కూటమి ప్రేమ కురిపిస్తోందని పూనావాలా అన్నారు.

# చనిపోయిన భర్త ఆస్తిలో వాటా ఇవ్వాల్సిందే

- మహిళ మళ్లీ పెళ్లి చేసుకున్నా తప్పదు
- మద్రాసు హైకోర్టు సంచలన తీర్పు

చెన్నై: భర్త మరణించిన తర్వాత మళ్లీ పెళ్లి చేసుకున్న మహిళకు చనిపోయిన తన భాగస్వామి ఆస్తిలో వాటా ఉంటుందని మద్రాసు హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ వివాహ చట్టం కింద మరణించిన తన భర్త ఆస్తిని వారసత్వంగా పొందకుండా నిరాకరించే నిబంధనేదీ లేదని ఓ కేసు విషయంలో వ్యాఖ్యానించింది.

**అసలేం జరిగిందంటే?**

తమిళనాడులోని సేలం ప్రాంతానికి చెందిన మల్లిక అనే మహిళ భర్త చిన్నయ్యన్ కొంత కాలం క్రితం మరణించారు. ఆ తర్వాత ఆమె మళ్లీ పెళ్లి చేసుకున్నారు. అయితే ఆమెకు చనిపోయిన తన భర్త ఆస్తిలో వాటా ఇచ్చేందుకు చిన్నయ్యన్ కుటుంబసభ్యులు నిరాకరించారు. ఆ విషయంలో మల్లిక సేలం జిల్లా కోర్టును ఆశ్రయించారు. అక్కడ ఆమెకు నిరాశ ఎదురైంది. దివంగత భర్త ఆస్తిని వారసత్వంగా పొందకుండా నిరోధించడానికి ఆమె పునర్వివాహం ఒక కారణమని పేర్కొంది జిల్లా కోర్టు.ఆ తర్వాత దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు మల్లిక. విచారణకు స్వీకరించిన హైకోర్టు, దిగువ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. హిందూ వివాహ చట్టం- మహిళ పునర్వివాహం చేసుకున్నా,




మరణించిన ఆమె భర్త ఆస్తిని వారసత్వంగా పొందే హక్కును కల్పిస్తుందని తెలిపింది. మళ్లీ వివాహం చేసుకున్నారనే సాకుతో ఆస్తిని వారసత్వంగా పొందకుండా నిరాకరించే నిబంధన ఏదీ లేదని కోర్టు చెప్పింది. అలాంటి నిబంధన 2005లో రద్దు అయిందని గుర్తు చేసింది. వారసత్వంలో సమానత్వం పాటించాలనే సూత్రాన్ని హైకోర్టు సమర్థించింది. ఆస్తి విషయంలో మహిళలకు సమాన హక్కులు ఉంటాయని గుర్తు చేసింది.

# ముంబైలో భారీ ప్రమాదం

- సముద్రంలో ఫెర్రీని ఢీకొట్టిన స్పీడ్ బోటు
- పలువురు పర్యాటకుల గల్లంతు!



దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా సమీపంలోని సముద్రంలో ప్రయాణికులతో నిండిన పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో బోటులో ఉన్న ప్రయాణికులంతా నీటిలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు మరో బోటులో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో బోటులో 60 మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఎంతమంది ఉన్నారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం వారిని రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే కొంత మందిని రక్షించారు. ఒకరు మృతి చెందినట్లు సమాచారం. ముంబై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ పడవ గేట్‌వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా వైపు వెళుతోంది.బుధవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆ సమయంలో అస్పష్టమైన వాతావరణం కారణంగా, పెద్ద సంఖ్యలో పర్యాటకులు గేట్‌వే ఆఫ్ ఇండియాకు చేరుకున్నారు. వీరిలో చాలా మంది బోటింగ్‌కు కూడా సముద్రంలోకి వెళ్లారు. కొందరు పర్యాటకులు స్పీడ్ బోటులో ఎలిఫెంటా వైపు వెళ్తున్నారని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. వారి పడవ ఒడ్డు నుంచి 50 మీటర్ల లోపలికి వెళ్లగానే ఒక్కసారిగా ఏదో జరిగి మునిగిపోవడం ప్రారంభించింది. యాదృచ్ఛికంగా, ఒక పెద్ద పడవ అక్కడికి చేరుకుంది. మునిగిపోతున్న పడవ నుండి కొంతమంది ప్రయాణికులను పెద్ద పడవలోకి తీసుకువెళ్లారు.ముంబై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సమాచారం అందుకున్న వెంటనే, అనేక ఇతర బోట్లతో సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రమాదంలో ఒకరి మృతి చెందగా, 21 మందిని కోస్ట్‌గార్డ్ రక్షించింది. మిగిలి ప్రయాణీకులను రక్షించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ప్రమాద సమయంలో పడవలో 66 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, బోటులో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు అధికారులు గల్లంతైన వారి ఆచూకీ కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం డైవర్ల బృందాన్ని సముద్రంలోకి దింపారు.

# రాష్ట్రంలో హుక్కా నిషేధం

● పార్టీల పేరుతో అశ్లీలతకు పాల్పడితే చట్టపరంగా చర్యలు ● శాసనమండలిలో మంత్రి పొన్నం స్పష్టం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కుక్క నిషేధిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం శాసన మండలి లో డ్రగ్స్, హుక్కా సెంటర్లు తదితర వాటిపై ఎమ్మెల్సీలు బలమూరి వెంకట్, ఎంఎస్ ప్రభాకర్ రావు లు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానాలు ఇచ్చారు. హుక్కా సెంటర్లను నిషేధిస్తూ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందనీ, సితు పిపి సెంట్రల్ యాక్ట్ పై ఇప్పటికే ప్రెసిడెన్షియల్ కి పంపించడం జరిగిందనీ,12 హుక్కా పార్లల్ లు హైకోర్టు అనుమతి తీసుకొని నడువుతున్నాయనీ సభలో తెలిపారు.
రాజకీయ ,సినీ ప్రముఖులు ఎవరు చట్టం నుండి వదిలేదు లేదనీ, నార్సింగి ఫిల్మ్ యాక్టర్ కి సంబంధించిన కేసు నడుస్తుందనీ మంత్రి సభ దృష్టికి తీసుకువచ్చారు. గచ్చిబౌలి లో కొకైన్ కి సంబంధించిన కేసు నడుస్తుందన్నారు. మొకిలా లో కొకైన్ కి సంబంధించిన కేసు నడుస్తుందనీ, ఫాం హౌజ్ లలో పార్టీలు చేయకున్నప్పుడు అనుమతి తీసుకోవాలనీ సూచించారు.తెలంగాణ లో మద్యపాన నిషేధం లేదు.. పార్టీలలో మద్యం అనుమతి తీసుకొని డిడి చెల్లించి పార్టీలు చేసుకోవాలన్నారు. పార్టీల పేరుతో డ్రగ్స్ అశ్లీలత ఉంటే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటాం
కాలేజి లు పాఠశాలల పై నిరంతర నిఘా ఉంచాం, పలు కాలేజీలకు నోటీసులు జారి చేశాం డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.
పలు పాఠశాలల్లో కేసులు నమోదు చేశాం. పబ్ లలో డ్రగ్స్ గంజాయి దొరికితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. డ్రగ్స్ పై కుటుంబాలు నాశనం అవుతున్నాయన్నారు. గత 10 సంవత్సరాలుగా పాలించిన వారు డ్రగ్స్ లై ఉక్కుపాదం మోపితే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు. గ్రామాల్లో కూడా డ్రగ్స్ పాకుతుంది. ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నాం అని అన్నారు. సినీ ప్రముఖులు ,రాజకీయ నాయకులు డ్రగ్స్ ఇతర కేసుల్లో ఎంత పెద్దవారు ఉన్న వదిలేది లేదన్నారు.

# విజయవాడ హైదరాబాద్ రోడ్డును విస్తరిస్తాం

## అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కామెంట్స్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కరీంనగర్ – కామారెడ్డి – ఎల్లారెడ్డి రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చేందు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఏమైనా పంపించిందా..? అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు సూత్రప్రాయ ఆమోదాన్నిచ్చిందా.. ? ఇందుకు సంబంధించిన వివరాలు ఏమిటి ? అంటూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అడిగిన ప్రశ్నకు సమాధానం మంత్రి సమాధానం ఇచ్చారు. 165 కి.మీ. పొడవు గల ఈ రహదారిని 17.05.2016 న కేంద్ర జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని సభకు తెలిపిన మంత్రి. గత ప్రభుత్వం సకాలంలో డీపీఆర్ ను సమర్పించనందున 28.07.2020న పనిని రద్దు చేసిందని మంత్రి తెలిపారు.
జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా గుర్తించాలని 10.12.2023 రోజున, 16.01.2024 రోజున మరియు 24.06.2024 రోజున కేంద్ర జాతీయ రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారులశాఖ విన్నవించినట్టు సభకు మంత్రి వివరించారు. ప్రస్తుతం ఈ రోడ్డును రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో గుంతలు లేని రోడ్లుగా మెయింటెన్ చేస్తున్నాం. కొన్ని ప్రమాదకరమైన మలువులు ఉన్నాయని గుర్తించి వాటిని ప్రమాదరహితంగా మార్చేందుకు 47 లక్షల రూపాయలు మంజూరీ చేయడం జరిగింది. పనులు నడుస్తున్నాయని సభకు తెలిపిన మంత్రి. మన రాష్ట్రంలో 13,282 కోట్ల రూపాయలతో 1116 కిలోమీటర్ల పొడవైన 43 రోడ్డు పనులు జరుగుతున్నాయనీ, 5,413 కోట్ల రూపాయలతో 312 కిలోమీటర్ల పొడవు కలిగిన 9 రోడ్డు పనుల టెండర్ దశలో ఉన్నాయన్నారు. 2024–25 సంవత్సరమునకు గాను, 3,272 కోట్ల వ్యయంతో 176 కిలోమీటర్ల 16 రోడ్డు పనులు కొత్తగా మంజూరీ అయ్యాయని సభకు తెలిపారు. సభను అడ్డుకున్న బీఆర్ఎస్ వైఖరి పై సీరియస్ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.అయత చండీ యాగం, కేసిఆర్ పూజల మీద పెట్టిన శ్రద్ధ రాష్ట్ర రోడ్లపై పెట్టుంటే రోడ్లు బావుండేవని మంత్రి సురకలు అందించారు.10 ఏళ్ళు ఫార్మ్ హౌజులకు రోడ్లు వేసుకొని ప్రజల రోడ్లను మరిచిపోయారు. కమిషన్లు తీసుకొని కూలిపోయే కాళేశ్వరం కట్టారనీ, 7 ఏళ్ళు అయిన ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి చేయలేదు.. ఔటర్ రింగ్ రోడ్డు ప్రైవేట్ కంపెనీ కి ఇచ్చి కమిషన్ లు తీసుకున్నారు. హైదరాబాద్–విజయవాడ హైవే విస్తరణ చేస్తున్నాము. మన్నెగూడ పనులు జరగడం లేదని సభను తప్పుదారి



పట్టించేలా వ్యవహరించిన బీఆర్ఎస్ వైకరిని ప్రజలు గమనిస్తున్నారు. మన్నెగూడ ఫోటోలు ఇవిగో.. సబితా ఇంద్రారెడ్డి తెలుసుకొని మాట్లాడితే బావుండేది.1300 కోట్లు చెల్లించినమని సభకు తప్పుడు సమాచారం ఇచ్చి సారీ, 130 కోట్లు విడుదల చేశామని సారీ చెప్పిన సబితా ఇంద్రారెడ్డి, ఫారెస్ట్ ఇబ్బందులు ఉన్న దగ్గర మినహా మిగతా అన్ని చోట్లా పనులు జరుగుతున్నాయి.. 7 మిషన్లు నిరంతరాయంగా పనులు చేస్తున్నాయని, అందుకు సంబంధించిన ఫోటోలను బీఆర్ఎస్ సభ్యులు చూడాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ సభ్యులు నిరసనల పేరిట అందరికి బేడీ లు వేసుకున్నారు కానీ.. అసలైన ఇద్దరు ఎమ్మెల్యేలు బేడీ లు వేసుకోలేదని మంత్రి వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్ష నేత రాకుండా ఈ పిల్లలతో రాజకీయాలెందనీ, మేం ప్రజల కోసం రోడ్లు వేస్తున్నాం. రాష్ట్ర ప్రగతి కోసం రాష్ట్ర రహదారులను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.

### సినిమా పరిశ్రమకు అన్నివిధాలుగా

## అండగా ఉంటాం

### దిల్ రాజ్ పదవి ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ గా వి. వెంకట రమణ రెడ్డి అలియాస్ దిల్ రాజు బుధవారం ఉదయం పదవీ భాద్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్.డీ.సి కార్యాలయంలో నేడు ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దిల్ రాజ్ ను అభినందించారు. తెలంగాణా లో ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇండస్ట్రీ కి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడంలో దిల్ రాజు సేవలు ఎంతగానో ఉపయోగపడతాయాని ఈ సందర్భంగామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.
ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణా లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని కృషి చేస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నేతలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విందు..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం కాంగ్రెస్ నేతలకు తాజ్ దక్కన్ హోటల్లో విందు ఇస్తున్నారు. ఆయన టీపీసీసీ చీఫ్గా బాధ్యతలు చేపట్టి 100 రోజులు దాటిన సందర్భంగా డిన్నర్ పార్టీ ఇచ్చారు. టీపీసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టి 100 రోజులు దాటిన సందర్భంగా డిన్నర్ పార్టీ ఇస్తున్నారు. ఈ విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు హాజరుకానున్నారు. అలాగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.కాగా బుధవారం టీపీసీసీ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు పాల్గొంటారు. అదానీ, మణిపూర్ అంశాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ మౌనంపై దేశవ్యాప్త నిరసనలకు ఏఐసీసీ పిలుపిచ్చింది. ఈరోజు ఉదయం 11 గంటలకు ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తారు. నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద భారీ జన సమీకరణకు కాంగ్రెస్ కసరత్తు చేసింది. ఇందిరా గాంధీ విగ్రహం నుండి రాజ్భవన్కు ర్యాలీగా కాంగ్రెస్ నేతలు వెళ్లనున్నారు. ప్రదర్శన కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అమెరికాలో గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలు దేశవ్యాపార, ఆర్థిక రంగాన్ని, పరువును దెబ్బతీసాయని కాంగ్రెస్ విమర్శించింది. అవినీతి, మోసం, మనీ లాండరింగ్, మార్కెట్ మానిప్యులేషన్ లాంటి అంశాలలో అదానీ దేశ ప్రతిష్టను దెబ్బ తీసారని కాంగ్రెస్ ఆరోపించింది. మణిపూర్లో వరసగా జరిగిన అల్లర్లు, విధ్వంసాలపై ప్రధాని మోదీ స్పందించకపోవడంపై కాంగ్రెస్ నిరసన కార్యక్రమానికి పిలుపిచ్చింది. గౌతమ్ అదానీ ఆర్థికంగా అవకతవకలకు పాల్పడి దేశ ప్రతిష్టను దెబ్బతీయడం, మణిపూర్లో అల్లర్లు జరిగినా ప్రధాని మోదీ ఇప్పటి దాకా ఆ రాష్ట్రాన్ని సందర్శించకపోవడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో బుధవారం చలో రాజ్భవన్ కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ పిలువు మేరకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్గౌడ్ ఆధ్వర్యంలో జరిగే ఈ చలో రాజ్భవన్ కార్యక్రమంలో సీఎం రేవంతడ్డి, మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు పాల్గొననున్నారు. కాగా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతలకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్గౌడ్ పిలువునిచ్చారు. ఆ ఎన్నికల్లో మెజారిటీ డివిజన్లు గెలవడమే లక్ష్యంగా పెట్టుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

## బకాయిలు చెల్లించండి

● ప్రైవేట్ మెడికల్ కళాశాలల యాజమాన్యాలు
● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో ప్రైవేట్ మెడికల్ నర్సింగ్ కళాశాలల యజమాన్యాల యూనియన్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పెండింగ్ స్కాలర్షిప్, బకాయిల గురించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో మెడికల్ కళాశాలల యజమాన్యాలు చర్చించారు. గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని కళాశాలల యజమాన్యాలు కోరారు. పెండింగ్ స్కాలర్షిప్ బకాయిల చెల్లింపుల ప్రక్రియ త్వరలోనే ప్రారంభిస్తాం అని అన్నారు. గత ప్రభుత్వం బకాయిలను చెల్లించకుండా చేసిన నిర్లక్ష్యం వల్ల ప్రజా ప్రభుత్వం పై భారం పడుతున్నదనీ,గత ప్రభుత్వంలో ఉన్న పెండింగ్ బకాయిలు చెల్లింపు ప్రక్రియ మొదలుపెట్టి వ్యవస్థను స్ట్రీమ్ లైన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.

# అసెంబ్లీలో భూభారతి -2024 ఆర్వోఆర్ చట్టం

● ప్రవేశపెట్టిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ : తెలంగాణలో సామాన్యుల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 ఆర్వోఆర్ –భూభారతి చట్టాన్ని రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. బుధవారం శాసనసభలో మంత్రి భూభారతి బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటువంటి అద్భుతచట్టాన్ని ప్రవేశపెట్టే అవకాశం తనకు లభించడం మరచిపోలేని విషయమని అన్నారు. 1971లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు ఉపయోగపడిందని, ముఖ్యంగా రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏడేళ్ల పాటు కూడా ప్రజోపయోగంగా ఉపయుక్తమయ్యిందని తెలిపారు. తర్వాత అర్ధరాత్రి నాలుగు గోడల నడుమ రూపొందిన ధరణి చట్టం వలన సమస్యలు పరిష్కారం కాకపోగా లక్షలాది సమస్యలను తెచ్చిపెట్టిందని చెప్పారు. కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్నట్లు ధరణి పోర్టల్తో లెక్కలేనన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. లోక్సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, నాటి ప్రతిపక్షనేత , నేటి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి , నేటి ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క తమ పాదయాత్రల సందర్భంగా ధరణిని అరేబియా సముద్రంలో కలుపుతామని ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆమేరకు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, ఒక్క గుంట భూమి ఉన్న వారు కూడా తమను నమ్మారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకుగాను ఆర్వోఆర్ 2020ను పూర్తిగా ప్రక్షాళన చేసి భూభారతిని రూపొందించామని చెప్పారు. తాము ఆగస్టు 2న ముసాయిదాను ప్రవేశపెట్టడమేగాక ప్రత్యేకంగా 40 రోజుల పాటు వెబ్ సైట్లో పెట్టి ప్రజాప్రతినిధులు,కవులు , మేధావులు, విశ్రాంత అధికారుల సలహాలు సూచనలు స్వీకరించి కొత్త చట్టానికి రూపకల్పన చేశామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు 7 పేజీలు, వినోద్రావు 5 పేజీల సలహాలు . సూచనలు చేశారని వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. 33 జిల్లాలలో ఒక్కోరోజు ప్రత్యేక చర్చావేదికలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు. 18 రాష్ట్రాలలోని ఆర్వోఆర్లను అధ్యయనం చేసి , ఉత్తమ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని భూభారతిలో పొందుపరిచామని మంత్రి తెలిపారు.
ధరణ కారణంగా ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, లికేసముద్రం మండలంలి నారాయణపురంలో కె. రవి అనే ఎంపీటీసీ సభ్యులు భూ సమస్యలను బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలందరి దృష్టికి తీసుకువెళ్లారని , ఏళ్ల తరబడి పరిష్కారం కాలేదని చెప్పారు. అంతేగాక సర్వేనెంబర్లు 149,150, 154,156, 168 తదతరాల్లోని 1398 ఎకరాల భూమి తరతరాలుగా అక్కడి గిరిజనుల సాగుబడిలో ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ధరణి – 2020 ఆర్వోఆర్ చట్టం వచ్చాక వారి హక్కులకు భంగం వాటిల్లేలా సదరు భూములు అటవీ భూములని తేల్చిచెప్పారని దీంతో గిరిజనులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని మంత్రి వివరించారు. గత ప్రభుత్వ హయాంలో 4 నెలల పాటు రిజిస్ట్రేషన్లు ఆపివేశారని, దీంతో భూములు అమ్ముకొని కుటుంబంలో పెళ్లిళ్లు, చదువుల కోసం ఖర్చుచేద్దామనుకొనే సామాన్య రైతులకు తీవ్ర అసౌకర్యం కలిగిందని మంత్రి పొంగులేటి వివరించారు. భూభారతి బిల్లుకు సంబంధించి 22–23 సార్లు అభిప్రాయాలు తీసుకున్నామని, అందువల్లే బిల్లు ప్రవేశపెట్టడంలో. జాప్యం జరిగిందని మంత్రి పొంగులేటి చెప్పారు. ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా బిల్లు తయారుచేసేందుకు కృషి చేశామని, సాదాసీదా బిల్లును ప్రజలపై రుద్దే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని మంత్రి స్పష్టం చేశారు.
భూమి చుట్టూ మనిషి జీవితం ముడిపడి ఉంటుంది. తరతరాలుగా మనిషి జీవితానికి, భూమికి విడదీయరాని అనుబంధం ఉంది. భూమి పేదరికాన్ని దూరం చేస్తుంది. ఆత్మగౌరవంతో బతికే అవకాశాన్ని ఇస్తుంది. కష్టానికి తగిన ప్రతిఫలాన్ని ఇస్తుంది. గ్రామాల్లో భూమే ప్రధాన జీవనాధారం. భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలది. కానీ గత ప్రభుత్వం దీన్ని విస్మరించింది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1971లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్టం 49 ఏండ్లు విజయవంతంగా అమలైంది. ప్రజల అవసరాలే లక్ష్యంగా అసైన్డ్ లాండ్స్ మొదలు అనేక విధాన నిర్ణయాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. కాంగ్రెస్ అంటేనే ప్రజలకు ఒక భద్రత, భరోసా. అందుకే ఇప్పటికీ ఇందిరమ్మను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటున్నారు. కానీ వేలాది పుస్తకాలు చదివిన మేధావి 2020 ఆర్వోఆర్ చట్టం ద్వారా తీసుకొచ్చిన ధరణి పోర్టల్తో మూడేండ్లలోనే లక్షలాది కొత్త సమస్యలు తలెత్తాయి. ఉన్న నాలికకు మందేస్తే కొండ నాలుక ఊడినట్లు ధరణి పరిస్థితి తయారైంది. రెవెన్యూ అధికారుల స్థాయిలో పరిష్కారం కావాల్సినవి కోర్టుల దాకా వెళ్ళాల్సి వచ్చింది. నాలుగు గోడల మధ్య కూర్చుని వారికి అనుకూలంగా ఉండేలా ధరణిని అప్పటి పాలకులు బలవంతంగా మన నెత్తిమీద రుద్దారు.ధరణి మానవ సంబంధాలను సైతం దెబ్బతీసింది. మనుషుల మధ్య దూరాన్ని పెంచింది. భూ యజమానికి తెలియకుండానే చేతులు దాటిపోయేలా చేసింది. కాళ్ళకింద నేల కదిలిపోయినా పేదలు వారి ఆవేదనను చెప్పుకోడానికీ మార్గం లేకుండా చేసింది. అందుకే మా నాయకుడు రాహుల్గాంధీ గారు ఎన్నికల సమయంలో ధరణిని అరేబియా మహా సముద్రంలో వేస్తామని హామీ ఇచ్చారు. మా హామీని తెలంగాణ ప్రజలు విశ్వసించి అధికారాన్ని అప్పగించారు.
దానికి అనుగుణంగా మా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిగారి నాయకత్వంలో మా సహచర ప్రజా ప్రతినిధుల సమక్షంలో ధరణిని బంగాళాఖాతంలో కలిపి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాం. అనేకసార్లు వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి రెవెన్యూ చట్టాలను ఈ కమిటీ అధ్యయనం చేసింది.
ఆనాటి దొరలు గడీల్లో కూర్చుని తయారు చేసిన 2020 చట్టాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రజలు కోరుకున్న విధంగా తెలంగాణ భూభారతి డ్రాఫ్టు బిల్లును ఇదే అసెంబ్లీలో ఆగస్టు 2న ప్రవేశపెట్టాం. ప్రజల నుంచి చట్టం రావాలనే ఉద్దేశంతో అదే రోజున సీసీఎల్ఏ వెబ్సైట్లో కూడా ముసాయిదా బిల్లును అందుబాటులో ఉంచాం. దాదాపు పాతిక రోజుల పాటు ప్రజా ప్రతినిధులు, రైతుసంఘాల ప్రతినిధులు, మేధావులు, సామాన్య ప్రజానీకం, రిటైర్డ్ అధికారుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించాం. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు సదస్సులు నిర్వహించి అభిప్రాయాలను స్వీకరించారు. చివరకు 2020 చట్టంలో ప్రధాన పాత్ర పోషించిన తన్నీరు హరీశ్రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూచనలు కూడా స్వీకరించాం. ఒక చట్టం మీద ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. ప్రజాస్వామ్యబద్ధంగా ఈ సభలో భూ–భారతి బిల్లును ప్రవేశపెడుతున్నాం.

**ప్రధానాంశాలు :**

గత చట్టం (2020)లోని తప్పులను అధ్యయనం చేసి భూ–భారతి ద్వారా సరిదిద్దడం. (ఏ) పార్టు–బీ లో ఉన్న 18 లక్షల ఎకరాలకు పరిష్కారం. (బి) గ్రామీణ ప్రాంతాల్లోని ఆబాదీ/గ్రామకంఠం సమస్యలకు పరిష్కారం. (సీ) భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా ఎంజాయ్మెంట్ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం. రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా వచ్చే మ్యుటేషన్ జరిగేటప్పుడు ఏవైనా తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునే వ్యవస్థ (అథారిటీ)ని ఏర్పాటు చేస్తున్నాం. ధరణిలో కొసమెరుపు : ఏదైనా పనికొచ్చేదున్నదంటే... రిజిస్ట్రేషన్, ఆ వెంటనే మ్యుటేషన్ జరిగే వెసులుబాటే. కానీ దురదృష్టవశాత్తూ తప్పులకు పరిష్కారం చూపే వ్యవస్థే లేదు.

**వారసత్వం... వంశపారంపర్య భూములు..**

సేల్ డీడ్, వారసత్వం ... కాక కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38–ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హక్కులపై మ్యుటేషన్ పవర్స్ను ఆర్డీవో.. **సాదా బైనామా :** 2020 నవంబరు 10 వరకు ఆన్లైన్లో వచ్చిన సుమారు 9.24 లక్షల దరఖాస్తులకు పరిష్కారం.. **భూధార్ :** దేశంలో ప్రతీ పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో మన రాష్ట్రంలో భూములకూ భూధార్ నంబర్.
**జమాబందీ, గ్రామ రెవెన్యూ రికార్డులు :** 2014కు ముందు రెవెన్యూ రికార్డుల నిర్వహణ, జమాబందీ ఎలా ఉండేదో ఇకపైనా అదే విధంగా కొనసాగిస్తాం. త్వరలోనే ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక అధికారిని నియమిస్తాం. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించింది. ల్యాండ్ ట్రిబ్యునల్స్: భూ వివాదాల గ్రీవెన్స్, అప్పీళ్ళ కోసం లాండ్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు... అవసరాన్ని, ప్రాంతాన్ని బట్టి సంఖ్యపై ప్రభుత్వ నిర్ణయం. సీసీఎల్ఏ ద్వారా రివిజన్: ప్రభుత్వ ఆస్తుల్ని, రికార్డుల్ని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా తారుమారు చేస్తే సీసీఎల్ఏ ద్వారా రివిజన్ చేసుకునే ఆప్షన్ ను ఈ చట్టంలో పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ అధికారులపై చర్యలు: ప్రభుత్వ ఆస్తుల్ని ఉద్దేశపూర్వకంగా తారుమారు చేసే అధికారులపై చర్యలు తీసుకుని శిక్షించే అధికారాన్ని ఈ చట్టం ద్వారా తీసుకొస్తున్నాం.
**అనుభవదారుడు / ఖాస్తు కాలం:** 2014 కి ముందు పాస్ బుక్కులు కలిగి ఉంది అనుభవదారుడిగా పొసిషన్ లో ఉన్న వారు ధరణి తరువాత రోడ్డున పడ్డారు. గత ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించింది. ఈ భూ భారతిలో పట్టాదారులు, అనుభవదారులు అభద్రతాభావానికి గురి కావాల్సిన అవసరం లేదు. ఈ చట్టం వీరికి సముచిత స్థానం కల్పిస్తాం. **మాన్యువల్ రికార్డుల భద్రత:** రెవెన్యూ రికార్డులు టాంపరింగ్ జరగకుండా కంప్యూటర్ రికార్డులతో పాటు నిర్ణీత కాల వ్యవధిలో మాన్యువల్ కాపీని కూడా రెవెన్యూ కార్యాలయాలలో భద్రపరుస్తాం. **భూ–భారతి ప్రత్యేకతలు :** ఆరు మాడ్యూళ్ళు : ఆనాటి ధరణిలో 33 మాడ్యూళ్లు (ఆప్షన్స్) ఉండేవి. ఇప్పుడు దాన్ని ఆరు మాడ్యూళ్ళకు కుదిస్తున్నాం. 11 కాలమ్లు : గతంలో మాన్యువల్గా పహాణీలో 32 కాలమ్లు ఉండేవి. వాటిని ధరణిలో ఒకే కాలమ్కు గత ప్రభుత్వం కుదించింది. ఇప్పుడు దాన్ని 11 కాలమ్లు చేస్తున్నాం. డిస్ప్లే : గత ప్రభుత్వం కొన్ని వివరాలను బహిర్గతం కాకుండా లాకర్లలో బంధించింది.
ఇప్పుడు భూ–భారతితో ఎవరైనా ఎక్కడి నుంచైనా చూసుకునేలా డిస్ప్లే చేస్తున్నాం. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా ఎవరైనా భూ భారతి ద్వారా ప్రభుత్వానికి తెలియ చేయవచ్చు. ఆ భూముల్ని పరిరక్షించేలా ఈ చట్టాన్ని రూపొందిస్తున్నాం. భూ–భారతిలో దరఖాస్తు చేసుకున్న భూములున్న ఆసాములకు వారి మొబైల్ నెంబర్లకే అప్డేట్స్ వెళ్ళే సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. గతంలో ధరణి కారణంగా అన్యాక్రాంతమైన భూముల వివరాలను భూ భారతి ద్వారా బట్టబయలు చేస్తాం. 2014కు ముందు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల దగ్గర ఉన్న ప్రభుత్వ భూముల జాబితాలోని రెవెన్యూ, ఎండోమెంట్, వక్ఫ్, భూదాన్, ఫారెస్ట్ తదితర భూముల వివరాలను ధరణిలోని డేటాతో పోల్చి చూసి అన్యాక్రాంతమైన భూముల వివరాలను బహిర్గతం చేస్తాం. ప్రభుత్వ భూముల్ని ఆక్రమించినవారు ఎంత పెద్దవారైనా వదిలేది లేదు. ఆ భూముల్ని తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతాం.


## బిఆర్ఎస్ సమయంలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ పరమయ్యాయి

● 1,50,000 కోట్ల భూములు చేతులు మారాయి
● పథకం తెచ్చి భూదందా చేశారు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ధరణి పేరుతో పెద్దఎత్తున భూ బదలాయింపు దందా జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములు పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యాయని భట్టి ధ్వజమెత్తారు. సుమారు రూ.1.50 లక్షల కోట్ల విలువైన భూములు చేతులు మారాయని ఉపముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఈ భూ దందాతో పోల్చితే కాళేశ్వరం వ్యవహారం చిన్న విషయమని ఆయన చెప్పారు.
ఓ వ్యక్తి గత రెండు, మూడేళ్లపాటు ప్రతి రోజూ ఇదే చేశారని, పార్ట్–బి భూములన్ని సక్రమం చేసుకున్నారని భట్టి ఆరోపించారు. దీని మొత్తాన్ని ఫోరెన్సిక్ ఆడిట్ చేయబోతున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ పరిధిలోనే ఇలాంటి భూములు సుమారు 15 వేల ఎకరాలు ఉంటాయని అంచనా వేస్తున్నామని, అంత కంటే ఎక్కువగానే ఉండే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. పార్ట్–బిలో భూమి అనుకున్న వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారని, ఆ తర్వాత వారు ఇంకొకరి పేరు మీద మ్యూటేషన్ చేశారని, ఇలా పెద్ద దందా జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూముల గురించి అడిగేవారు లేరని.. ఇనాం, ఎండోన్మెంట్, వక్ఫ్, అవెక్యు భూములన్నీ లూటీ చేశారని డిప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భూముల యజమానులు దేశంలో లేరని, వారంతా పాకిస్థాన్ వెళ్లారని, ఎవ్వరూ అబ్జెక్షన్ చెప్పకపోవడంతో అధికారులు సైతం సహకరించారని భట్టి ఆరోపించారు. ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తుల మీద బదలాయింపు అయిందని ఆయన చెప్పారు. అదంతా ఇప్పుడు వాళ్ల హక్కు అయ్యిందని, ప్రభుత్వం ఎన్వోసీ ఇచ్చింది కాబట్టి భూమి వాళ్లదేనని చెప్పారు. ఫోరెన్సిక్ ఆడిట్లో అన్ని నిజాలూ నిగ్గు తేలుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క చెప్పారు.

## కేటీఆర్,కౌశిక్ రెడ్డికి, అసెంబ్లీ స్పీకర్ స్ట్రాంగ్ వార్నింగ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అసెంబ్లీలో సహజంగా శాంత స్వభావంతో స్పీకర్ విధులు నిర్వహించే గడ్డం ప్రసాద్ బుధవారం నేటి సమావేశాల సందర్భంగా ఆగ్రహావేశాలను లోనయ్యారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదంచిన సందర్భంగా ఆటో డ్రైవర్ల సమస్యలపై సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య చర్చ పరస్పర విమర్శలతో సభ వేడెక్కింది. ఈ సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపి.వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, లు ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యల చేశారు. వివేకానంద వ్యాఖ్యల పట్ల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర అభ్యం తరం వ్యక్తం చేయగా, వాటిని రికార్డుల నుంచి తొలగిస్తానని స్పీకర్ ప్రసాద్ ప్రకటించారు. ముఖ్యంగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని స్పీకర్ హెచ్చరించారు. సభ నిబంధన ప్రకారం నడుచు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, కేటీఆర్ కు స్పీకర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. వెళ్లి ఎవరి స్థానంలో వాళ్లు కూర్చో వాలని కూర్చోక పోతే సభ నుండి సస్పెండ్ చేస్తానని, ఇద్దరిని హెచ్చరించారు.

## అసెంబ్లీ బందోబస్తులో పోలీసు సిబ్బందికి ఇబ్బందులు

● కనీస సౌకర్యాలు లేక అవస్థలు
● తెలంగాణ అసెంబ్లీ బందోబస్తుకి వచ్చిన పోలీస్ సిబ్బందికి
● కనీస సదుపాయం కల్పించని హైదరాబాద్ పోలీసు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అసెంబ్లీ బందోబస్తుకి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదావు 600 మంది అన్ని హోదాల స్థాయి అధికారులు వచ్చినారు. వారు ఉదయం 7గం.ల నుండి దాదావు రాత్రి వరకు వారికి కేటాయించిన స్థలములో విధులు నిర్వహిస్తున్నారు. వారికి వచ్చిన రోజు నుండి వారి స్వంత ఖర్చులతో భోజనం చేస్తున్నారు.
ఉన్న స్థలమును వదిలి వెళ్లకుండా ఉద్యోగం నిర్వహించాల్సి వస్తది. ఇక్కడ నుండో వచ్చి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కనీసం బోజన సౌకర్యం కల్పించట్లేరని పోలీసు అధికారులు, సిబ్బంది, పెదవి విరువు...!!. ఈ అంశంపై పోలీసు అధికారులు దృష్టి సారించి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరుకుంటున్నారు.

## కేంద్రమంత్రిని కలిసిన శ్రీనివాసరాజు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కలిశారు నలంద విద్యాసంస్థల అధినేత శ్రీనివాసరాజు. ఈ సందర్భంగా కేంద్రమంత్రిని శ్రీనివాస్ రాజు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే కేంద్ర పౌర విమానం శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టి దేశానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తున్న కేంద్రమంత్రి నీ ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తదితరులు ఉన్నారు. కింజారపు రామ్మోహన్ నాయుడు జన్మదిన సందర్భంగా పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త సంవత్సర వేడుకలపై ప్రత్యేక నిఘా పెట్టండి

హైదరాబాద్ తెలంగాణ: ఎక్సైజ్, ఎస్ టి ఎఫ్ టీమ్లతో సమీక్షా సమావేశంలోఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి కొత్త సంవత్సర వేడుకల్లో నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్, డ్రగ్స్, గంజాయిపై వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్రెడ్డి అదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధికారులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులతో అబ్కారీ భవన్ సమావేశ మందిరంలో బుధ వారం డైరెక్టర్ సమీక్ష నిర్వహించారు. 20 నుంచి జనవరి మొదటి వారం వరకుఎవ్వరు ఎలాంటి సెలవులు పెట్టకుండా నాన్డ్యూటి పెయిడ్ లిక్కర్ పై గటి నిఘా పెట్టి కొత్త సంవత్సరాల్లో నాన్డ్యూటి పెయిడ్ లిక్కర్ను వినియోగించకుండా చూడాలని డ్కెరెక్టర్ అదేశించారు. ప్రధానంగా రైళ్లలోను, ట్రావెల్ . బ స్సుల్లోను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలని అదేశించారు. నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ దిగుమతి చేసే ముఠాలపై నిఘా పెట్టి ఎన్డిపిఎల్ మద్యాన్ని నిలువరించాలని సూచించారు. పది నుంచి 15 రోజుల పాటు ఎస్ టి ఎఫ్, డి టి ఎఫ్ ,, ఇత ఎక్సైజ్ బృందలతో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. తెలంగాణలో కొత్త సంవత్సరం వేడుకుల్లో ఎన్డీపీఎల్ మద్యం రాకుండా చూడాలని, ఎవ్వరైన వినియోగిస్తే వారిపై కఠినంగా కేసులు నమోదు చేయాలన్నారు. కొత్త సంవత్సర వేడుకల నిర్వహణ ఈవెంట్ మేజనర్ల కదలికలపై కన్ను వేసి ఉంచాలన్నారు. కమర్షియల్ ఫంక్షన్ హాల్స్, కన్వేనన్స్ హాళ్లలో నిర్వహించే వేడుకల్లో ఈవెంట్ నాన్డ్యూటి పెయిడ్ లిక్కర్ వినియోగంపైనే దృష్టి సారించాలని, అన్ని సవ్యంగా ఉంటే ఎవ్వరిని ఏమి అనకూడదని కోరారు. కింది స్థాయి సిబ్బంది వరకు ఈ సమాచారాన్ని చేరవేయాలని అధికారులను డ్కెరెక్టర్ అదేశించారు. జి హెచ్ఎంసీ పరిధిలోని నానక్రాంగూడ, సింగరేణి కాలనీ, ఎల్బీనగర్, కర్మన్ఘాట్, గొల్కొండ, పుప్పాలగూడ, మణికొండ, రామకృష్ణకాలనీ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్లు ఖురేషి, కేఎబి శాస్త్రీ, డిప్యూటి కమిషనర్ పి. దశరథ్, అడిషనల్ ఎస్పీ భాస్కర్, అసిస్టెంట్ కమిషనర్లు ఆర్.కిషన్, అనిల్ కుమార్రెడ్డి, ప్రణవీ, డీఎస్పీలు తుల శ్రీనివాసరావు, తిరుపతి యాదవ్, శంషాబాద్, మల్కాజి గిరి, మేడ్చల్, సరూర్నగర్ఎక్సైజ్ సూపరిండెంట్లు కృష్ణప్రియ, కె.నవీన్, పయాజోద్దీన్, ఉజ్వల రెడ్డిలు పాల్గొన్నారు.



# పవిత్రమాసం ధనుర్మాసం

## తెలుగునాట సాంస్కృతిక వికాసంలో ప్రత్యేకం దైవాన్ని అర్చించుకునే అనువైన మాసం

**ధనుర్మాసం కొనసాగుతుంది. తెలుగు రాష్ట్రాల్లోని వేంకటేశ్వరస్వామి దేవాలయాలు సహా.. తిరుమలలో తిరుప్పావై పారాయణం జరుగుతుంది. తిరుప్పావైను 1200 సంవత్సరాల క్రితం గోదాదేవి అవతరించిన వైష్ణవ వైతాళికులు పన్నిద్దరాళ్వారులలో ఏకైక మహిళ. ఆళ్వారులు పాడిన నాలాయిర ప్రబంధంలో(4000 పాశురాలు) గోదాదేవి పాడిన 30 పాశురాలకు అతి విశిష్ట స్థానం ఉంది. గోదాదేవి తనని తాను రేపల్లెలో గొల్లభామగా భావించుకుంది. తమ మధ్యనే తిరుగాడే శ్రీకృష్ణస్వామిని పగలంతా చూస్తున్న సంతోషం, రాత్రివేళ చూడలేని తాపం, తెల్లవారే వేళనే కన్నులారా చూసి తరించాలన్న తపన, ఆత్రం కలబోసిన భావరాగానురాగాల పారిజాతాల మాల తిరుప్పావై. మరిన్ని వివరాలలోకి వెళితే..**

సంప్రదాయంగా మనం అనుసరించే మాసాల్లో ధనుర్మాసం ఒకటి. ఇది దక్షిణాయనానికి చివరిలోనూ, ఉత్తరాయణానికి ప్రారంభంలోనూ వచ్చే పవిత్రమాసం. దైవాన్ని అర్చించుకునే అనువై న మాసంగా ధనుర్మాసానికి పేరుంది. మహావిష్ణువుకు ఎంతో ఇష్టమైన మాసం ఇది. తెలుగునాట సాంస్కృతిక వికాసంలో ధనుర్మాసానికి ఒక ప్రత్యేకత కనిపిస్తుంది. మాసం ప్రారంభరోజు నుంచి చివరి రోజు వరకూ ఇంటిముందు కళ్లాపులు, రంగవల్లులు, గొబ్బెమ్మలతో మహిళలు, కన్నెపిల్లలు చేసే సందడి అంతా ఇంతా కాదు. ధనుర్మాసం ఉభయసంధ్య ల్లోనూ 'ఇంటిని శుభ్రం చేసి దీపారాధన చేయడం వల్ల దరిద్రం తొలగి మప లక్ష్మి అనుగ్రహిస్తుంది. అష్టైశ్వర్యాలు లభిస్తాయి. సంక్రాంతికి ఒక నెల ముందు నుంచి ధ[illegible] ప్రారంభమవుతుంది. సూర్యుడు ధను రాశిలో ప్రవేశించడంతో ధనుర్మాసం మొదలవుతుంది. తిరిగి సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సంక్రాంతి రోజుతో ధనుర్మాసం ముగుస్తుంది. ధనుర్మాసం ప్రారంభాన్నే పల్లెటూర్లలో సంక్రాంతి నెల పట్టడము అంటారు. కురువృద్ధుడు భీష్ముడు అంపశయ్య మీద ఉండి ఉత్తరాయణ




పుణ్యకాలం వచ్చేవరకు ఆగి ఆ పుణ్యకాలం వచ్చాకే మరణించిన సంగతి అందరికీ తెలిసిందే.

### శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతి పాత్రమైనది

భక్త వత్సలుడైన ఆ శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతి పాత్రమైనది “ధనుర్మాసము”. ఈ మాసములో ఆ స్వామిని ఉద్దేశించి చేసే చిన్నపాటి పూజాది క్రతువైనా అక్షయ, అమోఘ సత్ఫలితాలను ప్రసాదిస్తుంది. ఈ మాస దివ్య ప్రభావము వల్లే గోదాదేవి సాక్షాత్ ఆ శ్రీ రంగనాయకుని పరిణయ మాడిందనే విషయం మనకు పురాణాల ద్వారా తెలుస్తుంది. ఈ నెలలో ప్రతిరోజు సూర్యోదయానికి కంటే ఐదుఘడియలు ముందుగా నిద్రలేచి కాలకృత్యాలను పూర్తిచేసుకుని, తలస్నానం చేసి నిత్యపూజలు, సంధ్యావందనాలను ముగించి, అనంతరం ధనుర్మాస వ్రతాన్ని ఆచరించాలని మన పురాణాలు తెల్పుతున్నాయి. ఈ మాసంలో స్వామివారిని ఆవు పాలు, కొబ్బరి నీరు, పంచామృతాలతో అభిషేకిస్తే తమ కుటుంబం సుఖసంతోషాలతో ఉంటారని భక్తుల విశ్వాసం. ఈ మాసమంతా విష్ణుపురాణాన్ని, విష్ణుగాథలను చదువుతూగానీ, వింటూగానీ గడపడం, వైష్ణవాలయాలను దర్శించడం చేయాలని, అలాగే ఈనెలరోజుల పాటూ ఈ వ్రతాన్ని చేయలేనివారు 15 రోజులుగానీ, 8 రోజులుగానీ, 6 రోజులుగానీ, 4 రోజులుగానీ, లేదంటే కనీసం ఒక్కరోజు నిష్టతో ఉంటే స్వామివారి సంతృప్తి చెంది కోర్కెలు తీరుతాయని మన పురాణాలు తెలుపుతున్నాయి. తిరుమలలో ధనుర్మాసం నెలరోజులు, సుప్రభాతం బదులు తిరుప్పావై గానం చేస్తారు. విష్ణు ఆలయాలల్లో ఉదయం పూట అర్చనలు చేసి నివేదనలు చేసి వాటిని పిల్లలకు పంచుతారు.

### ఈ నెల రోజులూ సందడిగా

ఈ నెల రోజులూ హరిదాసులకీర్తనలతో, జంగమ దేవరలతో, గంగిరెద్దుల ను ఆడించేవారితోనూ సందడిగా వుంటుంది. ముంగిళ్ళలో కల్లాపి జల్లి, ముత్యాలముగ్గులతో కనుల విందుగా వుంటాయి. ధాన్యపు రాశులను ఇళ్ళకు చేర్చిన రైతు ల సంభారాలతో పల్లెలు “సంక్రాంతి “పండుగ కోసం యెదురుచూస్తూ వుంటాయి. ఈ ధనుర్మాసంలో ఉభయ సంధ్యలో ఇల్లు శుభ్రం చేసి దీపారాధన చేయటం వల్ల మహాలక్ష్మి అనుగ్రహం లభిస్తుంది. దరిద్రం దూరం అవుతుంది. ఈ మాసంలో ప్రతి రోజు బ్రాహ్మముహూర్తంలో పారాయణం చేసిన వారు దైవానుగ్రహానికి పాత్రులగుట తథ్యమని శాస్త్ర ప్రచనం.



### పాశురాల పరమార్థం

తిరుప్పావైలో మొత్తం 30 పాశురాలు ఉన్నాయి. ఇందులో మొదటి ఐదింటిలో ఉపోద్ఘాతం ఉంటుంది. తిరుప్పావై ప్రాధాన్యతను వివరిస్తాయి. భగవంతునికి చేసే అర్చన మొదలు నివేదన వరకు అన్ని ఉపచారాల్లో ఆడంబరం అవసరం లేదని, చిత్తశుద్ధి ఉంటే భగవంతుడు సంతోషిస్తాడని ఈ పాశురాలు చెబుతాయి. భగవంతుడిని ఆరాధించటం వల్ల వానలు సమృద్ధిగా కురుస్తాయని, పంటలు నిండుగా పండుతాయని, దేశం సుభిక్షంగా ఉంటుందని పాశురాల్లో గోదాదేవి పేర్కొన్నారు.

తర్వాత పది పాశురాల్లో చెలులతో కలిసి శ్రీరంగనాథుని సేవించడానికి గోదాదేవి వెళ్తున్న సన్నివేశాలను వర్ణించారు. వర్ణితమై ఉంటాయి. పదిహేను నుంచి ఇరవయ్యో పాశురం వరకు గోదాదేవి చెలులతో కలిసి దేవాలయానికి వెళ్లిన విషయాలు, అక్కడి శిల్పసౌందర్యాల వర్ణనలు, రంగనాథునికి సుప్రభాతం పాడటం మొదలైనవి ఉంటాయి. కృష్ణుడి అష్టభార్యల్లో ఒకరైన నీలాదేవి ప్రార్థన కూడా ఈ పాశురాల్లోనే ఉంటుంది.

చివరి తొమ్మిది పాశురాలు పూర్తిగా భగవంతుడి విలాసాన్ని ప్రకటిస్తాయి. నిష్కల్మష హృదయంతో తన హృదయాన్ని రంగనాథుడికి అర్పించుకుంటుంది గోదాదేవి. చివరి పాశురంలో ఫలశృతి చెబుతూ ఎవరైతే ఈ పాశురాలు ఎవరైతే గానం చేస్తారో



వారికి భగవంతుడి అనుగ్రహం తప్పకుండా కలుగుతుందని చెబుతుంది.

### తిరుప్పావై పఠనం

ఈ నెల రోజులపాటూ వైష్ణవాలయాల్లో ఉదయం పూట అర్చన, తరువాత స్వామికి నివేదించే ప్రసాదాన్ని విశేషించి చిన్న పిల్లలకు పెడుతుంటారు. దీనికే బాలభోగం అని జనవ్యవహారంలో పేరుంది. ద్రవిడ సంప్రదాయాన్ని అనుసరించి ధనుర్మాసంలో ప్రతీరోజూ 'ఆండాళ్ పూజ, తిరుప్పావై పఠనం చేస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్యం జరిగే సుప్రభాత “పఠనానికి బదులుగా తిరుప్పావై గానం చేస్తారు. అలాగే స్వామికి చేసే సహస్రనామార్చనలో తులసికి బదులు బిల్వపత్రాలను వాడుతుంటారు. సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించినది మొదలు భోగి పండుగ దాకా వైష్ణవులు ధనుర్మాస వ్రతాన్ని చేస్తారు.

### గోదాదేవి మార్గళి వ్రతం

గోదాదేవి మార్గళి వ్రతం పేరుతో ధనుర్మాసంలో వ్రతాన్ని చేపట్టి శ్రీకృష్ణభగవానుణ్ణి అర్చించింది. అవ్యక్తంగా ఉండే దైవం వ్యక్తరూపంలో కనుపించేది ప్రకృతిలోనే కదా! అందువలన శోభాయమానంగా కనిపించే ప్రకృతిలో ఈశ్వరుడు విశేషంగా ప్రకటితమవుతాడు. ఎక్కడ భగవదారాధనలో సహజ రమణీయమైన ప్రకృతిశోభ ఇనుమడిస్తుందో అక్కడ దైవత్వం తొణికిసలాడుతుంది. తృప్తిగా, సంతోషంగా ఉండే మనసులోని ఆనందం పరమానందమవుతుంది. కాలగమనంలోని ఒక అందమైన మజిలీ ధనుర్మాసం. అసలు ధనుర్మాసం అంటే సూర్యుడు ధనూరాశిలో ఉన్న మాసం. తర్వాత ఆదిత్యుడు మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఈ మకర సంక్ర మణంలో వచ్చే పెద్ద పండుగ మకర సంక్రాంతి. సంక్రాంతి శోభ అత్యంత మనోహరం. నిత్యం తన ప్రకాశంతో లోకాన్ని ప్రకాశింపచేసే భానుడు మరింత తేజోవంతంగా దర్శనమిచ్చేకాలమది. సంక్రాంతికి వెనుకవున్న ముప్ఫైరోజులను ధనుర్మాసమంటారు. మార్గశిర మాసంలో సూర్యుడు ధనూరాశిలో ఉన్నప్పుడు ధనుస్సుపట్టడం అంటారు. ఈ ధనుస్సంక్రమణం షడశీతి పుణ్యకాలం. మిధున కన్యా ధనుర్మాః రాశులలోని సూర్యసంక్రాతిని 'షడశీతి' అంటారని నిఘంటువు చెబుతోంది. సామాన్యంగా పెద్దలు చెప్పేది మంచు విపరీతంగా మార్గశిరమాసంలో కురుస్తుంది. కాబట్టే, దాన్ని హేమంతఋతువు అన్నారు. ఆ ఋతువులో మనుష్యులు మంచుకు తడిసి, చలికి గడగడ వణుకుతూ వీపు విల్లులాగా వంగిపోగా ఒక మూల ముడుచుకొని పడుకొంటారు. సోమరులై, నిద్రపోతుంటారు. అలాంటివారు. తెల్లవారు జామున నిద్రలేచి, స్నానంచేసి, విష్ణుదేవాలయానికి వెళ్లాలనే సంకల్పం కల్గి ఉండడం సాధ్యమా? అందుకే, విల్లులా వంగిపోయిన మానవునివార్ధక్యదశకు సంకేత నామమే 'ధనుర్మాసం' అంటారు పెద్దలు. జ్యోతిశ్శాస్త్రం ప్రకారం సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించేమాసం ధను ర్మాసం. దీన్నే ధనుస్సంక్రమణం అంటారు. ప్రకృతిలోని సహజవాతావరణ లక్షణాలకు, ద్వంద్వాలకు భయపడి నిద్రపోకుండా జీవుడు 'ధీరుడై' మోక్షగామి కావాలనేదే ధనుర్మాస సందేశం( ఆధ్యాత్మిక యోగసాధకుడినే 'ధీరు'డంటారు.)

**సర్వం శ్రీకృష్ణార్పణమస్తు**



## ఈనెల 27, 28, 29 తేదీల్లో జాతీయ స్థాయి మహిళా వాలీబాల్ పోటీలు

అమలాపురం: సువిశాల సాగరతీరం.. తెల్లని ఇసుకతో నిండిన బీచ్.. ఆహ్లాదపరిచే ఇసుక తిన్నెలు.. సుదూర తీరంలో అదో నీటి కొలనులా కనువిందుచేసే బ్యాక్ వాటర్.. మరింత దూరంలో సరుగుడు చెట్ల సోయగం.. ఇలా ప్రకృతి రమణీయతను కళ్లకు ఇంపుగా కనిపించే సూర్సానయానాం సముద్రతీరప్రాంతంలో జాతీయస్థాయిలో ఇప్పుడు బీచ్ విమెన్ వాలీబాల్ పోటీలు జరగనున్నాయి.. ఈ పోటీలు కోసం ఇప్పటికే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. అమలాపురం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే ఈప్రాంతంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఆడిటోరియం, ఓపెన్ రెస్టారెంట్ నిర్మాణాలు కూడా ప్రభుత్వం చేపట్టింది.. ఇప్పటికే ఎస్.యానాం నుంచి నేరుగా బీచ్కు చేరుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు చొరవతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తికాగా పర్యాటకులు సముద్రతీరంలో సరదాగా గడిపేందుకు అనువుగా ఈ సాగర తీరాన్ని తీర్చిదిద్దుతున్నారు..

ఈ 27, 28, 29 తేదీల్లో బీచ్ వాలీబాల్ పోటీలు.. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం గ్రామం తీరప్రాంతంలో ఈనెల 27, 28, 29 తేదీల్లో విమెన్ బీచ్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం కె.ఆర్డీవో మాధవి తెలిపారు. దీనికి సంబంధించి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ పోటీల్లో ఎనిమిది రాష్ట్రాలనుంచి మహిళా క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. బీచ్లో ఓపెన్ రెస్టారెంట్, ఆడిటోరియం నిర్మించి ఇకపై ప్రతీ ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. రాబోయే రోజుల్లో బీచ్ రిసార్ట్స్ ఇతర సదుపాయాలు కూడా నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు.



# అంతర్జాతీయ క్రికెట్‌కు అశ్విన్ బైబై

**● 2011లో తన టెస్టు క్రికెట్ ప్రవేశం ● కెరీర్‌లో 700+ వికెట్లను తీసుకున్న స్పిన్నర్‌గా గుర్తింపు**



టీమ్ఇండియా టెస్టు జట్టులో కీలకంగా ఉన్న రవిచంద్రన్ అశ్విన్ అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ఆసీస్తో గబ్బా వేదికగా మూడో టెస్టు డ్రాగా ముగియగానే విలేకరుల ముందుకు వచ్చి ఈ నిర్ణయం ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్లో అన్ని ఫార్మాట్ల క్రికెట్కు వీడ్కోలు పలుకుతున్నట్లు వెల్లడించాడు. సిరీస్ మధ్యలోనే అశ్విన్ ఇలా సడన్గా ఎందుకు రిటైర్మెంట్ ప్రకటించాడని అభిమానుల్లో మెదులుతున్న ప్రశ్న. అయితే, అశ్విన్ చాలాలోతుగా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నాడని చెప్పొచ్చు. అతను వీడ్కోలు పలకడానికి కారణాలు ఏంటంటే..

**గబ్బా ఇన్నింగ్స్లో సూపర్ హీరోగా జడ్డూ**

అశ్విన్ రిటైర్ కావడానికి మొదటి కారణం రవీంద్ర జడేజా అతని స్థానాన్ని భర్తీ చేయడం అని చెప్పొచ్చు. గబ్బా టెస్టులో భారత్ ఫాలో ఆన్ గండాన్ని తప్పించుకుని మ్యాచ్ డ్రాగా ముగియడంలో జడేజాది కీలకపాత్ర. జట్టు పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పుడు 77 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి హీరోగా నిలిచాడు. దీంతో మెల్బోర్న్, సిడ్నీలో జరిగే మిగిలిన రెండు టెస్టుల్లో అతడిని పక్కనపెట్టే పరిస్థితి లేదు. ఆ పిచ్లు స్పిన్నర్లకు కొంత సహకరిస్తాయనే అంచనాలున్నాయి. దీంతో జడేజాతోపాటు రెండో స్పిన్నర్గా బ్యాటర్గాను ప్రభావం చూపే వాషింగ్టన్ సుందర్ను తుది జట్టులోకి తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు సిరీస్లో జరిగిన మూడు టెస్టుల్లో ఒకే మ్యాచ్లో ఆడించడం.. మిగిలిన రెండు మ్యాచ్లో ప్లేయింగ్ ఎలెవన్లో చోటు దక్కడం కష్టమని అంచనాకు వచ్చిన అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించి ఉంటాడని విశ్లేషకులు భావిస్తున్నారు.

**సుందర్ రాకతో వెనకబడ్డ అశ్విన్**

న్యూజిలాండ్తో మూడు టెస్టుల సిరీస్లో ఆల్రౌండర్గా అదరగొట్టిన వాషింగ్టన్ సుందర్ను ఆస్ట్రేలియా టూర్కు ఎంపిక చేశారు. ఈ యువ స్పిన్నర్.. అశ్విన్తో పోలిస్తే బ్యాటింగ్లోనూ ఎక్కువ ప్రభావం చూపిస్తున్నాడు. భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని టీమ్మేనేజ్మెంట్ కూడా అతడిని ప్రోత్సహిస్తోంది. ఆసీస్తో తొలి టెస్టులో అశ్విన్, జడేజాలను పక్కనపెట్టి సుందర్నే ఎంపిక చేశారు. అశ్విన్ స్థానాన్ని సుందర్తో భర్తీ చేయాలనేది టీమ్ఇండియా ఆలోచనగా అర్థమవుతోంది.

**ఇప్పట్లో సిరీస్లు లేవు**

స్వదేశంలో అశ్విన్కు తిరుగులేని రికార్డు ఉంది. భారత్లో 65 మ్యాచ్లు ఆడిన యాష్.. ఏకంగా 383 వికెట్లు పడగొట్టాడు. అయితే, ఇప్పట్లో టీమ్ఇండియాకు స్వదేశంలో టెస్టు సిరీస్లు లేవు. బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ సిరీస్తో ఈ డబ్ల్యూటీసీలో భారత్ మ్యాచ్లు ముగుస్తాయి. వచ్చే డబ్ల్యూటీసీ సైకిల్ని (2025 జూన్) ఇంగ్లాండ్ పర్యటనతో మొదలుపెట్టనుంది టీమ్ఇండియా. పైన పేర్కొన్న అంశాలపై అశ్విన్ సుదీర్ఘంగా ఆలోచించిన తర్వాతే రిటైర్మెంట్ ప్రకటించాడని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా భారత ఆల్టైమ్ గ్రేట్ క్రికెటర్లలో అశ్విన్ ఒకడు. 106 టెస్టుల్లో 537, 116 వన్డేల్లో 156, 65 టీ20లు ఆడి 72 వికెట్లు పడగొట్టాడు. సుదీర్ఘ ఫార్మాట్లో 3503 పరుగులు చేసిన అతడు ఆరు సెంచరీలు, 14 అర్ధ శతకాలు బాదాడు.



**నేను పెర్త్కు వచ్చినప్పుడే అశ్విన్ నిర్ణయం తెలిసింది: రోహిత్**

ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సంచలన ప్రకటన చేశాడు. పక్కనే కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఉండటం గమనార్హం. బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భాగంగా గబ్బా టెస్టు డ్రాగా ముగిసింది. అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్కు రోహిత్తోపాటు అశ్విన్ కూడా వచ్చాడు. అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు చెబుతున్నట్లు ప్రకటించి వెళ్లిపోయాడు. అనంతరం రోహిత్కు విలేకర్లు ప్రశ్నల వర్షం కురిపించారు. అశ్విన్ అంశం, గబ్బా టెస్టు డ్రా కావడంపై రోహిత్ స్పందించాడు.

అశ్విన్ తీసుకున్న నిర్ణయం నేను పెర్త్కు వచ్చినప్పుడే తెలిసింది. ఆ టెస్టు జరుగుతున్నప్పుడు నేను లేను. అప్పట్నుంచే అతడు వీడ్కోలు చెబుదామనుకుంటున్నాడు. దాని వెనుక అనేక కారణాలు ఉంటాయి. అతడు తీసుకున్న నిర్ణయం వ్యక్తిగతం. దానిని గౌరవిస్తాం. అన్నింటికీ అశ్వినే సమాధానం ఇస్తాడు. జట్టుకు ఏది అవసరమో అతడికి తెలుసు. మేం ఎలాంటి కాంబినేషన్ ఆలోచిస్తున్నామనే దానిపైనా అవగాహన ఉంది. పిచ్ పరిస్థితిని బట్టి ఏ స్పిన్నర్ను ఆడించాలో మేనేజ్మెంట్ చూసుకుంటుంది. నేను పెర్త్కు వచ్చినప్పుడు మా మధ్య ఇదే విషయం చర్చకొచ్చింది. నేను అతడిని కనీసం పింక్బాల్ టెస్టులో ఆడాలని ఒప్పించా. ఇప్పుడు ఈ మ్యాచ్లో జడేజాను బరిలోకి దింపాం. దీంతో అతడికి అవకాశం ఇవ్వలేకపోయాం. నాకు అవకాశం రానప్పుడు వైదొలగడం మంచిది. ఆటకు గుడ్బై చెప్పేస్తే బాగుంటుంది అని అనుకొని ఉండొచ్చు. మేం ఇంకా మెల్బోర్న్ పిచ్ను చూడలేదు. అక్కడి పరిస్థితులు తెలియవు.

కాంబినేషన్ ఎలా ఉంటుందో కూడా అంచనా వేయలేం. అయితే, అశ్విన్ నిర్ణయాన్ని మేం గౌరవిస్తాం.

అశ్విన్తో కలిసి చాలా క్రికెట్ ఆడా. అండర్ –17 స్థాయి నుంచి తెలుసు. తొలుత ఓపెనర్గా వచ్చేవాడు. చాలా రోజులు మాయమైపోయాడు. కొన్నేళ్లకు తమిళనాడు తరఫున ఓ బౌలర్ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడని విన్నా. తీరా చూస్తే అశ్విన్. బ్యాటర్గా వచ్చిన అతడు.. బౌలర్గా మారిపోయాడా? అని ఆశ్చర్యపోయా. మేం మళ్లీ అంతర్జాతీయ క్రికెట్లో కలిసి ఆడాం. సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో అనుభవాలు. భారత విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు ఆటకు వీడ్కోలు పలికాడు అని రోహిత్ తెలిపాడు.

**ఆత్మవిశ్వాసంతో మెల్బోర్న్కు వెళ్తాం..**

గబ్బా టెస్టుకు వర్షం చాలాసార్లు అంతరాయం కలిగించింది. ఇలా జరగడం కూడా సరిగ్గా అనిపించలేదు. అయితే, డ్రాగా ముగియడంతో మెల్బోర్న్కు 1–1తో సమంగా నిలిచి వెళ్తున్నాం. ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతాం. నాలుగో రోజు లంచ్ తర్వాత జస్ప్రీత్ బుమ్రా – ఆకాశ్ దీప్ జట్టును ఫాలోఆన్ గండం నుంచి తప్పించారు. నెట్స్లో శ్రమించడం చూశా. ఇవాళ కూడా పూర్తిస్థాయి మ్యాచ్ జరగకపోవచ్చని అనుకున్నాం. వాతావరణం మన చేతుల్లో ఉండదు.

ఆసీస్ను కట్టడి చేయడంలో మా పేసర్లు కీలక పాత్ర పోషించారు అని కెప్టెన్ వెల్లడించాడు. కొన్నాళ్లు జట్టులో కీలకంగా ఉన్న ఛతేశ్వర్ పుజారా, అజింక్యా రహానె కొన్ని నెలలుగా జట్టుకు దూరమయ్యారు. వీరిద్దరి భవిష్యత్ గురించి రోహిత్ని ఓ రిపోర్టర్ ప్రశ్నించగా.. వారికి దారులు మూసుకుపోలేదు. ఇంకా క్రికెట్ ఆడుతున్నారు. మంచి ప్రదర్శనలు చేస్తే జట్టులోకి రావొచ్చు అని రోహిత్ పేర్కొన్నాడు.

## ఐసీసీ ర్యాంకుల్లో టాప్‌లోనే బుమ్రా..



ఐసీసీ ర్యాంకుల్లో భారత్, ఇంగ్లండ్ ఆటగాళ్ల హవా కొనసాగుతోంది. బౌలింగ్లో టీమ్ఇండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన అగ్రస్థానాన్ని అట్టిపెట్టుకున్నాడు. ప్రస్తుతం బుమ్రా 890 పాయింట్లతో తొలి ర్యాంక్లో ఉండగా.. కగిసో రబాడ 856 పాయింట్లకే పరిమితమయ్యాడు. తాజాగా అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్ (797 పాయింట్లు) ఐదో స్థానంలో ఉన్నాడు. ఆసీస్తో అడిలైడ్ టెస్టులో మాత్రమే అతడు ఆడిన సంగతి తెలిసిందే. వీరిద్దరు కాకుండా రవీంద్ర జడేజా (786) భారత్ తరఫున టాప్–10లో ఉన్నారు.

**బ్రూక్ను వెనక్కి నెట్టిన జో రూట్**


ఐసీసీ టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్లో జో రూట్ మళ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. న్యూజిలాండ్తో మూడో టెస్టులో ఇంగ్లండ్ ఓడినప్పటికీ.. రూట్మాత్రం నాణ్యమైన ఇన్నింగ్స్ను ఆడాడు. దీంతో సహచరుడు హ్యారీ బ్రూక్ (876)ను వెనక్కినెట్టి (895) టాప్లోకి దూసుకెళ్లాడు. టాప్–10లో భారత్ నుంచి యశస్వి జైస్వాల్ (811), రిషభ్ పంత్ (724) మాత్రమే ఉన్నారు.

**జడ్డూనే టాప్**

టెస్టు ఫార్మాట్ ఆల్రౌండర్ల జాబితాలో భారత ఆటగాళ్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్ టాప్ –10లో చోటు దక్కించుకున్నారు. జడేజా (415) టాప్లో ఉండగా.. అశ్విన్ (283) మూడో స్థానం, అక్షర్ పటేల్ (234) పదో స్థానంలో నిలిచారు. టీ20 బ్యాటింగ్ లిస్ట్లో ట్రావిస్ హెడ్ (855), ఫిల్ సాల్ట్ (829), తిలక్ వర్మ (806), సూర్యకుమార్ యాదవ్ (788), జోస్ బట్లర్ (717) టాప్ –5లో కొనసాగుతున్నారు. బౌలింగ్ ర్యాంకుల్లో విండీస్ ఆటగాడు అకీల్ హుసేన్ (707) మూడు స్థానాలను ఎగబాకి అగ్రస్థానంలోకి వచ్చాడు. భారత్ నుంచి ఆరో స్థానంలో రవి బిష్ణోయ్ (666), ఎనిమిదో స్థానంలో అర్ష్దీప్ సింగ్ (656) చోటు దక్కించుకున్నారు.

## టీమిండియాను కాపాడిన వరుణుడు!

**● 260 పరుగులకు భారత్ ఆలౌట్.. ● ఆకాశ్ దీప్ సూపర్ ఇన్నింగ్స్**



బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ 2024–25లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య జరుగుతున్న మూడో టెస్టు డ్రా దిశగా సాగుతోంది. ఐదవ రోజు ఆట ఆరంభమైన కాసేపటికే వర్షం పడింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా, భారత్ జట్ల మొదటి ఇన్నింగ్స్ను ముగిశాయి. భారత్ ఫాలో ఆన్ గండం నుంచి బయటపడంతో ఆసీస్ రెండో ఇన్నింగ్స్ ఆరంభించాల్సి ఉంది. చివరి రోజు ఆటలో వర్షం కారణంగా ఇప్పటికే గంటకు పైగా ఆట తుడిచిపెట్టుకుపోయింది. ఆటకు మరింత ఆలస్యం కానుంది. దాంతో మ్యాచ్ డ్రాగా ముగిసే అవకాశాలు ఉన్నాయి.

ఓడిపోయే మ్యాచులో టీమిండియాను వరణుడు కాపాడాడు అనే చెప్పాలి.

మొదటి ఇన్నింగ్స్లో భారత్ 260 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్ నైట్ స్కోర్ 252/9తో ఐదవ రోజు ఆట కొనసాగించిన భారత్.. మరో 8 పరుగులు జోడించి 78.5 ఓవర్లకు ఆలౌటైంది. చివరి వికెట్గా వెనుదిరిగిన ఆకాశ్ దీప్ 31 (44 బంతుల్లో) వెనుదిరిగాడు. హెడ్ బౌలింగ్లో స్టంప్ ఔట్ అయ్యాడు. బుమ్రా (10) నాటౌట్గా నిలిచాడు. భారత్ ఇంకా 185 పరుగుల వెనకంజలో ఉంది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్లో 445 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

టీమిండియా 246 పరుగులు చేయడంతో ఫాలో ఆన్ తప్పింది. ప్రస్తుతం బ్రిస్బేన్లో భారీ వర్షం పడుతుండడంతో మ్యాచ్ ఆరంభం అవ్వడం కష్టమే అని తెలుస్తోంది. ఇప్పటికే సిరీస్ 1–1తో సమంగా ఉన్న విషయం తెలిసిందే.

సూర్య cinema@suryaa.com
విజయవాడ
గురువారం
19 డిసెంబర్ 2024
సూర్య సినిమా



# TFDC ఛైర్మన్‌గా దిల్ రాజు



తెలంగాణ ఫిల్మ్ డెవల్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రెండేళ్ల పాటు TFDC ఛైర్మన్ పదవిలో కొనసాగనున్న దిల్ రాజు తాజాగా బాధ్యతలు స్వీకరించారు. తన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం TFDC ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు విచ్చేసి దిల్‌రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. TFDC ఛైర్మన్‌గా దిల్‌రాజును రేవంత్ రెడ్డి నియమించడం వల్ల సినీ ఇండస్ట్రీకి మరింత మేలు జరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికే రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దిల్ రాజు థ్యాంక్స్ చెప్పారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమీషనర్ డా.హరీష్ దిల్ రాజును పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ కార్యక్రమానికి పలువురు సినీరంగ ప్రముఖులు హాజరై దిల్‌రాజ్‌ను అభినందించారు. పదవీ భాద్యతలు చేపట్టిన అనంతరం, తెలంగాణా రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్ దిల్‌రాజ్ మాట్లాడుతూ, తెలంగాణా లో ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇండస్ట్రీకి చేందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వనున్నట్టు చెప్పారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి చెందిన షూటింగ్స్ తెలంగాణా లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని, తెలంగాణాకు చెందిన సినిమాల ప్రోత్సాహానికి ప్రాధాన్యత నిస్తామని తెలిపారు. అదేవిధంగా ఎక్సహిబిటర్స్ సమస్యల పరిష్కారంతో పాటు, సినీ నిర్మాతలకు షూటింగ్ ల అనుమతులను సింగల్ విండో ద్వారా లభించేందుకు కృషి చేస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.

# తెలుగు నేటివిటి కథ 'విడుదల-2'



విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన 'విడుదల -1' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'విడుదల-2'. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. ప్రముఖ నిర్మాత , శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు.

**విడుదల-2 చిత్రం ఎలా ఉండబోతుంది?**

పరిపాలకుల అహంకారానికి అణచివేయబడిన సామా న్యుల నుంచి ఉధ్భవించిన ఒక అసామాన్యుడి వీర విప్లవగాథే 'విడుదల-2'. మనతో మిళితమైన అంశాలతో కూడిన కథ.. ఇలాంటి కథలు మన నేటివిటికి సరిపో తుంది అని ఈ సినిమా తెలుగు హక్కులను దక్కించుకున్నాను. యదార్థ సంఘటనల ఆధారంగా తీసిన చిత్ర మిది. అణగారిని వర్గాల నుంచి ఉధ్భవించిన ఓ విప్లవ కెరటం అందరిని పెట్టుబడి దారి వ్యవస్థ నుంచి ఎలా బయటపడేలా చేశారు అనేది ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది.

**ఈ చిత్రం తెలుగు నేటివిటికి ఎలా సరిపోతుంది?**

ఈ చిత్రం తమిళంలో తీసిన తెలుగు నేటివిటి కథ. తెలుగు రాష్ట్రాల్లోని సమస్యలు, ఇక్కడ జరిగిన సంఘటనలు ఆధారంగా తీసిన చిత్రమిది. ఇది తమిళ దర్శకుడు తీసిన తెలుగు వారి కథ.

**విజయ్‌సేతుపతి పాత్ర ఎలా ఉండబోతుంది?**

నటుడిగా ఆయన గురించి ఎంత చెప్పిన తక్కువే.. ఈ చిత్రంలో పెరుమాళ్‌కు పాత్రకు ఆయన నూటికి నూరు శాతం సరిపోయాడు. నక్సలైట్ పాత్రలో విజయ్ సేతుపతి నటన, పాత్రలోని ఎమోషన్ ఆయన పండించిన విధానం అద్భు తం. నటుడిగా విజయ్ సేతుపతి ప్రేక్షకుల్లో ఎంతో మంచి గుర్తింపు ఉంది. ఈ చిత్రం ఆయన పేరు మరింత పెరుగుతుంది. ప్రజా సంక్షేమం కోసం కోరిన వ్యక్తి తమ వాళ్లను కుటుంబాన్ని కూడా వదిలి ఎలాంటి త్యాగాలు చేశాడు? అనేది ఎంతో ఎమోషనల్‌గా ఉంటుంది.

**ఇళయరాజా సంగీతం గురించి?**

ఈ చిత్రానికి ఆయన నేపథ్య సంగీతం ప్రాణంగా నిలు స్తుంది. ఈ చిత్రంలో ఆయన సంగీతంతో ప్రళయరాజాలా అనిపిస్తాడు.

**ఇంకా ఈ చిత్రంలో ప్రధా న హైలైట్స్ ఏమిటి?**

ఈ చిత్రంలో పీటర్ హెయిన్స్ ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్‌పై చూడని పోరాటాలు సమకూర్చాడు, మంజు వారియర్ సహజ నటన ఈ చిత్రానికి ప్లస్ అవు తుంది. విజయ్, మంజు వారియర్ మధ్య ఎమోషన్స్ సీన్స్ అద్భుతంగా ఉంటాయి. ఆ సన్నివేశాలు అందర్ని కంటతడిపెట్టిస్తాయి.

**విడుదల పార్ట్ వన్‌తో పోలిస్తే పార్ట్-2 ఎలా ఉంటుంది?**

పార్ట్ వన్ కేవలం పాత్రలు ఎస్టాబ్లిష్ మాత్రమే జరిగింది. కథ అంతా విడుదల-2లోనే ఉం టుంది పార్ట్ వన్‌కు పది రెట్టు అద్భుతంగా ఈ సినిమా ఉంటుంది. ఈ చిత్రంలో ప్రతి ఫ్రేమ్‌లో విజయ్ సేతుపతి అత్యంత ఉన్నతమైన నటనను చూస్తారు. ఆయన ప్రతి ఫ్రేమ్‌లో ఉంటాడు.

# HIT: The 3rd Case ఎక్స్‌టెన్సివ్ కాశ్మీర్ షెడ్యూల్

నేచురల్ స్టార్ నాని తన HIT: The 3rd Case లో మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్ లో కనిపిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమా పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. నాని హిట్ ఆఫీసర్‌గా కనిపించనున్న ఈ చిత్రం క్రైమ్ థ్రిల్లర్‌గా ఉండనుంది. ఈ మూవీ న్యూ షూటింగ్ షెడ్యూల్ కాశ్మీర్‌లో ప్రారంభమైంది, ఇక్కడ టీం ఇతర కీలక సన్నివేశాలతో పాటు నాని, ఫైటర్స్ టీంతో కూడిన ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తుంది. ఇప్పటికే నిర్మాతలు సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయడమతో ప్రొడక్షన్ పనులు సజావుగా సాగుతున్నాయి. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. నాని క్యారెక్టర్ ఇటీవలి గ్లింప్స్‌లో చూపినట్లుగా, ఇంటెన్స్, ఫెరోషియస్ గా ఉంటుంది. తన పాత్ర టఫ్, డైనమిక్ పర్సోనకి సరిపోయేలా నాని అద్భుతంగా మేక్‌ఓవర్ అయ్యారు. ఈ చిత్రంలో ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు.



# కాశీ డివైన్ షూట్స్‌లో తండేల్



యువ సామ్రాట్ నాగచైతన్య హైలీ యాంటిసిపేటెడ్ మూవీ తండేల్. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లుఅరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతాఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ సాయి పల్లవి కథానాయికగా నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిం చారు, ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి ఇప్పటికే 30 ఎమ్‌ం వ్యూస్‌తో అన్ని మ్యూజిక్ చార్ట్ లలో అగ్రస్థానంలో ఉంది. మూవీ సెకండ్ సింగిల్-శివశక్తిని డిసెంబర్ 22న కాశీలోని డివైన్ ఘాట్స్‌లో లాంచ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. శ్రీకాకుళం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, పురాతన శ్రీ ముఖలింగం శివాలయాన్ని ప్రతిబింబించే ఈ పాట సంగీతపరంగా, విజువల్ గా అద్భుతంగా వుండబోతోంది. పండుగను అత్యంత వైభవంగా జరుపుకునే అనుభూతిని అందిస్తామని మేకర్స్ వాగ్దానం చేశారు. ఈ జాతర పాటకు శేఖర్ మాస్టర్ కొరి యోగ్రఫీ చేశారు. శివ శక్తికి సంబంధించిన పోస్టర్ నాగచైతన్య, సాయి పల్లవి పవర్ ఫుల్ శివ శక్తి ఫోజ్‌లో కనిపించడం ఆకట్టుకుంది. చుట్టూ పెద్ద సంఖ్యలో జనసమూహం, వారి సంప్రదాయ వస్త్రధారణ జాతర ఉత్సాహ పూరిత వాతావరణం పాట యొక్క ఆధ్యాత్మిక ఇతివృత్తానికి జీవం పోస్తాయి. ఈ పాటను భారీ బడ్జెట్‌తో గ్రాండ్ స్కేల్‌లో చిత్రీకరించారు, ఇది ఇప్పటివరకు నాగ చైతన్య కు మోస్ట్ ఎక్సపెన్సీవ్ ట్రాక్‌గా నిలిచింది.

# డిసెంబర్ 27న 'మ్యాక్స్'



కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ కథానాయకుడిగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ 'మ్యాక్స్'. వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మీ శరత్ కుమార్, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన టాలీవుడ్ నటుడు సునీల్ కీలక పాత్రల్లో నటించారు. వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ సంస్థలపై కోలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ కలైపులి ఎస్ థాను ఈ చిత్రాన్ని నిర్మించారు. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించారు. డిసెంబర్ 27న ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. యాక్షన్ థ్రిల్లర్ సినిమాగా తెరకెక్కిన 'మ్యాక్స్'లో అర్జున్ మహాక్షయ్ అనే పవర్ ఫుల్ పోలీస్ అధి,కారిగా కిచ్చా సుదీప్ కనిపించనున్నారు. ఆల్రెడీ విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది.

# 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'

## అన్ ప్రిడిక్టబుల్ గా ఉంటుంది



వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోహిస్తున్న ఈ చిత్రాన్ని లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సాంగ్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రైటర్ మోహన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్ ఎలా స్టార్ట్ అయ్యింది? వెన్నెల కిషోర్ ని టైటిల్ రోల్ కి తీసుకోవడానికి కారణం?**

ఇది ఏడుగురికి సంబధించిన కథ. వెన్నెల కిషోర్ ది డిటెక్టివ్ రోల్. రైల్‌కి ఇంజన్ లాంటి క్యారెక్టర్. మిగతా బోగీలు కూడా ముఖ్యమే. ప్రతి పాత్ర కథలో చాలా కీలకంగా వుంటుంది. ఇందులో డిటెక్టివ్ రోల్ కొంచెం హ్యూమర్ తో వుంటుంది. ఆ పాత్రకు వెన్నెల కిషోర్ పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యారు. ఆయన ఉత్తరాంధ్ర యాసని ఒక ఛాలెంజ్ తీసుకొని కష్టపడి నేర్చుకొని సినిమా చేశారు. సినిమాలో శ్రీకాకుళం యాస పట్ల చాలా కేర్ తీసుకున్నాం. కథలో క్రైమ్ కామెడీ ఎమోషన్ థ్రిల్ లవ్ అన్నీ బ్యాలెన్స్‌గా వుంటాయి.

**శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ ని తీసుకోవడానికి కారణం ?**

ఇది 1991లో జరిగే కథ. టీజర్‌లో చెప్పినట్లు రాజీవ్ గాంధీ వైజాగ్ పర్యటన ముగించుకొని అదే రోజు శ్రీపెరంబుదూర్ వెళ్లి అక్కడ చనిపోయారు. ఒక పెద్ద ఇన్సిడెంట్ జరిగినప్పుడు చిన్న సంఘటనలని ఎవరూ పట్టించుకోరు. అదే రోజు ఇంకొన్ని సంఘటనలు జరిగాయి. వీటి మధ్య వున్న సంబంధం ఏమిటనేది షెర్లాక్ హెూమ్స్ అనే ఫిక్షనల్ క్యారెక్టర్‌తో చాలా ఇంట్రస్టింగ్ స్క్రీన్ ప్లేతో చేయడం జరిగింది. ఈ కథని ఎవరూ ప్రెడిక్ట్ చేయలేరు. చాలా సస్పెన్స్, థ్రిల్ వుంటుంది.

# బచ్చలమల్లి చాలా నిజాయితీగా చేసిన సినిమా

హీరో అల్లరి నరేష్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి'. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరో యిన్‌గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే



విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ సంయుక్త ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. దర్శకులు మారుతి, త్రినాథ్ రావు నక్కిన, వశిష్ట, విజయ్ కనకమేడల, యదు వంశీ, కార్తిక్ వర్మ దండు, బలగం వేణు అతిథులు పాల్గొన్న ఈ ప్రీరిలీజ్ చాలా గ్రాండ్ గా జరిగింది. హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇది ఒక సక్సెస్ మీట్‌లా అనిపిస్తుంది. ఈవెంట్‌కి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సినిమా అంటే పాషన్‌తో ఇక్క డికి వచ్చారు. డీవోపీ రిచర్డ్ ఈ సినిమాతో హైదరాబాదులో సెటిల్ అయిపోతారు. చాలా అద్భుతమైన కెమెరామెన్. ఈ సినిమాకి ఆయన లాంటి కెమెరామెన్ రావడం మా అదృష్టం. ఈ చిత్రానికి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చిన విశాల్ చంద్రశేఖర్‌కి ధన్యవాదాలు. ఈ సినిమా ఆల్బమ్ నా కెరియర్ లో గుర్తుండిపోతుంది. బిజీఎం కూడా వండర్ఫుల్‌గా ఇచ్చారు. మా చోట ప్రసాద్ గారికి, బ్రహ్మకి, డాన్స్ మాస్టర్ కొరియోగ్రాఫర్స్ అందరికీ పేరుపేరునా థాంక్యూ. సుబ్బు కథ చెప్పగానే నాకు చాలా నచ్చింది. నాకోసం తను వెయిట్ చేశాడు. అయితే ఈ వెయిటింగ్ పిరియడ్‌ని కూడా చాలా అద్భుతంగా వాడుకున్నాడు. సినిమా కోసమే అహర్నిశలు కష్టపడ్డాడు. ఈ వేడుకకు వచ్చిన సంయుక్త, కిరణ్ కి థాంక్యూ. క సినిమా నాకు చాలా నచ్చింది. సంయుక్తకి ఆల్ ద వెరీ బెస్ట్. అమృత చాలా మంచి పెర్ఫార్మెన్స్ చేసింది. హనుమాన్ సక్సెస్‌తో ఇయర్ ని స్టార్ట్ చేశారు. బచ్చల మల్లి సక్సెస్ తో ఎండ్ చేయాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ థాంక్యూ. నిర్మాత రాజేష్ గారితో జర్నీ కొనసాగాలని కోరుకుంటున్నాను. ఇది నాకు హెూం బ్యానర్. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని నిర్మించారు. అడిగిన ప్రతిదీ ఇచ్చారు. ఆయన చాలా పెద్ద ప్రొడ్యూసర్ కావాలని కోరుకుంటున్నాను. సుబ్బు ఏదైతే చెప్పాడో అది తీశాడు. అందరం చాలా సిన్సియర్ గా చేశాం. 24 క్రాఫ్ట్స్ కష్టపడి ఇష్టపడి చేశారు. డిసెంబర్ 20న మీ ముందుకు వస్తుంది. ఈ సినిమాని హిట్ చేస్తారా, బ్లాక్ బస్టర్ చేస్తారా, కల్ట్ చేస్తారా అనేది ఆడియన్స్ చేతిలో ఉంది. ఒక్కటి మాత్రం చెబుతున్నాను. ఈ క్రిస్మస్ మనదే' అన్నారు.

# ఏప్రిల్ 10న 'జాక్- కొంచెం క్రాక్'



సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం మంచి ఫాంలో ఉన్నారు. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ అంటూ యూత్, మాస్ ఆడియెన్స్‌లో క్రేజీ ఫాలోయిం గ్‌ను సంపాదించుకున్నారు. ఈయన కథాయ కుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాక్'. 'కొంచెం క్రాక్' అనేది ట్యాగ్ లైన్. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యాన ర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్. ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సిద్దుజొన్నలగడ్డ సరసన బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య నటిస్తున్నారు. కీలక పాత్రలో ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ వంటి వారు కనిపించనున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ 80శాతం పైగానే పూర్తయ్యింది. శరవేగంగా షూటింగ్ చేస్తున్న చిత్రయూనిట్ తాజాగా ఓ అప్‌డేట్ ఇచ్చింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ఈ మూవీని గ్రాండ్‌గా విడుదల చేయబోతోన్నారు.

# "డ్రింకర్ సాయి" లిరికల్ సాంగ్



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తు న్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "డ్రింకర్ సాయి" సినిమా నుంచి ఫోర్త్ సింగిల్ 'అర్థం చేసుకోవు ఎందుకే..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'అర్థం చేసుకోవు ఎందుకే..' లిరికల్ సాంగ్ ను శ్రీ వసంత్ కంపోజ్ చేయగా, చంద్రబోస్ లిరిక్స్ అందించారు. ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ పాడారు.

# వీబీ ఎంటర్‌టైన్మెంట్స్ పదో వార్షికోత్సవం

## -బుల్లితెర అవార్డులను నిర్వహించిన బొప్పన విష్ణు

విష్ణు బొప్పన వీబీ ఎంటర్‌టైన్మెంట్స్ 2023-2024 సంవత్సరాలకు గాను, బుల్లి తెర అవార్డుని ప్రధానం చేసింది. ఈ సందర్భంగా హైద్రాబాద్ లో ఘనంగా ఒక ఈవెంట్ ని ఆర్గనైజ్ చేసి, సినీ రాజకీయ ప్రముఖుల సమక్షం లో అవార్డుల ప్రధానోత్సవం చేసారు. ఈ ఈవెంట్ కి సమర్పకులు, వర్చ్యుసా లైఫ్ స్పేసెస్ కి సంబందించిన వైగండ్ల వెంకటేశ్వర్లు , వీవీకే హెూసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కి సంబందించిన విజయ్ కుమార్, ఐశ్వర్య సిల్క్స్ లక్ష్మి, మరియు అడ్వొకేట్ నాగేశ్వర్ రావు పూజారి. ఈ ఈవెంట్ కి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు, దర్శకులు ఎస్ వీ కృష్ణ రెడ్డి, నిర్మాత కె అచ్చి రెడ్డి, నిర్మాత మరియు అంబికా సంస్థల అధినేత అంబికా కృష్ణ. జేడీ లక్ష్మి నారాయణ, హీరో పూరి ఆకాష్, మరియు హీరోయిన్ అర్చన.

లైఫ్ టైం అఛీవ్మెంట్ అవార్డు అందుకున్న శ్రీలక్ష్మి మాట్లాడుతూ, "వీబీ ఎంటర్టైన్మెంట్స్ బుల్లితెర అవార్డు వారికి నా ధన్యవాదాలు. ఇన్నేళ్ళుగా సినిమాల్లో నటిస్తున్న నన్ను గుర్తించి నాకు ఈ అవార్డు ని అందించారు. మొదటగా నేను మా గురువు గారి జంధ్యాల గారికి ధన్యవాదాలు చెప్పుకోవాలి. ఆ తర్వాత నేను పని చేసిన డైరెక్టర్స్ అందరికీ తాంక్స్. నా మీద ఎప్పటికప్పుడు విశేష ప్రజాధారణ చూపిస్తున్న ప్రేక్షకులందరికీ నా కృతజ్ఞతలు. మిమ్మల్ని ఇలాగే అలరిస్తూ ఉంటాను. మరొక్క సారి ఇక్కడున్న వారందరికీ వీబీ ఎంటర్టైన్మెంట్స్ కి ధన్యవాదాలు" అన్నారు.

ఈ ఈవెంట్ లో సీనియర్ నటి శ్రీలక్ష్మి గారికి జీవన సాఫల్య పురస్కారం అందించారు. అంతే కాకుండా టీవీ ఆర్టిస్ట్ కి, సోషల్ మీడియా ఇన్ఫ్లుఎంసెర్స్ కి, యుట్యూబర్స్ కి కూడా అవార్డుని ప్రధానం చేశారు. అంతే కాకుండా, పది మంది పేద కళాకారులకి ఆర్థిక సాయం కూడా అందించారు. అవార్డ్స్ అందుకున్న వారు మరియు పాల్గొన్నవారు : మానస, వేద, బిగ్ బాస్ ఫేమ్ బేబక్క 30 యియర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్, దివ్య వాని,



రీతూ చౌదరి, బులెట్ భాస్కర్, రామ సత్యనారాయణ, మా అసోషియేషన్ మెంబర్ మాణిక్యం, మాదాల రవి. ఈ ఈవెంట్ కి హాజరైన అతిథులందరికీ ఘనా స్వాగతం లభించింది. అందరికీ ఏ ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు నిర్వాహకులు..

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.